veluturu telugu daily

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి నల్గొండ | బుధవారం 7.10.2026

సంపుటి : 9 | సంచిక : 115

www. veluturu.com

భౌతిక శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్‌కు నోబెల్

బెల్జియం దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్‌కు అత్యున్నత పురస్కారం దక్కింది. భౌతికశాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలకు గానూ నోబెల్ వరించింది. ఈయన ఐస్ క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. అంతరిక్షం నుంచి వచ్చే అధిక శక్తి న్యూట్రినోలను కనుగొనడంలో విశేష పరిశోధనలకు గానూ ఆయనకు నోబెల్ పురస్కారాన్ని అందించారు.

- న్యూ ఢిల్లీ వెలుతురు

రాహుల్ గాంధీని పోలీసు వాహనంలో ఎక్కిస్తున్న పోలీసులు

రాహుల్, ప్రియాంక అరెస్ట్

- ఆకాశ్ భవన్ వద్ద బైటాయించిన కాంగ్రెస్ అగ్ర నేతలు
- జ్ఞానేశ్ కుమార్‌ను కలిసేందుకు యత్నం
- రాహుల్, ప్రియాంకలను అదుపులోకి తీసుకుని తరలించిన పోలీసులు

న్యూ ఢిల్లీ, వెలుతురు:

దేశ రాజధాని ఢిల్లీలోని ఆకాశ్ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను కలిసేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య తీవ్ర తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఆకాశ్ భవన్ వద్ద నిరసన..

ఉదయం నుంచి ఆకాశ్ భవన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు భారీగా మోహరించి నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను కలిసేందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే, ముందస్తు అనుమతి లేదంటూ పోలీసులు వారిని దారిలోనే అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించడంతో పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఉదయం నుంచి కొనసాగుతున్న ఈ నిరసనల కారణంగా ఆకాశ్ భవన్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పాటు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. పరిస్థితులు మరింత చేయి దాటకుండా ఉండేందుకు రంగంలోకి దిగిన పోలీసులు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ ఎంపీలు, ఇతర నేతలను బలవంతంగా అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

ఏసీబీ దూకుడు.. అయినా లంచగొండి మారడు

ఆరు నెలల్లో భారీగా ట్రాప్, డీఏ కేసులు

కీలక స్థాయి అధికారులపైనా కొరడా

- మొన్న ఒకేరోజు మూడు ట్రాప్‌లతో కలకలం
- ప్రభుత్వ శాఖల్లో అంతర్గత చర్యలు.. ప్రాసిక్యూషన్ అనుమతులపై మాత్రం ప్రశ్నలు
- నిన్న మరో ఇద్దరు ట్రాప్..

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు పెంచింది. సాధారణ లంచాల నుంచి ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల వరకు ప్రభుత్వ ఉద్యోగులపై వరుసగా చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా అక్టోబర్ 5న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రెండు వేర్వేరు ట్రాప్ ఆపరేషన్లు ప్రభుత్వ యంత్రాంగంలో కలకలం రేపాయి. ఒకేరోజు ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు, ఒక ప్రైవేటు వ్యక్తి, మంగళవారం కూడా మరో ఇద్దరు ఏసీబీ వలలో చిక్కడం తాజా పరిస్థితికి అద్దం పడుతోంది. - హైదరాబాద్, వెలుతురు

నిన్న.. రెండు ట్రాప్‌లు

రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌ఓ స్వర్ణకుమారి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్, వారి తరపున డబ్బు తీసుకున్న ప్రైవేటు డ్రైవర్ మద్దూరి కృష్ణయ్యను ఏసీబీ అరెస్టు చేసింది. ఫిజియోథెరపీ కేంద్రానికి సంబంధించిన సీజ్ చేసిన తాళాలు తిరిగి ఇవ్వడం, తదుపరి చర్యలు తీసుకోకుండా ఉండటం, కొత్త లైసెన్స్ జారీ చేయడం కోసం రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ ఆరోపించింది. ఇందులో భాగంగా రూ.లక్ష తీసుకుంటుండగా ట్రాప్ చేసింది. ముగ్గురినీ న్యాయ రిమాండ్‌కు తరలించారు. అదే రోజు హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ గోల్కొండ జోన్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ తులసీరాం సునీత రూ.4 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది. భవన నిర్మాణానికి అనుకూలంగా వ్యవహరించేందుకు రూ.8 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె వద్ద మరో రూ.2.50 లక్షల లెక్కచూపని నగదును కూడా ఏసీబీ స్వాధీనం చేసుకుంది.

ఆరు నెలల్లో భారీ దూకుడు

2026లో ఏసీబీ చర్యలు - మిగతా 2 లో..

మంగళవారం మరో ఇద్దరు..

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని సబ్-డివిజనల్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ కందాడ వెంకటయ్య రూ.25,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా మహబూబ్‌నగర్ ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. లంచం డిమాండ్ చేసి స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. సిద్దిపేట నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామ కార్యదర్శిగా అరుణ విధులు నిర్వహిస్తున్నారు. ఓ ఇంటి మ్యుటేషన్ విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న అధికారులు.. రూ.15 వేల లంచం తీసుకుంటుండగా గ్రామ కార్యదర్శి అరుణతో పాటు కారొబార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం జక్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు.

రాహుల్, ప్రియాంకల అరెస్ట్ అప్రజాస్వామికం

- బీజేపీ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పనిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2

బడి బలపడాలి.. బాల్యం బలపడాలి

- 60 వేల మంది విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం
- రూ.200 కోట్లతో ఆధునిక పాఠశాల.. మునగాలలో మెగా కిచెన్
- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే గడ్డిపల్లి పాఠశాల పూర్తికి ఆదేశం

2

నశాముక్త భారత్‌కు ప్రజా భాగస్వామ్యం కీలకం

- 2029 నాటికి తెలంగాణను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి
- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

- వివరాలు 11 లో..

8 వేల మెగావాట్ల అదనపు భారం.. అయినా విద్యుత్ కోతలు లేవు

- జలవిద్యుత్ ఉత్పత్తి 4 వేల మెగావాట్లు తగ్గినా నిరంతర సరఫరా
- రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పెరిగింది
- గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ అందిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పులిచింతల, వెలుతురు:

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో పాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా.. ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు.

పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి - మిగతా 2 లో..

12లో

విరాజిల్లుతున్న కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం

- దసరా నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన అమ్మవారి ఆలయం
- ఈనెల 11 నుండి 20 వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు
- భక్తులారా... భారీగా తరలిరావాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

ప్రజా సమస్యలు గాలికొదిలి.. రాజకీయ రగడ

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పరస్పరం ఆస్తుల వివరాల వెల్లడి
- ధరణి ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను బయటపెట్టాలి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- భూకుంభకోణాలపై సీబీఐ విచారణ జరపాలి
- ఈ నెల 10న 200 కేస్ స్టడీల్లో కీలక వివరాల వెల్లడి

హైదరాబాద్, వెలుతురు:

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి పరస్పరం ఆస్తుల చిట్టాలను బయటపెట్టుకోవడంలో నిమగ్నమయ్యాయని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఎవరు ఎంత సంపాదించారనే అంశంపై ఇరు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న తీరు ప్రజలను విస్మయానికి గురిచేస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూవ్యవహారాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న భూ సమస్యలపై బీజేపీ మొదటి నుంచీ పోరాడుతోందని ఆయన తెలిపారు.

అసెంబ్లీలో భూ వ్యవహారాలపై ఆధారాలతో ప్రశ్నించిన సందర్భాల్లో అధికార పార్టీ సభ్యులు అడ్డుకున్నారని, మైకులు కట్ చేశారని, సభ వాయిదా పడే పరిస్థితులు సైతం ఏర్పడ్డాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొహిబిటెడ్ లిస్ట్ 22ఏ, ధరణి, భూభారతి తదితర అంశాల్లో గత, ప్రస్తుత ప్రభుత్వాల తీరును బీజేపీ ప్రశ్నించిందన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమగ్ర సమాధానం ఇవ్వాల్సిన - మిగతా 11 లో..

కానిస్టేబుల్ శంకర్ వైద్య ఖర్చులు నేనే భరిస్తా

- కిమ్స్‌లో చికిత్స పొందుతున్న మెదక్ కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా
- ప్రభుత్వం కళ్లు తెరవాలన్న కేటీఆర్
- ఈహెచ్‌ఎస్ వైఫల్యంపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06: విధి నిర్వహణలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కిమ్స్ సికింద్రాబాద్‌లో చికిత్స పొందుతున్న మెదక్ టౌన్ కానిస్టేబుల్ దేవసోత్ శంకర్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శంకర్ వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కేటీఆర్ తెలిపారు. ఈ విషయాన్ని శంకర్ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ఆయన కోరారు. శంకర్ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. శంకర్ ఆరోగ్య పరిస్థితి, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న కేటీఆర్ మానవతా దృక్పథంతో స్పందించారు. "శంకర్ వైద్య ఖర్చులను నేను వ్యక్తిగతంగా చూసుకుంటాను. ఆయన తిరిగి సాధారణ స్థితికి వచ్చే వరకు మనం కుటుంబానికి అండగా ఉన్నామని వారికి తెలియజేయండి" అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు చెప్పారు. శంకర్ కుటుంబ సభ్యులు ఇప్పటికే వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంధువులు, స్నేహితులు, సహచర పోలీసులు కలిసి ఇప్పటివరకు సుమారు రూ.1.5 లక్షలు సమకూర్చి ఆపరేషన్ చేయించారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్న శంకర్‌కు మరోసారి భారీగా వైద్య ఖర్చులు అవసరం కావడంతో సహచర పోలీసులు ఒక్కొక్కరు తమకు తోచినంత సాయం చేస్తున్నారు.

బంధువుల కన్నీళ్లు.. సహచరుల సాయం

శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా వారి దయనీయ పరిస్థితిని చూసి బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన శంకర్ విధి నిర్వహణలోనే తీవ్ర అనారోగ్యానికి గురైనా, అత్యవసర సమయంలో ఈహెచ్‌ఎస్ ద్వారా తక్షణ వైద్య సహాయం అందకపోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

కేటీఆర్ స్పందించే వరకు ఎందుకు పట్టించుకోలేదు?

శంకర్ కుటుంబం ఇంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఈహెచ్‌ఎస్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు తగిన విధంగా స్పందించలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ తరఫున ఈ అంశాన్ని ప్రశ్నించిన తర్వాతే ఈహెచ్‌ఎస్ అధికారులు స్పందించి పథకం వర్తింపజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పోలీసులు, ఉద్యోగులు, పెన్షనర్లకు అత్యవసర వైద్యంలో భరోసా కల్పించాల్సిన ఈహెచ్‌ఎస్ వ్యవస్థలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బడి బలపడాలి.. బాల్యం బలపడాలి

- 60 వేల మంది విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం
- రూ.200 కోట్లతో ఆధునిక పాఠశాల.. మునగాలలో మెగా కిచెన్
- ఉత్తమ్, పద్మావతి విజ్ఞప్తితో సింగరేణి నుంచి రూ.9.60 కోట్ల సహకారం
- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే గడ్డిపల్లి పాఠశాల పూర్తి చేయాలని ఆదేశం

హైదరాబాద్/సూర్యాపేట, వెలుతురు: అక్టోబర్ 6

విద్యారంగంలో శాశ్వత మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెడుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు మంగళవారం భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు.

రోజూ 60 వేల మందికి పౌష్టిక అల్పాహారం

మునగాల కమ్యూనిటీ కిచెన్ ద్వారా సూర్యాపేట జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టిక అల్పాహారం అందించనున్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ వంటశాలలో ఆహార తయారీ, ప్యాకింగ్, రవాణా, విద్యా సంస్థలకు పంపిణీ వరకు సమగ్ర వ్యవస్థను రూపొందిస్తున్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ ప్రాజెక్టుకు రూ.9.60 కోట్ల ఆర్థిక సహకారం అందిస్తోంది.

విద్యతోపాటు పౌష్టికాహారం అవసరం

పిల్లల ఎదుగుదలకు తరగతి గదిలో అందించే విద్యతోపాటు పౌష్టికాహారం కూడా అవసరమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. చిన్న వయసు నుంచే సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం అందితే వారి అభ్యసనానికి తోడ్పడుతుందని చెప్పారు. మునగాల కిచెన్ ద్వారా ప్రారంభంలో దాదాపు 60 వేల మందికి అల్పాహారం అందిస్తామని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్పాహారంతోపాటు పాలు, రాగిజావ అందిస్తామని చెప్పారు. అవసరాలను బట్టి ఎంపిక చేసిన జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించేలా కూడా కార్యక్రమాన్ని విస్తరించే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా అధికారులు, అమలు భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ కిచెన్ నిర్మాణం, నిర్వహణను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పారు.

పాఠశాల పనులకు వారాల వారీ ప్రణాళిక

గడ్డిపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. అనుకున్న ప్రకారం ప్రవేశాలు ప్రారంభించేందుకు వీలుగా అధికారులు, నిర్మాణ సంస్థ వారాల వారీగా సమగ్ర పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయించిన కాలపట్టికకు అనుగుణంగా పనుల పురోగతిని జిల్లా యంత్రాంగం నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, క్రీడా సదుపాయాలు, ఇతర విద్యార్థి వసతులన్నీ ఒకే ప్రాంగణంలో ఉండేలా గడ్డిపల్లి పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దుతున్నామని భట్టి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రూ.200 కోట్లతో చేపట్టిన గడ్డిపల్లి పాఠశాల ఈ కార్యక్రమంలో భాగమని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతోపాటు ఇతర వర్గాల విద్యార్థులు కలసి చదువుకునేలా నాణ్యమైన విద్య, వసతి, క్రీడా సదుపాయాలు, సమగ్ర విద్యార్థి సహాయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు. గడ్డిపల్లి ప్రాజెక్టును మంజూరు చేయడంతోపాటు మారుమూల ప్రాంతానికి స్వయంగా వచ్చి పనులను సమీక్షించిన భట్టికి ఉత్తమ్ కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్‌నగర్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

గడ్డిపల్లి పాఠశాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గం, పరిసర గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఇంటికి చేరువలోనే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఉత్తమ్ తెలిపారు. హుజూర్‌నగర్‌ను తెలంగాణలోని అగ్రగామి నియోజకవర్గాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని తెలిపారు. మునగాల కమ్యూనిటీ కిచెన్, గడ్డిపల్లి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా గ్రామీణ సూర్యాపేటలోని పిల్లల జీవన ప్రమాణాలు, పౌష్టికాహారం, విద్యావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రులు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అయినా విద్యుత్ కోతలు లేవు..

(మొదటిపేజీ తరువాయి) తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు.

అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనకంటే పెద్దదైన కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లు ఉండగా.. తెలంగాణలోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినప్పటికీ ప్రజలకు నిరంతర సరఫరా అందిస్తున్నామని చెప్పారు.

నీటి వినియోగంలో జాగ్రత్త అవసరం

రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటిని భవిష్యత్ కోసం నిల్వ చేసుకోవడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.

27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు.

రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించి అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా వీటిని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

ఏసీబీ దూకుడు.. అయినా..

(మొదటిపేజీ తరువాయి) కేవలం చిన్నస్థాయి లంచాలకే పరిమితం కాలేదు. జూలై 10 నాటికే 86 ట్రాప్ కేసులు, 14ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదయ్యాయి. 2025 మొత్తం సంవత్సరంలో 157 ట్రాప్ కేసులు, 15 డీఏ కేసులు నమోదైన నేపథ్యంలో,ఈ ఏడాది తొలి ఆరు నెలల్లోనే గత ఏడాది గణాంకాలకు ఏసీబీ చేరువైంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల్లోనే 67 అవినీతి కేసులు నమోదయ్యాయి. ఇందులో 34 ట్రాప్ కేసులు, 10 డీఏ కేసులు, 23 సర్‌ప్రైజ్ చెక్‌లు ఉన్నాయి. 1983 తర్వాత ఇదే త్రైమాసికంలో అత్యధిక కేసుల నమోదుగా ఏసీబీ డీజీ చారు సిన్హా వెల్లడించినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

ఉన్నతాధికారులపైనా చర్యలు

ఈ ఏడాది డీఏ కేసుల్లో ఉన్నత స్థాయి అధికారుల పేర్లు వెలుగులోకి వచ్చాయి. ఆర్అండ్‌బీ ఇంజనీర్-ఇన్-చీఫ్ మోహన్ నాయక్ జారుప్లాపై రూ.17.94 కోట్లకు పైగా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.నరహరిపై రూ.17 కోట్లకు పైగా ఆస్తుల ఆరోపణలు నమోదయ్యాయి. డిప్యూటీ కలెక్టర్, అదనపు ఎస్పీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జనరల్ మేనేజర్, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారులపైనా డీఏ కేసులు నమోదయ్యాయి. జూలైలో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి కేసు మరింత సంచలనం సృష్టించింది. ఆయనకు సంబంధించిన 16 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా నగదు,బంగారం,వెండి, బ్యాంకు నిల్వలు, స్థిరాస్తుల పత్రాలు వెలుగులోకి వచ్చాయి. అనంతరం ఆయనను అరెస్టు చేశారు.

జిల్లాల్లోనూ వరుస ట్రాప్‌లు

సెప్టెంబరులో చెవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఇద్దరు ట్రెజరీ అధికారులు, ఒక ప్రైవేటు వ్యక్తి రూ.లక్ష లంచం కేసులో పట్టుబడ్డారు. జీత, పెన్షన్ బకాయిల బిల్లుల ప్రక్రియ కోసం రూ.2.50 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది. జూలైలో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్ రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుబడగా, ఆయన ఇంటి సోదాల్లో మరో రూ.32 లక్షల లెక్కచూపని నగదు బయటపడింది. సిద్దిపేట జిల్లాలో చేర్యాల తహసీల్దార్ రూ.70వేల లంచం కేసులో పట్టుబడ్డారు.

ప్రభుత్వం ఏం చేస్తోంది?

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై ఏసీబీ ట్రాప్‌లు, డీఏ దర్యాప్తులు, సోదాలు, అరెస్టులు, న్యాయ రిమాండ్ వంటి చర్యలు కొనసాగుతున్నాయి. ఏసీబీ దర్యాప్తుతోపాటు సంబంధిత శాఖలు సస్పెన్షన్, శాఖాపరమైన విచారణ వంటి చర్యలు చేపడుతున్న సందర్భాలూ ఉన్నాయి. అయితే ఇక్కడ మరో కీలక అంశం తెరపైకి వచ్చింది. 2023 నుంచి ఇప్పటివరకు 20ఏసీబీ కేసులు ప్రాసిక్యూషన్ అనుమతి లభించకపోవడంతో కోర్టుల్లో మూసివేయాల్సి వచ్చిందని తాజా నివేదికలు వెల్లడించాయి. 2025 ముగిసే నాటికి 650 కేసులకు సంబంధించి ప్రాసిక్యూషన్ అనుమతి కోరగా 115కేసులకే అనుమతి లభించిందని ఏసీబీ డీజీ పేర్కొన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

శిక్ష పడటమే అసలు ప్రశ్న

ఆరు నెలల గణాంకాలు చూస్తే ఏసీబీ దర్యాప్తు వ్యవస్థ చురుకుగా పనిచేస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ట్రాప్ కేసులతో పాటు డీఏ కేసులు, సర్‌ప్రైజ్ చెక్‌లపై దృష్టి పెరిగింది. ముఖ్యంగా ఉన్నతాధికారులపై కూడా చర్యలు తీసుకోవడం గమనార్హం. అయితే లంచం తీసుకుంటూ పట్టుబడిన తర్వాత కేసు కోర్టులో నిలబడటం, ప్రాసిక్యూషన్ అనుమతి సకాలంలో రావడం, శాఖాపరమైన చర్యలు పూర్తికావడం, చివరకు దోషులకు శిక్ష పడటం.. ఈ మొత్తం ప్రక్రియ వేగవంతం కావాల్సిన అవసరం ఉంది. ఏసీబీ వలలో పడటం ఒక దశ మాత్రమే.. అవినీతి కేసులకు తుది న్యాయపరమైన ముగింపు రావడమే అసలు పరీక్ష.

రాహుల్, ప్రియాంకల అరెస్ట్ అప్రజాస్వామికం

- ఎన్నికల సంఘం స్వతంత్రతపై దేశ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు
- జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని, ముఖ్య నాయకులను అరెస్ట్ చేయడం హేయనీయం
- బీజేపీ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పనిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలతో పాటు ఇండియా కూటమి అగ్రనాయకుల అరెస్ట్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని, ఇతర కీలక నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అత్యంత హేయమైన చర్య అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును హరించడం బీజేపీ అహంకారపూరిత పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. దేశ భవిష్యత్తు అయిన యువత ఈనాడు కేంద్ర ఎన్నికల సంఘం పనిచేస్తున్న తీరుపై, దాని స్వతంత్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లోపించిందని, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే, దానికి సమాధానం చెప్పలేక అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో దేశంలో జరుగుతున్న 'ఓట్ చోరీ' పై రాహుల్ గాంధీ మొదటి నుంచీ గళం విప్పుతూనే ఉన్నారని, ప్రజల తీర్పును తారుమారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాల్సింది పోయి, కేవలం బీజేపీ కనుసన్నల్లో, వారి అజెండా ప్రకారమే పనిచేస్తుండటం భారత ప్రజాస్వామ్యానికి తీవ్రమైన గొడ్డలిపెట్టు లాంటిదని హెచ్చరించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ఎన్ని కుట్రలు చేసినా, నిరంకుశ అరెస్టులకు పాల్పడినా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి పోరాటం ఆగేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు

2027లోగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి

- త్వరలోనే నీళ్లు అందిస్తాం.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- గ్రామ సమస్యల పరిష్కారమే 'పల్లె పల్లెకు పొన్నం అన్న' లక్ష్యం
- రూ.26 లక్షలతో సీసీ రోడ్లు, పాఠశాల కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన

శ్రీరాములపల్లి, వెలుతురు:

హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీరాములపల్లి గ్రామాన్ని సందర్శించిన మంత్రి.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా పరిశీలించడంతో పాటు, స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

గౌరవెల్లి ప్రాజెక్టుకు ప్రాధాన్యం

గౌరవెల్లి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేసి త్వరలోనే నీటిని అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ద్వారా 714 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రభుత్వ పథకాలను అందిస్తామని చెప్పారు. గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మ్ పాండ్ నిర్మించుకోవాలని సూచించారు. ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని రైతులకు, అధికారులకు సూచించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి సూచించారు. షుగర్, బీపీ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గర్భిణులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పాలు, గుడ్లు, పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పుట్టిన పిల్లలకు ఆరు సంవత్సరాల వరకు గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారం అందేలా చూడాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, అవసరమైతే అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని సూచించారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ

గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వీ.ఓ. భవనం నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారు. వాటర్ ప్లాంట్ బోర్‌వెల్, గ్రామపంచాయతీ భవనం తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాగిని సరోజన, మహంకాళి రేణుకలకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

చాయ్ వ్యాపారి సుధాకర్ మృతి

- భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన
- వ్యాపారులు, దుకాణాలు స్వచ్ఛందంగా బంద్

నిజామాబాద్, వెలుతురు అక్టోబర్ 06: నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో చాయ్ హోటల్ నిర్వహిస్తున్న పొలాస సుధాకర్ చికిత్స పొందుతూ మృతిచెందారు. రాత్రి వేళ రోడ్డుపై టేబుళ్లు పెట్టడంపై పోలీసులతో వివాదం తలెత్తింది. టేబుళ్లు తొలగించాలని పోలీసులు ఆదేశించగా, వాటిని స్వాధీనం చేసుకుని సుధాకర్‌పై కేసు నమోదు చేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌కు రావాలని, అనంతరం కోర్టుకు హాజరుకావాలని పోలీసులు సూచించడంతో మనస్తాపానికి గురైన సుధాకర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.

పోలీసులపై ఆరోపణలు.. ఉద్రిక్తత

సుధాకర్ మృతి విషయం తెలియడంతో నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్ తదితరులను పోలీసులు అడ్డుకోవడంతో నిరసన వ్యక్తమైంది. సుధాకర్ మృతికి పోలీసుల వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు, ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పోలీసుల తీరును తప్పుపట్టి, బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుధాకర్ మృతదేహానికి నివాళులర్పించేందుకు బయలుదేరిన ఆయనను పోలీసులు ఇంటి వద్దే అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పోలీసుల వైపు ఎలాంటి తప్పు లేదని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య స్పష్టం చేశారు. నిబంధనల అమలులో భాగంగానే చర్యలు తీసుకున్నామని, ఘటనకు ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ కొనసాగుతోందని తెలిపారు.

పులిచింతల ప్రాజెక్టును సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

సూర్యపేట, వెలుతురు: చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం సందర్శించారు. పులిచింతల ప్రాజెక్టు సందర్శనలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్, ఎస్పీ నరసింహ తదితరులు పాల్గొన్నారు. జెన్కో అధికారులు ఉప ముఖ్యమంత్రికి విద్యుత్ జనరేషన్ వివరించారు.

ఓట్ల తొలగింపుపై
ప్రశ్నిస్తే అరెస్టులా?

- కేంద్రం తీరుపై మంత్రి పొన్నం ఫైర్
- రాహుల్, ప్రియాంకల అరెస్టు అప్రజాస్వామికం
- గామాల్లో 'దేశ్ బచావో.. ఓట్ బచావో' ఉద్యమం

కోహెడ, వెలుతురు అక్టోబర్ 06 : ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కని, దాన్ని కాలరాయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం శ్రీరాములపల్లిలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణ పేరిట గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, అర్హులైన ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించకుండా కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు, ఈసీ అక్రమాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పోలీసులు అరెస్టు చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేసే హక్కును కూడా కేంద్రం లాక్కుంటోందని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ఈసీ వైఖరిని ఎండగడుతున్నా మోదీ సర్కారు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఓటరు హక్కును కాపాడేందుకు 'దేశ్ బచావో.. ఓట్ బచావో' పేరిట పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

సారస్ మేళాకు సర్వం సిద్ధం

- పట్టణంలో పది రోజుల పాటు పల్లె ఉత్పత్తుల పండుగ
- 20 రాష్ట్రాల నుంచి 200 పైగా స్టాల్స్
- దేశీ కళలు, రుచులు, చేనేతల సందడి
- అక్టోబర్ 11న బతుకమ్మ వేడుకలు, హాజరు కానున్న మంత్రి సీతక్క

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06: హైదరాబాద్ నగర వాసులకు గ్రామీణ భారతీయ కళలు, చేనేతలు, సంప్రదాయ రుచులు, మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ఒకే వేదికపై ఆస్వాదించే అవకాశం రానుంది. అక్టోబర్ 7 నుంచి 18వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఐమాక్స్ థియేటర్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో సారస్ మేళా జరగనుంది. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెర్ప్ ఈ మేళాను నిర్వహిస్తోంది. 20 రాష్ట్రాలకు చెందిన గ్రామీణ మహిళలు, కళాకారులు, స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ వేదికగా సారస్ నిలవనుంది. ఈసారి సారస్ మేళాలో మొత్తం 200 కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తెలంగాణకు చెందినవే 95 కాగా, ఇతర రాష్ట్రాలకు చెందినవి 100 కు పైగా ఉన్నాయి. ఇవే కాకుండా....వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో 43 స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. హస్తకళలు, చేనేతలు, ఆహార ఉత్పత్తులు, హెర్బల్ ఉత్పత్తులు, ప్రొడక్షన్ ఐటమ్స్, లైవ్ ఫుడ్ విభాగాల్లో ఉత్పత్తులు అందుబాటులో ఉండనున్నాయి.

ఒకే చోట తెలంగాణ చేనేతల అందం.. దేశీ రుచుల వైవిధ్యం

సారస్ మేళాలో అడుగుపెడితే తెలంగాణ పల్లెల సృజనాత్మకత నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల ప్రత్యేకతల వరకు ఒకే ప్రాంగణంలో కనిపించనున్నాయి. ఒక వైపు పోచంపల్లి, గద్వాల, నారాయణపేట చేనేతల అందం.. మరోవైపు గ్రామీణ మహిళల చేతుల్లో రూపుదిద్దుకున్న హస్తకళలు.. ఇంకోవైపు పచ్చళ్లు, పిండి వంటలు, మిల్లెట్ ఉత్పత్తులు, సంప్రదాయ ఆహార పదార్థాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. తెలంగాణ నుంచి 32 హస్తకళల స్టాళ్లు, 20 చేనేత స్టాళ్లు, 30 ఆహార ఉత్పత్తుల స్టాళ్లు, 4 హెర్బల్ ఉత్పత్తుల స్టాళ్లు, 3 ప్రొడక్షన్ ఐటమ్స్, 6 లైవ్ ఫుడ్ స్టాళ్లు కలిపి మొత్తం 95 స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. చెక్క బొమ్మలు, జూట్ బ్యాగులు, లెదర్ బ్యాగులు, మట్టి వస్తువులు, బంజారా కళాకృతులు, ఎంబ్రాయిడరీ, వివిధ ఆర్ట్ వర్క్స్‌తో పాటు పచ్చళ్లు, పొడులు, పిండి వంటలు, మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తులు కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి.

22 రాష్ట్రాల గ్రామీణ ప్రతిభ

తెలంగాణతో పాటు దేశంలోని 21 ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి గ్రామీణ కళాకారులు, మహిళా పారిశ్రామిక వేత్తలు, స్వయం సహాయక సంఘాలు తమ ఉత్పత్తులతో పాల్గొంటున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే.. ఆంధ్రప్రదేశ్ నుంచి 15 స్టాళ్లు, అండమాన్ నికోబార్ నుంచి 1, అసోం 1, బీహార్ 3, ఛత్తీస్‌గఢ్ 3, గోవా 2, గుజరాత్ 4, హిమాచల్‌ప్రదేశ్ 1, జమ్మూకశ్మీర్ 1, కర్ణాటక 5, కేరళ 7, మధ్యప్రదేశ్ 1, మహారాష్ట్ర 6, మణిపూర్ 2, ఒడిశా 5, రాజస్థాన్ 7, సిక్కిం 1, తమిళనాడు 6, త్రిపుర 2, ఉత్తరప్రదేశ్ 2, ఉత్తరాఖండ్ 1, పశ్చిమబెంగాల్ 5 స్టాళ్లు ఏర్పాటు కానున్నాయి. ఏర్పాటు చేస్తున్నారు. ఇక తెలంగాణతో పాటు ఇతర సంస్థల ఉత్పత్తులకు కూడా ప్రత్యేక స్థానం కల్పించారు. ఏఎల్ఈఏపీ ఆధ్వర్యంలో 4, మెప్మా 15, నాబార్డ్ 10, టీజీ హెచ్‌డీసీ (గోల్కొండ) 2, టీజీఎస్‌సీఓ 1, ట్రైఫెడ్ 2, విజయ డెయిరీ 1, వీ హబ్ 8 స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా 43 స్టాళ్లలో వివిధ సంస్థల ఉత్పత్తులను అందుబాటులో ఉంచనున్నారు.

పల్లె ఉత్పత్తికి పట్టణ మార్కెట్

సారస్ మేళా కేవలం కొనుగోలు, విక్రయాల ప్రదర్శన మాత్రమే కాదు. గ్రామీణ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పట్టణ వినియోగదారుల ముందుకు తీసుకెళ్లే మార్కెట్ అనుసంధాన వేదిక. తమ ఉత్పత్తులకు వినియోగదారుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో మహిళా పారిశ్రామికవేత్తలు నేరుగా తెలుసుకునే అవకాశం ఇందులో లభిస్తుంది. ఏ ఉత్పత్తికి ఎక్కువ ఆదరణ ఉంది? ఏ ప్యాకేజింగ్ ఆకట్టుకుంటోంది? ధర విషయంలో వినియోగదారుల అభిప్రాయం ఏమిటి? ఏ ఉత్పత్తులను మరింత మెరుగుపరచాలి? వంటి అంశాలపై ప్రత్యక్ష మార్కెట్ అనుభవం పొందే అవకాశం మహిళా సంఘాలకు లభిస్తుంది. ఇలాంటి మేళాల ద్వారా ఒక గ్రామంలో తయారైన ఉత్పత్తి హైదరాబాద్ వంటి పెద్ద నగర మార్కెట్‌లోకి అడుగుపెడుతుంది. అక్కడి నుంచి మరిన్ని మార్కెట్ లింకేజీలు, బల్క్ ఆర్డర్లు, సంస్థాగత కొనుగోళ్లకు అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంటుంది. సారస్ మేళా లక్ష్యాల్లో పట్టణ వినియోగదారుల్లో అవగాహన పెంచడం, మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఉత్పత్తిదారులకు బల్క్ ఆర్డర్లు, వ్యాపార అనుసంధానాలకు అవకాశాలు కల్పించడం కూడా ఉన్నాయి.

పల్లె నుంచి నగరానికి..

ఒకప్పుడు గ్రామంలో తయారైన వస్తువు గ్రామ పరిధిలోనే అమ్ముడయ్యే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అదే ఉత్పత్తి హైదరాబాద్ వంటి మహానగరంలో వేలాది మంది వినియోగదారుల ముందుకు వస్తోంది. ఇది గ్రామీణ మహిళల వ్యాపార ప్రయాణంలో కీలకమైన మార్పు. సారస్ మేళాలో ఉత్పత్తులను విక్రయించడంతో పాటు ఇతర ప్రాంతాల మహిళా పారిశ్రామికవేత్తలు, కళాకారులతో పరస్పర అనుభవాలను పంచుకునే అవకాశం కూడా ఉంటుంది. కొత్త డిజైన్లు, ప్యాకేజింగ్ విధానాలు, ఉత్పత్తుల తయారీ పద్ధతులు, మార్కెటింగ్ విధానాలపై అవగాహన పెరుగుతుంది. తెలంగాణ మహిళలు తమ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల ఉత్పత్తులతో పోల్చుకుని మరింత మెరుగైన నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండింగ్ వైపు అడుగులు వేయడానికి కూడా ఈ వేదిక ఉపయోగపడుతుంది.

పండుగ వాతావరణంలో పల్లె సంస్కృతి

అక్టోబర్ 7 నుంచి 18 వరకు జరిగే ఈ మేళా కేవలం షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా కుటుంబంతో కలిసి సందర్శించేలా పండుగ వాతావరణాన్ని కల్పించనుంది. ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. అక్టోబర్ 11న మంత్రి సీతక్కతో పాటు ఇతర మంత్రులు, ప్రముఖులు సారస్ మేళాను సందర్శించనున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను గ్రాండ్ స్కేల్‌లో నిర్వహించనున్నారు. అందువల్ల ఈసారి సారస్ మేళా హైదరాబాద్ నగరానికి గ్రామీణ భారతదేశపు రంగులు, రుచులు, కళలు, చేనేతలను దగ్గర చేయనుంది. ఒకే ప్రాంగణంలో దేశంలోని వివిధ ప్రాంతాల ఉత్పత్తులను చూసే అవకాశం.. నచ్చిన వస్తువులను నేరుగా వాటిని తయారు చేసిన మహిళలు, కళాకారుల నుంచి కొనుగోలు చేసే అవకాశం.. అదే సమయంలో గ్రామీణ కుటుంబాల ఆదాయానికి తోడ్పడే అవకాశం సారస్ మేళాను ప్రత్యేకంగా నిలపనుంది.

రామప్పకు సింగరేణి
మైనింగ్‌తో ముప్పు అవాస్తవం

- సమగ్ర శాస్త్రీయ అధ్యయనం తర్వాతే మైనింగ్‌పై ముందుకు
- సింగరేణి యాజమాన్యం స్పష్టీకరణ

సింగరేణి భవన్, వెలుతురు అక్టోబర్ 06 : ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి సింగరేణి మైనింగ్ తో ముప్పు పొంచి ఉందని వస్తున్న వార్తలు కేవలం అపోహలు, అవాస్తవాలు మాత్రమే అని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటన లో స్పష్టం చేసింది. సింగరేణి ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ లో చేపట్టాలని తలపెట్టిన వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విషయంలో సమగ్రంగా శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్లాలని నిర్ణయించామని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ విషయంలో భారత పురావస్తు శాఖ, ఇతర ప్రతిష్టాత్మక సంస్థలు శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఇచ్చే నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. బాధ్యతాయుతమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న సింగరేణి తెలంగాణకు చెందిన ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప గుడికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం చేకూర్చబోదని, వారసత్వ సంపద పరి రక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేసింది. పర్యావరణహితమైన చట్టబద్ధమైన మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే సింగరేణి అధిక ప్రాధాన్యాలు తెలిపింది.

భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల
భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ ఎన్. శ్వేతా

వరంగల్, వెలుతురు: నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తరపున చేపడుతున్న చర్యలను సిపి గారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు మరియు భద్రతా విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, మట్టెవాడ పాల్గొన్నారు.

సీఎం ప్రజావాణిలో అర్జీదారుల వెల్లువ

- ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇచ్చిన గద్వాల్ విజయలక్ష్మి
- 13 గ్రూపులు, 348 మంది ద్వారా 196 దరఖాస్తులు
- దరఖాస్తులు స్వీకరించిన స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06 : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించిన 259వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 13 గ్రూపులు, 348 మంది ద్వారా 196 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ శాఖకు 67, బీసీ సంక్షేమ శాఖకు 24, మున్సిపల్ శాఖకు 26, ఇతర శాఖలకు 79 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి ఎంతో సహనంతో దరఖాస్తులు స్వీకరించి ఎండార్స్మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు. ఆర్టీసీ లో వివిధ కారణాలతో ఉద్యోగం కోల్పోయిన కార్మికులు ప్రజావాణికి వచ్చి తమను విధుల్లోకి చేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం ప్రజావాణి ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మిని కోరగా రవాణా శాఖ మంత్రి సహా ఆర్టీసీ ఎండీతో మాట్లాడి సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే 317 మందికి ఆర్టీసీలో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు తిరిగి విధుల్లోకి చేరే విధంగా చర్యలు తీసుకున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏసిపి ఉమేందర్, ఎన్.ఆర్.ఐ. సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందిపై
దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06 : విధి నిర్వహణలో ఉన్న టీజీఎస్ ఆర్టీసీ సిబ్బందిపై అకారణంగా దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి హెచ్చరించారు. టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గెలాక్సీ బస్‌స్టాప్ వద్ద బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీజీ 08 జెడ్ 0135) డ్రైవర్ ఎండీ. ఆజమ్, కండక్టర్ పి. లక్ష్మయ్యలపై జీషాన్ అనే వ్యక్తి అకారణంగా దాడికి పాల్పడ్డాడు. నిందితుడు తన మారుతీ ఎక్స్‌ఎల్6 కారుతో (టీఎస్ 13 ఈఎస్ 0747) అడ్డుగా వచ్చి డ్రైవర్, కండక్టర్‌పై బూతులు తిడుతూ భౌతిక దాడికి దిగాడు. ఈ క్రమంలో డ్రైవర్ తల భాగంలో తీవ్ర గాయమైంది. అంతేకాకుండా టికెట్ జారీ చేసే యంత్రాన్ని ధ్వంసం చేసి, బస్సులోని మహిళా ప్రయాణికులతో కూడా అసభ్యంగా ప్రవర్తించాడు.

కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు

డ్రైవర్ ఎండీ. ఆజమ్ ఇచ్చిన ఫిర్యాదుతో టోలిచౌకి పోలీసులు నిందితుడు జీషాన్‌పై బీఎన్ఎస్ చట్టంలోని 121(2), 126(2), 352, 351(2), 324(4), 79 సెక్షన్లతో పాటు ప్రజా ఆస్తుల ధ్వంసం నిరోధక చట్టం సెక్షన్ 3 కింద కేసు (క్రైమ్ నంబర్ 465/2026) నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని మంగళవారం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రజలకు నిరంతరం సేవలందించే ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడటం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వారిని, సంస్థ ఆస్తులకు నష్టం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ
కుమార్తె పవిత్ర వాణికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

-తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విజ్ఞప్తి

ఖైరతాబాద్, అక్టోబర్ 6 (వెలుతురు): సిరిసిల్ల సభలో పద్మశాలి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. పద్మశాలి కుటుంబానికి చెందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పొలిటికల్ విభాగం చైర్మన్ గుంటి నాగేష్, రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యజించి, తన ఇంటినే ఉద్యమ కార్యాలయంగా మార్చి పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తిస్తూ ఆయన కుమార్తె పవిత్ర వాణికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం సముచితమన్నారు. వైద్యురాలిగా ప్రజలకు సేవలం దిస్తున్న పవిత్ర వాణికి అవకాశం కల్పిస్తే పద్మశాలి కుటుంబాల ఐక్యత, అభ్యున్నతితో పాటు బలహీన వర్గాల సేవకు మరింతగా కృషి చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పద్మశాలీల పట్ల అభిమానం చూపించి పవిత్ర వాణ ికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళా అధ్యక్షురాలు పద్మ, కోశాధికారి బింగి నవీన్, గుంటి సోనిష్ తది తరులు పాల్గొన్నారు.

మీ కచ్చ డాగ్‌లకు
సీఎం రేవంత్ రెడ్డి భయపడడు

- అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం
- టీపీసీసీ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06 : బీఆర్ఎస్ నేతలు సీఎం రేవంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయ డం మానుకోవాలని టీపీసీసీ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హెచ్చరిం చారు. బీఆర్ఎస్ అంటే బాటే భాజ్ రాష్ట్ర సమితి అంటూ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి కు టుం బంపై అసత్య ప్రచారాలు చేస్తే వీపులపై చెప్పులు తెగుతాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కల్వకుంట్ల కుటుంబాన్ని భజన చేసే నేతలు ఎగిరెగిరి దంచినా అదే కూలి వస్తుందని, వంకర టింకరగా మాట్లాడితే వీపులపై చెప్పులు తెగుతా యని అన్నారు. ఏసీల్లో కూర్చొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలకు ఎలా సమాధానం చెప్పాలో తమకు తెలుసన్నారు. తలకిందికి కేసి కాళ్లు పైకి పెట్టినా తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మరని వ్యాఖ్యానించారు. కల్వకుంట్ల కుటుంబంతో తెలంగాణకు బంధం తెగి పోయిందని, వారి శకం ముగిసిందని మెట్టు సాయి కుమార్ అన్నారు. కూలిన భవనాలు బూడిద కాబో తున్నా యంటూ సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బానిస, భజన బృందానికి ఇదే హెచ్చరిక అని అన్నారు. బీఆర్ఎస్ నేతలు 14 సంవత్సరాల వనవాసం పూర్తి కాలేదని, ఇంకా 14 సంవత్సరాలు వనవాసం చేయాల్సిందేనని వ్యాఖ్యానించారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

ఒంగోలు, వెలుతురు : ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్ దొడ్డవరం గ్రామ శివారు పొలాల్లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అఎ కమలాకర్ ఆధ్వర్యంలో ,ా ఎ చెంచయ్య , ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా మరియు వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ. 7600/- నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం మద్దిపాడు పోలీస్ స్టేషన్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు

ఓటు హక్కు పరిరక్షణకు దేశవ్యాప్త ఉద్యమమే మార్గం

- ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకత పాటించాలి
- అర్హుడైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించరాదు
- 13 కోట్లకు పైగా పేర్లపై స్పష్టత ఇవ్వాలి
- తెలంగాణలో 92.87 లక్షల నోటీసులపై సమగ్ర వివరణ ఇవ్వాలి
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 06: భారత ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే ప్రాణాధారం. ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కును కాపాడాల్సిన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలి. అయితే ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆందోళనలు, ప్రశ్నలకు ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు పలు సందర్భాల్లో అధికారి కంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, గత పది నెలల్లో ఎస్ఐఆర్‌కు సంబంధించిన చర్యలపై కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వెల్లడైంది. కొప్పుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "ఓటర్ల జాబితా శుద్ధి పేరుతో అర్హులైన ఓటర్ల హక్కును శుద్ధి చేయడం జరగకూడదు. చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లు తొలగించడం అవసరమే. కానీ బతికున్న, అర్హత ఉన్న పౌరుడి పేరు తొలగిస్తే ఆ ఒక్క ఓటు కూడా ప్రజాస్వామ్యానికి జరిగిన నష్టమే.""13 కోట్లకు పైగా పేర్లు డ్రాఫ్ట్ జాబితాల్లో కనిపించకపోవడం సాధారణ పరిపాలనా అంశంగా కొట్టిపా రేయలేం. ఎవరెవరి పేర్లు ఎందుకు తొల గించారు? ఏ ప్రాతిప దికన తొలగించారు? అర్హులైన వారు తిరిగి జాబితాలోకి ఎలా వస్తారు? ప్రతి ప్రశ్నకు ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి."

తెలంగాణలో పరిస్థితిపై ప్రత్యేక దృష్టి అవసరం

తెలంగాణలో కూడా ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో సుమారు 3.38 కోట్ల మంది ఓటర్లలో 73.39 లక్షల పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో లేకుండా పోయినట్లు అధికారి కంగా వెల్లడైంది. అదే సమయంలో సుమారు 92.87 లక్షల మంది ఓటర్లకు వివరాల్లో వ్యత్యాసాలు లేదా మ్యాపింగ్ సమస్యల కారణంగా నోటీసులు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. "తెలంగాణలో 92.87 లక్షల మంది ఓటర్లు పరిశీలన పరిధిలోకి రావడం చిన్న విషయం కాదు. పేరు, వయస్సు, తల్లిదం డ్రుల వివరాల్లో చిన్నపాటి తేడా ఉన్నందు కు ఒక పౌరుడు తన ఓటు హక్కును నిరూపించుకునే పరీక్షకు గురికావడం ప్రజాస్వామ్యానికి అనుకూలమైన విధా నం కాదు. ఎన్నికల వ్యవస్థ ప్రజలకు సహాయం చేయాలి కానీ ప్రజలను భయాందోళనలకు గురిచేయకూడదు. ""2002 నాటి జాబితాతో మ్యాపింగ్ కాలేదనే కారణంతో నేటి అర్హుడైన ఓటరును అనుమానితుడిగా చూడకూ డదు. ఓటరు తన పౌర హక్కును నిరూ పించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా ఎన్నికల యంత్రాంగమే అవసరమైన సహాయం అందించాలి."ఎన్నికల సంఘం స్వయం గా తెలంగాణలో డ్రాఫ్ట్ జాబితా నుంచి పేర్లు మిస్ అయిన నిజమైన ఓటర్లు తిరిగి నమోదు చేసుకోవచ్చని, నోటీసులకు సమాధా నం ఇవ్వవచ్చని తెలిపింది. అయి తే, తప్పు వ్యవస్థ వల్ల పేరు తొలగించ బడిన పౌరుడిపైనే మొత్తం బాధ్యత వేయకుండా, ఎన్నికల యంత్రాంగం ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

గోవా ఘటనపై సమాధానం చెప్పాలి

గోవాలో 97 మంది ఓటర్ల పేర్ల విషయం లో జరిగిన పరిణామాలు సాంకేతిక వ్యవస్థపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నా యని ప్రవీణ్ కుమార్ అన్నారు. నివేదికల ప్రకారం, అర్హులుగా తేలిన ఓటర్ల పేర్లను తొలగించిన తర్వాత వాటిని తిరిగి పునరు ద్ధరించేందుకు ఉపయోగించే లేకపోవడం సమస్యగా మారింది. (ఇండియా టుడే ?)"ఒకసారి ఓటరు పేరు తొలగిం చిన తర్వాత తిరిగి చేర్చడానికి సాంకేతి కంగా మార్గం లేకపోతే అది కేవలం సాఫ్ట్‌వేర్ సమస్య కాదు.. ప్రజాస్వామ్య హక్కుకు సంబంధించిన తీవ్రమైన లోపం. ఓటు తొలగించడానికి ఉన్న వ్యవస్థ కంటే, తప్పుగా తొలగించిన ఓటును వెంటనే పునరుద్ధరించే వ్యవస్థ బలంగా ఉండాలి."

ఎన్నికల సంఘం జవాబుదారీతనం పెరగాలి

ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ అని, అందుకే దానిపై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు. "ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించడం ఎన్నికల వ్యవస్థను బలహీన పరచడం కాదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉండటమే ప్రజల విశ్వాసాన్ని బలహీనపరుస్తుంది. పారదర్శకత ఉంటే ప్రశ్నలకు భయపడాల్సిన అవసరం లేదు." ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ప్రత్యేక రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ప్రతి తొలగింపుకు కారణం స్పష్టంగా తెలియజేయాలని, అభ్యంతరాలు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని, సాంకేతిక లోపాలతో తొలగించబడిన పేర్లను వెంటనే పునరుద్ధరించే విధానం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రభుత్వాలు వస్తాయి.. పోతాయి. అధికారాలు మారు తాయి. కానీ ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం మాత్రం నిలిచి ఉండాలి. ఓటు హక్కు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడేది కాదు. అది భారత రాజ్యాంగం ప్రతి అర్హుడైన పౌరుడికి ఇచ్చిన హక్కు."దేశవ్యాప్తంగా ఓటర్లలో అవగాహన పెంచడంతో పాటు, ఎస్ఐఆర్‌లో అన్యాయం జరిగితే ప్రతి అర్హుడైన ఓట రుకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని కొప్పుల ప్రవీణ్ కుమార్ అన్నారు. "ఒక్క అర్హుడైన ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించ బడకూడదు. ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయం వచ్చింది. ఓటును కాపాడితేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడినట్లవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

నక్సలిజం నేర్పిన పాఠం

ప్రజల వైపు నిలిచే పోరాటమే శాశ్వతం

మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు

సిపియం సీనియర్ నాయకుడు జి.రాములు రాసిన పుస్తకం "నక్సలిజం నాకేం నేర్పింది " రాజకీయ విశ్లేషకులను ఆకర్షించింది. 50 సంవత్సరాల పాటు సాగిన నక్సలైట్ ఉద్యమం, దాని ప్రభావం, భవిష్యత్తు గురించి చెప్పింది, నేటి పరిస్థితులతో పోల్చి చూసుకో వటానికి ఎంతో ఉపయోగకరంగా ఉంది.నక్సలిజం నేర్పిన పాఠమంతా, ప్రజల స్థాయికి దగ్గ పోరాటమే మిగులుతుందని, అదే శాశ్వతమనే పాఠాన్ని నేర్పుతుంది. నక్సలిజం అంటే కేవలం తుపాకీ కాదు. అది కేవలం అడవుల్లో సాగిన సాయుధ పోరాటం కాదు. ఒక కాలంలో సమాజంలోని అసమానతలకు, భూస్వామ్య దోపిడీకి, కుల వివక్షకు, ఆర్థిక అంతరాలకు, అధికార కేంద్రీకరణకు వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన ఒక తీవ్రమైన రాజకీయ ప్రతిస్పందన. అయితే ఒక ఉద్యమాన్ని అర్థం చేసుకోవాలంటే దాని ఆవిర్భావాన్ని మాత్రమే కాదు, దాని ప్రయాణాన్ని, దాని విజయాలను, వైఫల్యాలను, అంతర్గత వైరుధ్యాలను, ప్రజలతో దాని సంబంధాన్ని కూడా పరిశీలించాలి. జి. రాములు రాసిన "నక్సలిజం నాకేం నేర్పింది?" అనే పుస్తకం ఈ అవసరాన్ని వ్యక్తిగత అనుభవాల ద్వారా మన ముందుకు తీసుకువస్తుంది.

ఈ పుస్తకానికి సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యుడు వి రాఘవులు, ప్రముఖ రచయిత్రి రంగనాయకమ్మ గారు, ప్రముఖ చరిత్రకా రుడు ప్రొఫెసర్ తిరుమలి, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు వినయ్‌కుమార్ తదితరుల ముందుమాటలు, అభిప్రా యాలు కూడా రచయిత అనుభవాలకు ఉన్న ప్రత్యేక విలువను స్పష్టం చేస్తున్నాయి.రాములు గారి రచనలో ప్రధానమైన బలం ఆయన చూసిన జీవితాన్ని సిద్ధాంతపు అద్దంలో మాత్రమే కాకుండా, మనుషుల మధ్య సంబంధాల ద్వారా అర్థం చేసుకోవడంలో ఉంది. ఉద్యమంలో పనిచేసిన అనుభవం, గ్రామీణ సమాజాన్ని దగ్గరగా పరిశీలించిన అనుభవం, కుల వివక్షను ప్రత్యక్షంగా గమనించిన అనుభవం, వివిధ వామపక్ష శక్తులతో జరిగిన చర్చలు---ఇవన్నీ కలిసి ఆయన ఆలోచనను తీర్చిదిద్దాయి. అందుకే ఈ పుస్తకం నక్సలిజం చరిత్రను చెప్పే సాధారణ గ్రంథంగా నిలవదు. అది ఒక ఉద్యమం మనిషికి ఏం నేర్పింది, మనిషి ఆ ఉద్యమాన్ని తిరిగి ఎలా ప్రశ్నించుకున్నాడు అనే అంతర్మథనంగా కనిపిస్తుంది. ఈ పుస్తకంలో పదేపదే ముందుకు వచ్చే కీలక ప్రశ్న కులం--వర్గం సంబంధం. సమాజాన్ని కేవలం ఆర్థిక వర్గాలుగా విభజించి అర్థం చేసుకోవడం భారతీయ వాస్తవికతను పూర్తిగా పట్టుకోలేదన్న భావన రచయిత చర్చల్లో స్పష్టమవుతుంది. కులం భారతీయ సమాజ నిర్మాణంలో లోతుగా పాతుకుపోయిన వ్యవస్థ. కాబట్టి వర్గ దోపిడీని ఎదుర్కోవాలంటే కుల వివక్షను పక్కన పెట్టలేం. అదే సమయంలో కులాన్ని మాత్రమే కేంద్రంగా పెట్టి ఆర్థిక దోపిడీని విస్మరించినా సమాజపు పూర్తి చిత్రాన్ని అర్థం చేసుకోలేం. రాములు గారి ఆలోచనలో ఈ రెండు అంశాలను పరస్పర విరోధాలుగా కాకుండా, భారతీయ సమాజాన్ని అర్థం చేసుకోవడానికి అవసరమైన రెండు కోణాలుగా చూడాలన్న ప్రయత్నం కనిపిస్తుంది. ఇక్కడే రచయిత అనుభవం ఒక ముఖ్యమైన పాఠాన్ని చెబు తుంది. కులాన్ని నిర్మూలించాలంటే కేవలం నినాదం సరిపోదు. కులవ్యవస్థకు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పునాదులు ఉన్నాయి. వాటిని అర్థం చేసుకోవాలి. అదేవిధంగా వర్గపోరాటం పేరుతో కుల ప్రశ్నను వాయిదా వేయడం కూడా సమస్యను పరిష్కరించదు. భారతీయ సమాజంలో కులం అనేది జీవితంలోని ప్రతి రంగాన్నీ ప్రభావితం చేసే వాస్తవం. కాబట్టి సమానత్వం గురించి మాట్లాడే ఏ ప్రజా ఉద్యమమైనా కుల వివక్షను ఎదుర్కొనే సామాజిక చైతన్యాన్ని తన ఆలోచనలో భాగం చేసుకోవాల్సిందే. రాములు గారి అనుభవాలలో మరో ముఖ్యమైన అంశం ప్రజలతో ఉద్యమానికి ఉన్న సంబంధం. ఏ సిద్ధాంతమైనా ప్రజల జీవితాన్ని మార్చే శక్తిగా మారాలంటే అది ప్రజల మధ్యకు వెళ్లాలి. వారి బాధను వినాలి. వారి భాషలో మాట్లాడాలి. వారి సమస్యలను తన రాజకీయ కార్యక్రమంలో

ప్రతిబింబించాలి. ప్రజలపై నుంచి ఆదేశాలు జారీ చేసే ఉద్యమం క్రమంగా ప్రజల నుంచి దూరమయ్యే ప్రమాదం ఉంది. రచయిత అనుభవాల్లో గ్రామాలు, పేదలు, విద్యార్థులు, కార్మికులు, దళితులు, సాధారణ ప్రజల జీవితాలతో ఏర్పడిన అనుబంధం అందుకే ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఉద్యమానికి ప్రజల మద్దతు ఎందుకు తగ్గుతుంది? అనే ప్రశ్నకు కూడా ఈ పుస్తకం అనేక సందర్భాల ద్వారా సమాధానం వెతుకుతుంది. సిద్ధాంతం పట్ల నిబద్ధత ఉండటం మాత్రమే సరిపోదు. సిద్ధాంతాన్ని ఆచరణలో ఎలా అమలు చేస్తున్నామన్నదే ప్రజల విశ్వాసాన్ని నిర్ణయిస్తుంది. ప్రజల కోసం పోరాడుతున్నామని చెప్పుకుంటూ ప్రజలనే భయపె ట్టడం, విమర్శను సహించకపోవడం, అంతర్గత విభేదాలను శత్రుత్వంగా మార్చుకోవడం, ప్రజల రోజువారీ సమస్యలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపో వడం---ఇవి ఏ ఉద్యమానికైనా బలహీనతలుగా మారవచ్చు. రాములు గారి అనుభవాలు ఈ వాస్తవాన్ని మన ముందుంచుతాయి. ఈ పుస్తకంలో కీలకమైన, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే 1976 లోనే నక్సలైట్ పార్టీకి రాజీనామా చేస్తూ రాసిన లేఖ. 50 సంవత్సరాల క్రితమే నక్సలైట్ ఉద్యమభవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పారు .అది ఇప్పుడు ఆచరణలో చూస్తు న్నాం. ఇంకో పెద్ద పాఠం వామపక్ష ఐక్యతకు సంబంధిం చినది. భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. సిద్ధాంత పరమైన చర్చలు కూడా అవసరమే. కానీ ప్రతి భేదాన్ని శత్రుత్వంగా మార్చుకోవడం ఉద్యమాన్ని బలహీనపరు స్తుంది. పుస్తకంలోని చర్చల్లో వామపక్ష శక్తుల మధ్య ఉన్న విభేదాలు, వాటి కారణాలు, ఐక్యత అవసరం వంటి అంశాలు పదేపదే కనిపిస్తాయి. ఒకే లక్ష్యాన్ని ప్రకటించే శక్తులు పరస్పరం బలహీనపరుచుకుంటే చివరికి నష్టపోయేది ప్రజా ఉద్యమమే. చర్చ, విమర్శ, ఆత్మవిమర్శ, పరస్పర గౌరవం ద్వారా భేదాలను పరిష్కరించుకోవాలన్న అవసరం ఇక్కడ ప్రధాన పాఠంగా నిలుస్తుంది. రాములు గారి ఆలోచనలో ఉద్యమానికి 'పునర్నిర్మాణం' అవసర మన్న భావన కూడా ముఖ్యమైనది. కాలం మారుతుంది. సమాజం మారుతుంది. ఆర్థిక వ్యవస్థ మారుతుంది. ప్రజల సమస్యల స్వరూపం మారుతుంది. ఒకప్పుడు పనిచేసిన వ్యూహం మరొక కాలంలో అదే ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు. అందువల్ల గతాన్ని అర్థం చేసుకోవడం అంటే గతాన్ని యథాతథంగా పునరావృతం చేయడం కాదు. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ప్రస్తుత వాస్తవికతకు సరిపోయే ప్రజాస్వామిక, నిర్మాణాత్మక మార్గాలను వెతకడం. ఇదే సందర్భంలో నక్సలిజం మనకు ఇచ్చిన చారిత్రక పాఠాన్ని కూడా సమతుల్యంగా చూడాలి. అది గ్రామీణ పేదరికం, భూసంబంధ అసమానతలు, దోపిడీ, కుల వివక్ష వంటి ప్రశ్నలను దేశ రాజకీయ చర్చలో ముందుకు తెచ్చింది. అనేక ప్రాంతాల్లో పేదలు, అణగారిన వర్గాలు తమ హక్కుల గురించి మాట్లాడే చైతన్యం పెరగడానికి వివిధ వామపక్ష ఉద్యమాలు కారణమయ్యాయి. కానీ మరోవైపు హింస, వ్యక్తిగత శత్రుత్వాలను రాజకీయ పోరాటాలుగా మార్చడం, ప్రజల స్వతంత్ర నిర్ణయాలకు స్థలం తగ్గించడం వంటి పరిణామాలు కూడా తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తాయి. రచయిత అనుభవం ఈ రెండు పార్శ్వాలను ఒకేసారి పరిశీలించాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. ఒక ఉద్యమం తనను తాను ఎప్పటికప్పుడు ప్రశ్నించుకోకపోతే అది జీవించే సిద్ధాంతంగా కాకుండా మూసపద్ధతిగా మారే ప్రమాదం ఉంది. గతంలో చేసిన ప్రతి చర్యను సమర్థించుకోవడం ఆత్మవిమర్శ కాదు. గత తప్పులను అంగీకరించి, వాటి నుంచి నేర్చుకుని, ప్రజలకు ఉపయోగపడే కొత్త మార్గాలను వెతకడం నిజమైన ఆత్మవిమర్శ. రచయిత తన జీవిత ప్రయాణాన్ని తిరిగి చూసుకుంటూ వేసే ప్రశ్నల విలువ ఇక్కడే ఉంది. నక్సలిజం తనకు ఏమిచ్చింది? ఏమి నేర్పింది? ఏం కోల్పోయింది? ఏం మార్చుకోవాలి?---ఈ ప్రశ్నలు ఒక వ్యక్తి జీవితానికి మాత్రమే సంబంధించినవి కావు, ఉద్యమాల భవిష్యత్తుకు సంబంధించినవీ. రాములు గారి రచనలో విద్య, ప్రజా చైతన్యం, పేదరిక నిర్మూలన వంటి అంశాలకు కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఒక గ్రామంలో పేద పిల్లలకు విద్య అందించాలనే ప్రయత్నం నుంచి ప్రజల సామాజిక చైతన్యాన్ని పెంపొందించాలనే కార్యక్రమాల వరకు ఆయన అనుభవాలు విస్తరిస్తాయి. పుస్తకంలోని అనుభవాలు చెబుతున్న ఒక ముఖ్యమైన నిజం ఏమిటంటే---ప్రజల జీవితాన్ని మార్చే పని కేవలం రాజకీయ నినాదాలతో సాధ్యం కాదు. పాఠశాల, విద్య, ఆరోగ్యం, ఉపాధి, గౌరవం, సామాజిక సమానత్వం వంటి ప్రాథమిక అవసరాల చుట్టూ ప్రజా చైతన్యాన్ని నిర్మించాలి. అందుకే ఈ పుస్తకాన్ని కేవలం నక్సలిజం గురించి ఒక వ్యక్తి జ్ఞాపకాలుగా చదవడం సరిపోదు. ఇది సమాజాన్ని మార్చాలనుకునే ప్రతి ఉద్యమానికి ఒక అద్దం. ప్రజల కోసం మాట్లాడే ప్రతి సంస్థ తనను తాను ప్రశ్నించుకోవాల్సిన అద్దం. నాయకత్వం ప్రజల నుంచి దూరమైందా? విమర్శకు స్థానం ఉందా? కుల వివక్షను నిజంగా అర్థం చేసుకున్నామా? పేదల జీవితంలో మార్పు వచ్చిందా? యువతకు విద్య, ఉపాధి, భవిష్యత్తుపై ఆశ కలిగిస్తున్నామా? భిన్నాభిప్రాయాలను శత్రుత్వంగా చూస్తున్నామా?-ఇలాంటి ప్రశ్నలు ఈ పుస్తకం పాఠకుడి ముందుంచుతుంది.

ఉద్యమాల రూపం హింసకు ప్రత్యామ్నాయంగా ఉండాలి

పేదరికం, నిరుద్యోగం, భూమి, విద్య, ఆరోగ్యం, గౌరవం వంటి సమస్యలు ఉన్నంతకాలం ప్రజా ఉద్యమాల అవసరం ఉంటుంది. అయితే ఆ ఉద్యమాల రూపం ప్రజాస్వామికంగా, ప్రజల భాగస్వామ్యంతో, హింసకు ప్రత్యామ్నాయంగా నిర్మాణాత్మకంగా ఉండాలి. రాములు గారి అనుభవాల నుంచి సమాజం తీసుకోవాల్సిన అసలు సందేశం ఇదే-మనిషిని కేంద్రంగా పెట్టని ఏ సిద్ధాంతమైనా చివరికి తన లక్ష్యాన్ని కోల్పోతుంది. ప్రజల జీవితాలను మెరుగుపరచని రాజకీయ సిద్ధాంతం పుస్తకాలలో ఎంత గొప్పగా కనిపించినా ఆచరణలో తన అర్థాన్ని కోల్పోతుంది. ప్రజల బాధను వినడం, తమ తప్పులను అంగీకరించడం, కుల--వర్గ అసమానతలను సమగ్రంగా అర్థం చేసుకోవడం, భిన్నాభిప్రాయాలను గౌరవించడం, విద్య--చైతన్యాన్ని పెంచడం, ప్రజాస్వామిక మార్గాల్లో మార్పును సాధించడం-ఇవే భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు బలమైన పునాదులు. చరిత్ర మనకు ఒక విషయం స్పష్టంగా నేర్పుతుంది. తుపాకీతో భయాన్ని సృష్టించవచ్చు, కానీ శాశ్వతమైన సామాజిక మార్పును సృష్టించేది ప్రజల చైతన్యం. ఆజ్ఞతో సమూహాన్ని నడిపించవచ్చు, కానీ దీర్ఘకాలిక ఉద్యమాన్ని నిలబెట్టేది ప్రజల విశ్వాసం. ఒక సిద్ధాంతాన్ని ప్రచారం చేయవచ్చు, కానీ దాన్ని సజీవంగా ఉంచేది ఆచరణ. అందుకే నక్సలిజం నుంచి నేర్చుకోవాల్సిన గొప్ప పాఠం దాని గతాన్ని పూజించడం కాదు, దాని అనుభవాలను విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం.జి. రాములు గారి పుస్తకం చివరికి మనలను ఒక మౌలిక ప్రశ్న దగ్గరకు తీసుకువస్తుంది, సమాజాన్ని మార్చడం అంటే అధికారాన్ని మార్చడమా, లేక మనుషుల జీవితాలను మార్చడమా? రెండింటి మధ్య తేడాను గుర్తించని ఉద్యమం తన అసలు లక్ష్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

నిజమైన మార్పు అంటే అణగారిన మనిషికి గౌరవం రావడం, పేద కుటుంబానికి భద్రత రావడం, పిల్లవాడికి విద్య అందడం, యువకుడికి ఉపాధి లభించడం, మహిళకు సమాన హక్కులు దక్కడం, కులం పేరుతో మనిషిని అవమానించని సమాజం ఏర్పడడం, భిన్నాభిప్రాయం చెప్పినందుకు శత్రువుగా చూడని ప్రజాస్వామిక సంస్కృతి పెరగడం. రాములు గారిలో ఉన్న ప్రజాస్వామిక స్వభావాన్ని మనం అర్థం చేసుకోవడానికి ఆయన కూర్చునే గది యే నిలువెత్తు సాక్ష్యం.

ప్రజాస్వామిక చైతన్యాన్ని బలపరచాలి

ఆయన గది లోకి ప్రవేశించగానే సుందరయ్య ,రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు ,మద్దికాయల ఓంకార్ తో పాటు పూలే, అంబేద్కర్ చిత్రపటాలు ప్రత్యక్షమవుతాయి. వీరు వివిధ కమ్యూనిస్టు పార్టీలకి నాయకులు. రాములు గారు చెప్పే కమ్యూనిస్టుల ఐక్యతకి అది సింబల్. అంతేకాదు సామాజిక న్యాయ మహోపాధ్యాయులు పూలే , అంబేద్కర్లను జతచేసిన ఉద్దేశం లాల్ నీల్ శక్తుల ఐక్యత కావాలనే ఆకాంక్ష ను వెల్లడిస్తుంది . అభ్యుదయ శక్తుల మధ్య ఐక్యతే ఆయన ఏకైక లక్ష్యం అని అర్థమవు తుంది. అందువల్ల ఈ పుస్తకం ఇచ్చే చివరి సందేశాన్ని ఒక వాక్యంలో చెప్పాలంటే---గత పోరాటాల జ్ఞాపకాలను గౌరవించాలి, కానీ భవిష్యత్తు సమాజాన్ని నిర్మించేది గతపు పద్ధతులను పునరావృతం చేయడం కాదు, వాటి నుంచి నేర్చుకున్న పాఠాలతో ప్రజల మధ్య కొత్త చైతన్యాన్ని నిర్మించడం. నక్సలిజం మనకు నేర్పిన పాఠాలను చరిత్రలో భద్రపరచడం కంటే, వాటిలోని మానవీయ విలువలను, సామాజిక న్యాయ ఆకాంక్షను, ఆత్మవిమర్శను, ప్రజల పట్ల బాధ్యతను ముందుకు తీసుకెళ్లడమే సమాజానికి ఉపయో గకరం. ప్రజల కోసం పోరాటం చివరికి ప్రజలకే భయాన్ని మిగల్చకూడదు. అది వారికి ఆశను ఇవ్వాలి. విభజనను కాదు-ఐక్యతను నిర్మించాలి. ద్వేషాన్ని కాదు-సామాజిక న్యాయాన్ని పెంచాలి. హింసను కాదు ప్రజాస్వామిక చైతన్యాన్ని బలపరచాలి. అదే గత పోరాటాల నుంచి భవిష్యత్తు తరాలు నేర్చుకోవాల్సిన అసలైన పాఠం.

ప్రజల వద్దకు వెళ్లిన అడుగులు..

రాజకీయాలను మార్చిన యాత్రలు!

ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

రాజకీయాల్లో నాయకుడి మాటకు విలువ ఉంటుంది.. కానీ ఆ మాటకు ప్రజల మధ్య బలం చేకూర్చేది అతను వేసే అడుగు. వేదికపై నిలబడి వేల మందిని ఉద్దేశించి ప్రసంగించడం ఒక రాజకీయ పద్ధతి అయితే.. అదే నాయకుడు గ్రామ వీధిలోకి వెళ్లి రైతు గడప వద్ద కూర్చోవడం, కార్మికుడి సమస్య వినడం, యువతతో మాట్లాడడం, మహిళల ఇబ్బందులు తెలుసుకోవడం మరో రకమైన రాజకీయ సంబంధానికి నాంది. అందుకే భారత ప్రజాస్వామ్య చరిత్రలో రథయాత్రలు, పాదయాత్రలు కేవలం ప్రచార కార్యక్రమాలుగా మిగలలేదు. అవి ప్రజల మనోభావాలను తెలుసుకునే, రాజకీయ సందేశాన్ని విస్తరించే, పార్టీ శ్రేణులను సమీకరించే, కొన్నిసార్లు రాజకీయ పునర్నిర్మాణానికి దోహదపడే సాధనాలుగా మారాయి. అయితే యాత్ర ఎంత దూరం సాగింది? ఎన్ని కిలోమీటర్లు నడిచారు? ఎంతమంది హాజర య్యారు? ఇవన్నీ గణాంకాలే. ప్రజలు చెప్పిన సమస్యల్లో ఎన్ని విధానాలుగా మారాయి? ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలయ్యాయి? ఆ అడుగులు ప్రజల జీవితాల్లో ఎంతటి మార్పు తీసుకొచ్చాయి? అన్నదే ఏ రాజకీయ యాత్రకైనా అసలు పరీక్ష.

ప్రజల వద్దకే రాజకీయాలు..

1982 మార్చి 29న ఎన్.టి. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనంతరం 'చైతన్య రథం' ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించారు. రాజకీయ ప్రచారాన్ని సభలు, సమావేశాల పరిధి నుంచి నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లిన ఆ ప్రయాణం అప్పట్లో ప్రత్యేక రాజకీయ ప్రభావాన్ని చూపింది. 1983 జనవరి అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం భారత రాజకీయ చరిత్రలోనే అరుదైన పరిణామంగా నిలిచింది. పార్టీ స్థాపనకు, ఎన్నికలకు మధ్య ఉన్న స్వల్ప వ్యవధిలో



ప్రజల్లోకి వెళ్లిన ప్రచార శైలి రాజకీయ కమ్యూనికేషన్‌కు కొత్త దిశను చూపింది. 1990 సెప్టెంబర్ 25న ఎల్.కే. అద్వానీ సోమనాథ్ నుంచి ప్రారంభించిన 'రామ రథయాత్ర' అయోధ్య రామమందిర ఉద్యమానికి మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా సాగి జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. బిహార్‌లో అద్వానీ అరెస్టుతో యాత్ర నిలిచిపోయినా, అనంతర కాలంలో బీజేపీ రాజకీయ విస్తరణపై ఆ ఉద్యమం ప్రభావం చూపిందనే విశ్లేషణలు ఉన్నాయి. అదే సమయంలో యాత్రతో ముడిపడిన సామాజిక ఉద్రిక్తతలు, హింసాత్మక పరిణామాలను కూడా విస్మరించలేం. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన 'ప్రజాప్రస్థానం' పాదయాత్ర రైతులు, పేదలు, గ్రామీణ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నంగా సాగింది. 2004 ఎన్నికల నాటికి అది కాంగ్రెస్ రాజకీయ ప్రచారానికి కీలక వేదికగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని పాదయాత్ర ఒక్కటే కారణంగా చూడటం సముచితం కాదు. అప్పటి ప్రజాభిప్రాయం, రాజకీయ పరిస్థితులు, పార్టీ వ్యూహం, నాయకత్వం వంటి అనేక అంశాల సమ్మేళనం కూడా అందులో భాగమే. అయినప్పటికీ ప్రజల మధ్యకు వెళ్లి వారి మాట వినడం రాజకీయ వ్యూహానికి ఎంతటి ప్రత్యక్ష సమాచారాన్ని అందించగలదో ఈ యాత్రలు స్పష్టం చేశాయి.

అడుగులు మొదలవుతాయి.. తీర్పు మాత్రం ప్రజలదే!

రాజకీయ యాత్రకు ముగింపు ఒక బహిరంగ సభతో ఉండకూడదు. నాయకుడి చేతిలో ప్రజల సమస్యల జాబితా ఉండాలి. పార్టీ చేతిలో వాటికి సంబంధించిన విధాన పత్రం ఉండాలి. కొంతకాలం తర్వాత అదే ప్రజల ముందుకు తిరిగి వెళ్లినప్పుడు.. "మీరు చెప్పిన సమస్యల్లో ఇవి పరిష్కరించాం.. వీటిపై పోరాటం కొనసాగుతోంది.. వీటికి ఇది మా ప్రత్యామ్నాయ ప్రణాళిక" అని చెప్పగలిగే స్థితి రావాలి. అప్పుడే యాత్రకు రాజకీయ విలువతో పాటు ప్రజాస్వామ్య విలువ కూడా పెరుగుతుంది. ఎన్టీఆర్ చైతన్య రథం నుంచి అద్వానీ రథయాత్ర వరకు.. వైఎస్సార్ ప్రజాప్రస్థానం నుంచి చంద్రబాబు 'వస్తున్నా మీ కోసం' వరకు.. జగన్ ప్రజా సంకల్ప యాత్ర నుంచి రాహుల్ గాంధీ భారత్ జోడో వరకు.. భారత రాజకీయ చరిత్రలో యాత్రలు ఎన్నో రూపాల్లో కనిపించాయి. ఇప్పుడు తెలంగాణలో మళ్లీ యాత్రల రాజకీయ చర్చ ముందుకు వస్తోంది.

తెలంగాణలో మళ్లీ యాత్రల చర్చ?

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పును తీసుకొచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగా, పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెళ్లింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా దక్కకపోవడం పార్టీకి మరిన్ని రాజకీయ సవాళ్లను ముందుకు తెచ్చింది. ఈ నేపథ్యంలో ప్రజల్లోకి వెళ్లడం, పార్టీ శ్రేణులను పునర్వ్యవస్థీకరించడం, గ్రామస్థా యిలో సంబంధాలను బలోపేతం చేయడం వంటి అంశాలు బీఆర్ఎస్ వ్యూహంలో ప్రాధాన్యం సంతరిం చుకున్నాయి. కేటీఆర్ 2027లో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతారని పార్టీ వర్గాలు లీకులు ఇవ్వడం ఈ చర్చకు మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. అయితే పాదయాత్ర ప్రకటించడం ఒక రాజకీయ అడుగు మాత్రమే. దాని ప్రభావం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంత లోతుగా అర్థం చేసుకుంటారు, వాటికి ఎలాంటి ప్రత్యామ్నాయ విధానాలను ప్రతిపాదిస్తారు, వాటిపై ఎంతకాలం పోరాడతారు అన్నదానిపైనే ఆధారపడి ఉంటుంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ కోదాడ నుంచి హాలియా వరకు రైతులతో కలిసి పాదయాత్ర చేపడతానని 2026 సెప్టెంబర్‌లో ప్రకటించడం కూడా ఒక నిర్దిష్ట ప్రజా సమస్యను రాజకీయ కార్యక్రమంతో అనుసంధానించే ప్రయత్నంగా కనిపించింది. ఇలాంటి సందర్భంలో యాత్రకు అసలు బలం జనసమీకరణలో కాదు.. సమస్య పరిష్కారంపై నిరంతర ఒత్తిడిలో, ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజా పర్యవేక్షణలో, అందే ఫలితాల్లో ఉంటుంది. అదే సమయంలో కేసీఆర్ భవిష్యత్‌లో చేపట్టే అవకాశం ఉందని వస్తున్న యాత్రలపై అధికారిక తేదీ, మార్గం, పూర్తి కార్యాచరణ ఖరారయ్యే వరకు వాటిని నిర్ధారిత కార్యక్రమాలుగా పేర్కొనడం సముచి తం కాదు. రాజకీయ ప్రకటనను ప్రకటనగానే, అధికారిక షెడ్యూల్‌ను కార్యాచరణగానే చూడాలి.

యాత్ర ఒకటే.. లక్ష్యాలు వేరు.. ఫలితాలు ప్రత్యేకం!

2012 అక్టోబర్ 2న హిందూపురం నుంచి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన 'వస్తున్నా మీ కోసం' పాదయాత్ర 208 రోజుల పాటు సాగింది. సుమారు 2,800 కిలోమీటర్లకు పైగా సాగిన యాత్రలో ఆయన పలు జిల్లాలు, నియోజకవర్గాలు, గ్రామాల్లో పర్యటించారు. ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ శ్రేణులను సమీకరించడం, ప్రభుత్వంపై రాజకీయ విమర్శలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ--బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, ఈ యాత్రను పార్టీ పునర్వ్యవస్థీకరణలో ఒక ముఖ్య ఘట్టంగా రాజకీయ విశ్లేషణలు చూశాయి. అనంతరం 2017 నవంబర్ 6న ఇడుపులపాయ నుంచి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 'ప్రజా సంకల్ప యాత్ర' 2019 జనవరి 9న ఇచ్ఛాపురంలో ముగిసింది. సుమారు 3,648 కిలోమీటర్ల మేర సాగిన యాత్ర 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విస్తృత ప్రజా సంబంధాలను ఏర్పరచడంలో కీలకంగా నిలిచింది. ఆ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 అసెంబ్లీ స్థానాల్లో 151 గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఆ విజయాన్ని యాత్ర ఒక్కటే నిర్ణయించిందని చెప్పడం కంటే, అప్పటి రాజకీయ పరిస్థితులు, ప్రజాభిప్రాయం, పార్టీ సంస్థాగత బలం, ఎన్నికల వ్యూహం వంటి అంశాలను సమగ్రంగా చూడాలి. 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించిన 'భారత్ జోడో యాత్ర' 2023 జనవరి 30న శ్రీనగర్‌లో ముగిసింది. దాదాపు 4,000 కిలోమీటర్ల మేర సాగిన యాత్ర జాతీయ స్థాయిలో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే రాజకీయ ప్రయత్నంగా విస్తృత చర్చకు దారితీసింది. ఈ యాత్రలన్నీ ఒకే రాజకీయ ఫలితాన్ని ఇవ్వలేదు.

డిజిటల్ యుగంలోనూ నడకకు ప్రత్యామ్నాయం!

యాత్రలో నాయకుడు వేల కిలోమీటర్లు నడిచినా.. ప్రజల సమస్యలు కాగితాలపైనే మిగిలితే ఆ ప్రయాణం పూర్తి కాలేదు. రైతుకు సాగునీరు, పంటకు గిట్టుబాటు ధర, రుణభారం సమస్య కావచ్చు. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, పరీక్షలు, నియామకాలు సమస్య కావచ్చు. చిన్న వ్యాపారికి రుణం, మార్కెట్, స్థానిక మౌలిక వసతులు అవసరం కావచ్చు. మహిళలకు భద్రత, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు ప్రధానంగా ఉండవచ్చు. యాత్రలో వినిపించిన ఈ సమస్యలను పద్ధతిగా నమోదు చేసి, వాటిపై విధాన ప్రతిపాదనలు రూపొందించి, తర్వాత వాటి అమలుపై ప్రజలకు నివేదిక ఇవ్వగలిగితేనే యాత్ర ఎన్నికల కార్యక్రమాన్ని దాటి ప్రజా విధాన ప్రక్రియగా మారుతుంది. లేదంటే యాత్ర ముగిసిన తర్వాత మిగిలేది ఫొటోలు, ప్రసంగాలు, జనసమీకరణ గణాంకాలు మాత్రమే. గత యాత్రల చరిత్ర కూడా ఇదే పాఠాన్ని చెబుతోంది. ప్రతి యాత్ర అధికారాన్ని తీసుకురాలేదు. ప్రతి జనసమీకరణ ఓటుగా మారలేదు. ప్రజలు ఇప్పుడు నాయకుడి మాటను మాత్రమే కాదు.. గత పాలనను కూడా కొలుస్తున్నారు.

సాక్షాత్తూ...

ఆయన దైవ స్వరూపం!

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని ఢిల్లీలో 2019 జులై 27న కలుసుకున్నాను. అప్పటికి పది నెలల క్రితం జరిగిన భూటాన్ ఎన్నికల్లో నా పార్టీ ఓడిపోయి, పార్లమెంటులో ప్రాతినిధ్యం కోల్పోయింది. నేను ప్రధానమంత్రిని గానీ, ఎంపీని గానీ కాదు. కేవలం ఓ సాధారణ పౌరునిగా ప్రధాని మోదీతో సమావేశమయ్యాను. నేను అధికారంలో ఉన్న సమయంలో ఆయనిచ్చిన మద్దతుకి ధన్యవాదాలు తెలియజేశాను. వయసులో పెద్దవారైనందువల్ల మాత్రమే కాకుండా, సోదరునిగా నాకు ఆప్యాయతను పంచారు కాబట్టి ఆయన నాకు ఎప్పటికీ అన్నయ్యేనని చెప్పాను. ఆయన్ను నేను విష్ణు అవతారంగా భావిస్తానని కూడా ఆయనకు చెప్పాను. వివేకవంతులైన నాయకులను మన ప్రాంతంలో అలాగే పరిగణిస్తారని కూడా తెలియజేశాను.నా మాటలు నాకే ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆ తర్వాత అలా మాట్లాడటానికి కారణం ఏమై ఉంటుందని ఆలోచించాను. నేను ఉద్వేగానికి లోనయ్యానా? ఏమైనా తప్పుగా మాట్లాడానా? ఆ ఆలోచనలు కొనసాగాయి. సమాధానం స్పష్టంగా కనిపించింది. పీఎం మోదీని విష్ణు అవతారంగా నేను భావించడం సరైనదే. సుమారుగా 13 ఏళ్ల పాటు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన నడిపించడం నేను చూశాను. ఆ సమయంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, అమలు తదితర అంశాల్లో ఆ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచింది. అనంతరం ఈ లక్ష్యాన్ని భారతదేశ స్థాయికి తీసుకెళ్లడం చూశాను. తయారీ రంగం, విదేశీ పెట్టుబడులు, ఆర్థిక సమ్మిళితత్వం, పారిశుధ్యం, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలకు పునాదిగా సేవకూ, పంపిణీకీ ఆయనిచ్చిన ప్రాధాన్యం నిలిచింది. నేను ఆయనలోని ప్రజాసేవకుడిని కూడా గమనించాను. క్రమశిక్షణ, ఉత్సాహం, అసాధారణమైన కృషి ఆయనలో చూశాను. తన దేశానికి, ప్రజలకు సేవ చేయడంలో ఆయనకున్న అచంచలమైన అంకితభావం నన్ను ఆకట్టుకుంది. కానీ అంతకంటే ముఖ్యంగా, తమపై, తమ దేశంపై ఒక బలమైన నమ్మకాన్ని భారతీయుల్లో ఆయన మేల్కొల్పారు. వారు భారతదేశం పట్ల మరింత గర్వంగా, దాని అవకాశాల పట్ల మరింత ఆశాభావంతో, ప్రపంచంలో దాని స్థానం పట్ల మరింత విశ్వాసంతో కనిపిస్తున్నారు. భూటాన్ బౌద్ధ సంప్రదాయంలో సకల ప్రాణుల మోక్షానికి చెందిన బోధిసత్వుల త్రయమైన రిగ్సుమ్ గోన్పోను మేం పూజిస్తాం. జ్ఞానానికి మంజుశ్రీ, కరుణకు అవలోకితేశ్వర, ధైర్యానికి వజ్రపాణి ప్రతీకగా నిలుస్తారు. నా దృష్టిలో నిస్వార్థ సేవ ద్వారా జ్ఞానం, కరుణ, ధైర్యం అనే ఈ మూడు గుణాలను ప్రదర్శించడమే వివేకవంతమైన నాయకత్వం. ఈ లక్షణాలన్నింటినీ పీఎం మోదీ దార్శనికత అయిన వికసిత్ భారత్‌లో అత్యంత స్పష్టంగా నేను చూస్తున్నాను. మెరుగైన భవిష్యత్తుకు సంబంధించిన స్పష్టమైన లక్ష్యంతోనే వివేకం మొదలవుతుంది. ఆయన 2047 నాటికి అంటే స్వాతంత్ర్యం సిద్ధించి శతాబ్ద కాలం పూర్తయ్యే

సమయానికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యాన్ని భారత్కు నిర్దేశించారు. ఆ లక్ష్యానికి వికసిత్ భారత్ అని పేరు పెట్టారు. గడువు నిర్దేశించి దానిని ఓ జాతీయ కార్యక్రమంగా మార్చారు. ఇతరుల ఆశలను, ఆకాంక్షలను అర్థం చేసుకోవడంతోనే కరుణ మొదలవుతుంది. బలమైన, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశం కోసం 140 కోట్ల మంది భారతీయుల ఉమ్మడి ఆకాంక్షను వికసిత్ భారత్ ప్రతిబింబిస్తుంది. అందరూ కలసి పురోగతి సాధించాలనే ఆకాంక్షను సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ ప్రతిబింబిస్తుంది. లక్ష్యాన్ని వాస్తవ రూపంలోకి మార్చాలనే సంకల్పంతోనే ధైర్యం వస్తుంది. మానవ వనరులను నిర్మించడం, పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక వసతులను ఆధునీకీకరించడం, అన్నింటి కంటే ముఖ్యంగా పరిపాలనను మెరుగుపరచడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం, వాటిని అమలు చేయడం అవసరం. లక్ష్యం ఏర్పాటు చేసుకోవడం సులభమే. కానీ మార్పు తీసుకురావడం కష్టం. ఈ లక్షణాలన్నింటినీ నిస్వార్థమైన సేవ కలిపి ఉంచుతుంది. వికసిత్ భారత్ అనేది ఓ నాయకుడికో లేదా ఎన్నికలకు సంబంధించినదో కాదు. అది ఈ తరానికి, భవిష్యత్తు తరాలకు చెందినది. సబ్ కా ప్రయాస్ ద్వారా ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడమే కాకుండా.. దాని నిర్మాణంలో భాగం పంచుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. నిస్సందేహంగా ఇది ఆయన సాధించిన విజయాల్లో అతి ముఖ్యమైనది. ఆయన భారత దేశానికి ఓ గమ్యాన్ని నిర్దేశించడంతోనే సరిపెట్టు కోలేదు. ఆ దార్శనికతను విశ్వసించి, దానిని సాధించే దిశగా కృషి చేసేలా భారతీయుల్లో స్ఫూర్తి నింపారు.

-శ్రీ షెరింగ్ తోబ్గే

శంకర్పల్లి ఎంఆర్‌సీలో డీఈఓ ఆకస్మిక తనిఖీ!

- మాయమైన పదేళ్ల రికార్డులు.. నిధుల వివరాలపై ఆరా
- నాకేమీ తెలియదన్న ప్రస్తుత ఎంఈఓ రవీందర్‌రావు
- జన్వాడ హైస్కూల్‌లో 'పీఎం శ్రీ' నిధుల గోల్‌మాల్‌పై విచారణ

శంకర్పల్లి, వెలుతురు అక్టోబర్ 6 :
శంకర్పల్లి మండల వనరుల కేంద్రానికి రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గతంలో పనిచేసిన మండల విద్యాధికారి (ఎంఈఓ) సయ్యద్ అక్బర్ కాలానికి సంబంధించిన నిధుల వివరాలు, రికార్డులను పరిశీలించేందుకు డీఈఓ ప్రయత్నించారు. అయితే, కార్యాలయంలో గత పదేళ్లకు సంబంధించిన ఎలాంటి రికార్డులు లభించకపోవడం తీవ్ర కలకలం రేపింది. రికార్డుల గైర్హాజరీపై ప్రస్తుత ఎంఈఓ రవీందర్‌రావును డీఈఓ ప్రశ్నించగా.. తనకు ఈ విషయాలేవీ తెలియదని, తనకు ఎవరూ రికార్డులు అప్పగించలేదని సమాధానం ఇచ్చారు. పదేళ్ల రికార్డులు మాయమవడంపై డీఈఓ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

పాఠశాలలు, మూల్యాంకన కేంద్రం పరిశీలన

అనంతరం డీఈఓ వెంకటేశ్వర్లు స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అలాగే శంకర్పల్లి మోడల్ స్కూల్‌లో కొనసాగుతున్న బాహ్య మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న విద్యా ప్రక్రియలపై ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

జన్వాడ హైస్కూల్‌లో 'పీఎం శ్రీ' నిధులపై ఎంక్వైరీ

శంకర్పల్లి తనిఖీల అనంతరం డీఈఓ నేరుగా జన్వాడ ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. గతంలో ఎంఈఓగా పనిచేసిన సయ్యద్ అక్బర్ ప్రస్తుతం జన్వాడ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. అక్కడ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 'పీఎం శ్రీ' నిధుల గోల్‌మాల్ వ్యవహారంపై పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో, వాటిపై డీఈఓ వెంకటేశ్వర్లు ప్రత్యేక విచారణ (ఎంక్వైరీ) చేపట్టారు. ఈ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

ఆరుట్లలో హరని లేడీస్ ఎంపోరియం, ఎంబ్రాయిడింగ్ షాప్ ప్రారంభోత్సవం

- బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ యాదగిరి రెడ్డి వెదిరె వెంకటరమణ రెడ్డిని శాలువతో సన్మానించిన షాప్ నిర్వాహకులు పున్నం పూజ రాము

మంచాల వెలుతురు అక్టోబర్ 06:
మంచాల మండలం ఆరుట్ల గ్రా మంలో స్వయం ఉపాధి సొంతంగా వ్యాపారం చేసుకోవాలి అ ని దృఢసంకల్పంతో లేడీస్ ఎంపోరియం ఎంబ్రాయిడింగ్ షాప్ ఏర్పాటు చేసుకున్న నిర్వాహకు లు పున్నం పూజ రాము హరని లేడీస్ ఎంపోరియం ఎంబ్రాయిడింగ్ షాప్‌ను ప్రారంభోత్సవం చేసిన ఎస్ బి ఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ యాదగిరి రెడ్డి ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వెదిరె వెం కటరమణ రెడ్డి మాట్లాడుతూ పున్నం పూజ రాము వ్యాపారపరంగా ఇంకా పైకి ఎదిగి పదిమందికి జీవనోపాధి కల్పించేలా వ్యాపారం చేయాలని కోరుకున్నారు ఈకార్యక్రమం లోగ్రా మపంచా యతీ మాజీ వార్డు సభ్యుడు మహమ్మద్ సద్దాం మహమ్మద్ ఖాజాపాషా మాధగోని మౌనిక పూజ రాము కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో సేవా సంకల్పం అంగన్ మిలాన్ కార్యక్రమం

- మహిళలు చిన్నారుల ఆరోగ్య పోషణ సంక్షేమం కోసం పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు సిబ్బంది సేవలు అభినందనీయం
- మంచాల మండలం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్

మంచాల వెలుతురు అక్టోబర్ 06:
మంచాల మండలం వివిధ గ్రామాల్లో దేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పు రస్కరించుకొని నెలరోజుల సేవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం రోజున మంచాల మండలం లోని ఆ రుట్ల తాళ్ళపల్లి గూడ ఖాగజ్ ఘాట్ గ్రామలలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ సంక ల్పం అంగన్ మిలాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన బిజెపి పార్టీ మండల అ ధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్ వాడీటీచర్లు అంగన్ వాడీ సిబ్బందిని పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా. సన్మానించారు సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నూకంరాజు ముదిరాజ్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు సి బ్బంది మహిళలు చిన్నారులు పేదకుటుంబాల ఆరోగ్యం పోషణ సంక్షేమం కోసం అంకితభావం తో పనిచేస్తున్న వారిసేవలు అభినందనీయం వారిసేవలకు గౌరవం ఇవ్వడం మనందరిబాధ్యత అని అన్నారు వారు చేసే సేవలు చాలాగొప్పవి అని అన్నారు ఈకార్యక్రమంలో తాళ్లపల్లిగూడా గ్రామసర్పంచ్ జోగు శంకరయ్య కాకగాజ్ ఘాట్ గ్రామఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆరుట్ల బిజెపిపార్టీ గ్రామశాఖ కన్వీనర్ కొత్తపల్లి శేఖర్ గౌడ్ వివిధ గ్రామాల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు

ఆరుట్లలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆరుట్ల గ్రామసర్పంచ్ ఉపసర్పంచ్, పాలకవర్గం సభ్యులు

- ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలి అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించాలి
- ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నుకం రాజు ముదిరాజ్ పాలకవర్గం సభ్యులు

మంచాల వెలుతురు అక్టోబర్ 06:
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్నప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శించి ప్రాథ మిక వైద్యశాలలో ఉన్న వివిధ వైద్యశాల గదులను పరిశీలించిన ఆరుట్ల గ్రామసర్పంచ్ మాని పాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ పాలకవర్గం సభ్యులు ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ మాట్లా డుతూ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో విధులు నిర్వహించే డాక్టర్లు నర్సులు సమయానికి రావటం లేదని గ్రామపం చాయతీ పాలకవర్గం దృష్టికి రావడంతో ప్రభుత్వ వైద్యశాలను సందర్శిం చడం జరిగింది అని అన్నారు ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహించే డాక్టర్లు నర్సులు ఆశ వర్కర్లు సమయానికి ప్రజలకు అందుబాటులో ఉండి మంచి వైద్యం సేవలు అందించాలి అని అ న్నారు లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు అన్నిరకాల వైద్యపరీక్షలు చేసేలా ప్రభుత్వం అన్నిరకాల వైద్య పరికరాలు అం దుబాటులో ఉంచాలి అన్నిరకాల వైద్య సేవలు చేయాలి అని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కో రారు ఆరుట్ల ప్రాథమిక వైద్యశాలలో సరైన వైద్య పరికరాలు లేక ఎంతోమంది యువకులు స మయానికి వైద్య మంతక గుండెపోటుతో వివిధ కారణాలతో హఠాత్తుగా మరణిస్తున్నారు ఆరు ట్ల గ్రామం చాలా పెద్ద గ్రామం చుట్టుప్రక్కల చాలా గిరిజనతండాలు చాలా ఉన్నాయి ప్రజలు వై ద్యం కోసం ప్రజలు పెద్దఎత్తున ఆరుట్ల ప్రభుత్వవైద్యశాలకు వైద్యం కోసం వస్తారు కానీ ప్రజలు వచ్చేసమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండక పోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు ఆశ్రయిస్తు న్నారు కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి 24 గంటలు డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మంకు మమత వినోద్ పం ది శేఖర్ అన్నంగళ్ళ జగన్నాథం. లాలగారి మణెమ్మ మంద మాధవి మోహన్ రెడ్డి ఆరుట్ల ప్రాథ మిక వైద్యశాల సిబ్బంది నర్సులు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు

నాణ్యతతో, వేగంగా మున్సిపల్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- శంకరపల్లి మున్సిపాలిటీలో ముమ్మరంగా అభివృద్ధి పనులు
- రూ.11.80 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

శంకరపల్లి, వెలుతురు అక్టోబర్ 6 :
శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 11.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అధికారికంగా ప్రారంభించారు. చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రత్యేక సహకారంతో, మున్సిపల్ నిధులతో ఈ పనులను చేపట్టారు. మున్సిపాలిటీలోని 2వ వార్డులో రూ. 5.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ మురుగు నీటి కాలువ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) మరియు సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు పనులకు, అలాగే 4వ వార్డు బుల్కాపురంలో రూ. 6.30 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న భూగర్భ మురుగు నీటి కాలువ పనులకు చైర్మన్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, చేవెళ్ల ఎమ్మెల్యే యాదన్న గారి సహకారంతో శంకరపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. వార్డుల్లోని ప్రజల మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు సంధ్యారాణి అశోక్, లలిత మోహనరెడ్డి, మున్సిపల్ డీఈ జగదీష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రముఖులు మరియు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కైసర్‌నగర్‌లో 480 ఫ్లాట్లతో 4 ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) అక్టోబర్ 06:
పేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ టవర్స్" నిర్మాణానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్ లో ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంత్రులకు స్వాగతం పలికారు. కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 4 ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చేలా కైసర్ నగర్‌లో 480 పేద కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకర మని అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రులు లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడు తున్న ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. కైసర్ నగర్‌లో నిర్మించనున్న 4 టవర్స్ ద్వారా 480 కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వీణ గౌతమ్ , జిల్లా కలెక్టర్ మనోచౌదరి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు అజయ్ , చరణ్ కౌశిక్ , గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నెం రాజు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు, SC, ST, NSUI, INTUC నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షించారు.

ఉచిత బస్సు ప్రయాణం తీరును పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- బొంగ్లూర్ ఓఆర్ఆర్ నుంచి ఇంజాపూర్ దాకా ప్రయాణం చేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం వెలుతురు అక్టోబర్ 06:
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బొంగులూరు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు మహిళా ప్రయాణికులతో మాట్లాడి ఉచిత బస్సుప్రయాణం అమలు తీరును తెలుసుకున్నారు రంగారెడ్డి కలెక్టరేట్‌కు ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన తిరిగి వెళ్లే క్రమంలో బొంగ్లూర్ ఓఆర్ఆర్ వద్ద కాసేపు ఆగారు ఇదేసమయంలో ఇబ్రహీంపట్నం నుంచి హైద రాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆపిన ఆయన బస్కెక్కికండక్టర్ వద్ద టికెట్ తీసుకున్నారుసీట్లో కూర్చొని ప్రయాణించిన ఎమ్మెల్యే బస్సులో వెళ్తున్న విద్యార్థినులు మహిళలతో మాట్లాడారు ఉ చిత టికెట్ ప్రయాణంఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు కళాశాల నుంచి తిరిగి వెళు

తున్నపలు వురు విద్యార్థినులు ఎమ్మెల్యేకు ఉచిత బస్సుప్రయాణం ద్వారా చేకూరుతున్న ప్రయో జనాల ను వివరించారు గతంలో కళాశాల బస్సులో వెళితే తమకు యాభై వేలదాకా చెల్లించేవారమ ని ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీలోనే ప్రయాణం చేస్తున్నట్లు చెప్పారుపుట్టింటి నుంచి వస్తున్న ఓ మహిళ రూపాయి చెల్లించకుండా తన అమ్మానాన్నల వద్దకు వెళ్లి వస్తున్నట్లు వివరించారుఇలా మరి కొందరు ప్రయాణికులు సైతం ఉచిత ప్రయాణంతో కలుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే తో పంచుకుని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు డ్రైవర్ కండక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే ప రిస్థితిని ఆరాతీశారు సిబ్బంది తనదృష్టికి తీసుకువచ్చిన పలుసమస్యలను పరిశీలిస్తామని చె ప్పారు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మిపథకం ద్వారా రాష్ట్రంలో రోజూ దాదాపు నలభై లక్షల మంది ఉచిత ప్రయాణం చేస్తుంటే ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోనే లక్ష మందికి పైగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నట్లు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఈవీలు తీసుకువస్తున్నట్లు చెప్పారు అలాగే కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీని నాశ నం చేస్తే యూనియన్ల పునరుద్ధరణ గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు

ఉచిత రేషన్ బియ్యం పథకంలో ప్రధాని మోదీ ఫోటోను మరుగున పరచడంపై బిజేపి నేత బొక్కా బాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం

ఉప్పరపల్లి, రాజేంద్రనగర్ వెలుతురు అక్టోబర్ 06:
ఉప్పరపల్లిలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రమేయాన్ని, గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్రాన్ని పూర్తిగా విస్మరించడంపై భారతీయ జనతా పార్టీ (బిజేపి) నేత బొక్కా బాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా బొక్కా బాల్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా సుమారు 80 కోట్ల మందికి పైగా పేద ప్రజలకు బియ్యం ఉచితంగా అందజేస్తున్న ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చాలనే గొప్ప సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం మెజారిటీ వాటా నిధులను అందిస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేసిన రేషన్ కార్డులపై కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలను మాత్రమే ముద్రించడం అత్యంత విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కనీసం గుర్తించకుండా, కార్డులపై ప్రధాని మోదీ గారి ఫోటో లేదా పేరు కూడా లేకుండా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పేదల సంక్షేమం కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం సరికాదని, ఈ చర్యను బిజేపి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు బొక్కా బాల్‌రెడ్డి, ఉప్పరపల్లి రేషన్ డీలర్ నరసింహ, ఎర్రబోడ రేషన్ డీలర్ తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, భూపాల్, మనోజ్ తో పాటు లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ ప్రత్యేక డ్రైవ్

మేడ్చల్ జిల్లా వెలుతురు అక్టోబర్ 06:
మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా: తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం (TNGOs) కలెక్టరేట్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (IDOC)లో సభ్యత్వ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు కార్తిక్, కార్యదర్శి అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులను కలిసి సంఘం సభ్యత్వం ప్రాధాన్యతను వివరించారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం స్వీకరించి సంఘానికి మరింత బలం చేకూర్చాలని వారు పిలుపునిచ్చారు.

ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వెలుతురు అక్టోబర్ 06:
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. సాధారణ పరిశీలన కార్యక్రమంలో భాగంగా గోడౌన్ లో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు (BU), కంట్రోల్ యూనిట్లు (CU), వీవీప్యాట్ (ఎవూూ) యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని నిబంధనల ప్రకారం భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల సామగ్రి నిల్వ, నిర్వహణలో నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.గోడౌన్ పరిసరాల్లో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సీసీటీవీ నిఘా, పోలీసు బందోబస్తు తదితర భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంల భద్రత, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జి రాములు, ఎన్నికల విభాగం అధికారులు రవీంద్ర గుప్తా, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మునుగోడు,అక్టోబర్ 6 (వెలుతురు): మండల పరిధిలోని రతిపల్లి గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జిట్టగొని సైదమ్మ సైదులు యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకుల పంపిణీలో మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టగొని అరుంధతి మల్లేష్, వార్డు సభ్యులు రాసమల్ల వెంకన్న, జిట్టగొని అంజమ్మ, బోలుగూరి ఉపేందర్, గ్రామ పరిపాలన అధికారి సాగర్ల లింగయ్య,పంచాయతీ కార్యదర్శి వెంకన్న, రేషన్ డీలర్ బొమ్మగోని రామచంద్రం,ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సేవలు

మునుగోడు, అక్టోబర్ 6 (వెలుతురు): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ జక్కల రేవతి మహేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జక్కలవారి గూడెంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ స్వయంగా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రేవతి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి బొల్లెద్దు లింగస్వామి, పంచాయతీ కార్యదర్శి పి. సునీత,జక్కల ముత్యాలు, పాలకవర్గ సభ్యులు జక్కల శంకర్,జక్కల కృష్ణ, రేషన్ డీలర్ కొమ్ము సైదులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

నలుగురు బర్రెల దొంగల అరెస్టు

చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 06: చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 06-10-2026 ఉదయం రెడ్డిబావి శ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి తనిఖీ చేశారు. పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు కలిసి పలు చోట్ల బర్రెల దొంగతనాలకు పాల్పడినట్లు స్వచ్ఛందంగా నేరం ఒప్పుకున్నారని పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... అడ్డాడి రాఘవేంద్రరావు, దాసరి యాదయ్య, అడ్డాడ శ్రీనివాసరావు, చాపల సైదులు కలిసి 08-08-2026న చౌటుప్పల్ రామ్‌నగర్ కాలనీలో 2 బర్రెలు, 3 దూడలను దొంగిలించి, వాటిలో ఒక బర్రె, మూడు దూడలను విక్రయించినట్లు తెలిపారు. అలాగే 11-09-2026న కాటమయ్య కాలనీలో మరో బర్రెను దొంగిలించి కోదాడలో విక్రయించినట్లు వెల్లడించారు. తాజాగా 04-10-2026న లింగారెడ్డిగూడెం శివారులోని బర్రెల షెడ్డుకు తాళం పగులగొట్టి ఒక బర్రెను దొంగిలించి, చౌటుప్పల్ శివారులోని అటవీ ప్రాంతంలో దాచిపెట్టి, 06-10-2026న కోదాడ సంతకు తరలిస్తుండగా పోలీసులకు పట్టు పడ్డారు .నిందితుల వద్ద నుండి ఒక బర్రె, ట్రా 08 ఖూ 3407 ఆటో, మొబైల్ ఫోన్లు మరియు రూ.80,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నేర ఒప్పుకోలు ఆధారంగా గతంలో విక్రయించిన బర్రెలను కూడా రికవరీ చేసి, నిందితులని రిమాండ్ కి తరలించినారు.

చౌటుప్పల్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి:
అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా పశువుల కదలికలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ కోరారు . ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం వాహన తనిఖీలు, నిఘా కొనసాగిస్తున్నట్టు చెప్పారు .

మోత్కూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- పత్తి క్వింటాలుకు రూ 450లు బోనస్ ప్రకటించాలి-సిపిఎం

మోత్కూర్, అక్టోబర్ 6,వెలుతురు న్యూస్ : ఎల్ ని నో ప్రభావంతో వరి పత్తిపంటలు దిగుబడి భారీగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, మోత్కూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మోత్కూర్ మండలం రాగిభావి గ్రామంలో ఎండిపోతున్న పత్తి పంటలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగునీటి కల్పనలో పాలకుల వైఫల్యంతో, రైతులు వర్షబావంపై అదారపడి సాగుచేస్తున్నారని, ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు కురువక పోవడంతో పత్తిపంటకు బాగా నష్టం జరిగిందని, ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ 450 లు బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తుందని దీనితో రవాణా ఖర్చులు పెరిగి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రోజువారి నిల్వల అదారంగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని, గతంలో మాదిరిగా సిసిఐ ప్రతి ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చెయ్యాలని, ఎకరాకు 7 క్వింటాల కొనుగోలు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన మ్యాపింగ్ జియోట్యాకింగ్ విధానాన్ని అమలుచేసి, జిల్లాల వారిగా కాకుండా రైతులకు సమీపంలోని సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించే విధానాన్ని రూపొందించాలని కోరారు. పత్తి రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకొని రైతులకు నష్టం కలుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, నాయకులు ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండగడపలో అగ్ని ప్రమాదం

మోత్కూర్, అక్టోబర్ 6, వెలుతురు న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో మంగళవారం ఓ ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి యజమానురాలు అన్నం దాసు లక్ష్మి మంగళవారం ఉదయం దేవునికి దీపం వెలిగించి, ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. ఆమె వెళ్లిన కొద్ది సేపటికే ఇంట్లో మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లోని బట్టలు, గృహోపకరణాలు, బీరువాలోని విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. బీరువాలో ఉంచిన రూ. 5 వేల నగదుతో పాటు భూమికి సంబంధించిన పట్టా పాస్‌బుక్, ప్లాట్లకు సంబంధించిన కీలక పత్రాలు సైతం మంటల్లో కాలిపోయినట్లు బాధితురాలు లక్ష్మి తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది సుమారు గంటపాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆరా తీస్తున్నారు. అగ్నిమాపక శాఖ ఎస్ఎఫ్ఓ ఆర్. బీముడు, జై వెంకట్‌రెడ్డి, బి. అమరేందర్, డి. నరేష్, జె. అంజయ్య తదితరులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇల్లు ఇంట్లో వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో ప్రభుత్వం బాధితురాలికి సహాయ సహకారాలు అందించి, ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి ఆత్మీయ సన్మానం

మోత్కూరు, అక్టోబర్ 6, వెలుతురు న్యూస్ : మోత్కూరు మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన బసాని రాములుకి దత్తప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఉద్యోగరీత్యా రెండేళ్ల క్రితం వచ్చి ఉపాధ్యాయుడుగా దత్తప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా రెండేళ్లుగా పనిచేస్తున్న రాములు పనితీరును గుర్తించి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ విద్యాబోధనలో విద్యార్థులకు చక్కటి భోధన అందించాలని కోరారు. ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి, మాజీ ఎంపిటీసీ ఆకవరం లక్ష్మణాచారి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె సాజిద్ పాషా, వార్డు సభ్యులు బోనగిరి సంతోష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెప్పాల రాయప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకులు నారమళ్ల రవి, ఏలుగు లింగస్వామి,గనగాని యాదగిరి, నోముల ప్రశాంత్, సతీష్ , వీరయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సభ్యత్వ ప్రత్యేక డ్రైవ్

కలెక్టరేట్ యూనిట్ నేతృత్వంలో కార్యక్రమం

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 06(వెలుతురు): తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం కలెక్టరేట్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ ఆవరణలో ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, కార్యదర్శి అక్షయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ డ్రైవ్‌లో సంఘం నాయకులు ఉమా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను నేరుగా కలసి, సంఘంలో సభ్యత్వం పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రాముఖ్యతను వివరించారు.

ఉద్యోగుల సంక్షేమానికే ప్రాధాన్యం

ఉద్యోగ వర్గాల సంక్షేమం, బాధ్యతల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికై టీఎన్జీవోస్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకుని సంఘానికి అదనపు బలాన్ని చేకూర్చాలని వారు పిలుపునిచ్చారు.

ఘనంగా మబ్బు మహేష్ జన్మదిన వేడుకలు

మోత్కూర్, అక్టోబర్ 6,వెలుతురు న్యూస్ : స్థానిక మోత్కూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ బాబు మహేష్ జన్మదిన వేడుకలు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు మహంకాళి భిక్షు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేకు కట్ చేసిన భిక్షు మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు తీర్చిదిద్దుటకు, తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఫౌండేషన్ ద్వారా చేయూతని అందిస్తూ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అందరికీ తన వంతు సహాయ సహకారం అందిస్తున్నటువంటి దళిత ముద్దుబిడ్డ మహేష్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూరల ఉదయ్, నందు, మత్స్యగిరి,నరేష్, రాజు విద్యార్థినీ విద్యార్థులు యాకన్న తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06 తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ ఎన్నికల కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఈసీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తూ దేశంలో దాదాపు 14 కోట్ల ఓట్లను ఎలాంటి అభ్యంతరాలు లేకుండా తొలగించారని ఆరోపించారు. ఈసీ అక్రమ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

ఐలన్న మావాడే..!! కాదు కాదు ఐలన్న మద్దతు మాకే..?

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మద్దతు కోసం గుట్ట ఆర్టీసీ డిపోలో పోటీపడుతున్న మూడు యూనియన్ల నేతలు
- డిపో ఆవరణలో పోటాపోటీగా ఫ్లెక్సీల ఏర్పాటు
- మూడు యూనియన్ల ఫ్లెక్సీలలో ప్రభుత్వ విప్ బీర్ల ఫోటోలు..!!
- అసలు బీర్ల మద్దతు ఎవరికో?... అంటూ చర్చ..
- గుట్ట ఆర్టీసీ డిపోలో రాజుకున్న యూనియన్ ఎన్నికల వేడి ..

యాదగిరిగుట్ట , అక్టోబర్ 6 వెలుతురు

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో గుర్తింపు పొందిన యూనియన్ కోసం ఎన్నికల వేడి రాజుకుంది. ఆర్టీసీలో గుర్తింపు పొందిన యూనియన్ కోసం ఎన్నికలు జరుగుతున్నాయి. ఈనెల 9వ తేదీన పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. రాత్రి పొద్దు పోయే వరకు యూనియన్ల గెలుపు ఓటముల ఫలితాలు వెలువడే అవకాశాలు ఉన్నాయి . ఇందుకుగాను యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో యూనియన్ల మధ్య రసవత్తరంగా ఎన్నికల పోరుకు తెర లేచింది. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మద్దతు కోసం మూడు ఆర్టీసీ యూనియన్లు పోటాపోటీగా పట్టు పడుతున్నాయి. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మద్దతు మాకంటే ... కాదు కాదు ..మాకే అంటూ జుట్లు జుట్లు పట్టుకున్నంత పనిచేస్తున్నాయి యూనియన్లు . బీర్ల మద్దతు తమకే ఉందంటే... కాదు కాదు మాకే ఉందంటూ మరో యూనియన్.. మీకు కాదు ఐలయ్య మావెంటే ఉన్నారంటూ మరో యూనియన్... ఇలా పోటాపోటీగా మూడు యూనియన్లు గట్టిగా ప్రచారం చేసుకుంటున్నాయి . దీనికి తోడు ఏకంగా మూడు యూనియన్ల ఫ్లెక్సీలలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫోటోను ప్రధానంగా ప్రచురించి డిపో ప్రధాన ద్వారం ముందు భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో ఇటు ఆర్టీసీ కార్మికుల్లో, అటు స్థానికుల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది . అసలు బీర్ల ఐలయ్య మద్దతు ఏ యూనియన్ కు ఉంది ..అంటూ స్థానికంగా చర్చించుకుంటున్నారు.

నాలుగు యూనియన్ల మధ్య పోటా పోటీగా :

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో నాలుగు యూనియన్ల మధ్య హోరాహోరీగా పోరు నడుస్తోంది. ఐ ఎన్ టి యు సి మద్దతుతో అశ్వత్థామ రెడ్డి నాయకత్వంలో టి డబ్ల్యూ యు , ఎస్ డబ్ల్యూ ఎఫ్ పోటీ చేస్తుండగా , మరోవైపున థామస్ రెడ్డి నాయకత్వంలో ఈ యు , టీ ఎం యు పోటీ చేస్తుంది . వీటితోపాటు టీజేఎంయు, బి ఎం ఎస్ యూనియన్లు బరిలో నిలిచాయి.

ప్రభుత్వ విప్ పద్దతు మాకంటే.. మాకే అంటూ...

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో పోటీ చేస్తున్న నాలుగు యూనియన్లలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మద్దతు తమకంటే.. తమకే ఉందంటూ ...మూడు యూనియన్లు గట్టిగా ప్రచారం చేసుకుంటున్నాయి. ఐ ఎన్ టి యు సి మద్దతుతో పోటీ చేస్తున్న టి డబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్లు స్థానిక ఎమ్మెల్యే మద్దతు తమకే ఉందంటూ ప్రకటించాయి. కాగా మరోవైపున ఈ యు, టీ ఎం యు కూడా ప్రభుత్వ విప్ బీర్ల తమకే మద్దతు తెలుపుతున్నారంటూ ప్రకటించారు. టీజేఎంయు కూడా స్థానిక ఎమ్మెల్యే బీర్ల తమకే మద్దతు ఇచ్చారంటూ ప్రకటించుకుంటున్నారు. ఈ మేరకు ఆ మూడు యూనియన్లు తమ తమ ఫ్లెక్సీలలో ప్రభుత్వ విప్ బీర్ల ఫోటోలు వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారు. ఆర్టీసీ డిపో ప్రధాన ద్వారం వద్ద ఈ మూడు యూనియన్లు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఫోటోలతో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశాయి . ఈ మూడు ఫ్లెక్సీలు అటు ఆర్టీసీ కార్మికులను , ఇటు స్థానికులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

అసలు ప్రభుత్వ విప్ మద్దతు ఎవరికో..??

మూడు యూనియన్ల లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మద్దతు తమకంటే తమకే ఉందంటూ మూడు యూనియన్లు పోటాపోటీగా ప్రచారం చేసుకుంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో స్థానికంగా ఆసక్తికరమైన రాజకీయ చర్చ జరుగుతుంది. అటు ఆర్టీసీ కార్మికుల్లో , ఇటు స్థానిక రాజకీయ వర్గాల్లో బీర్ల ఐలయ్య మద్దతు ఎవరికి ఉండబోతోంది ? అంటూ చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ విప్ ఏ యూనియన్ కు మద్దతు ఇచ్చే అవకాశం ఉంది ? ఒకవేళ మద్దతు ఇస్తే బహిరంగంగా ఇస్తారా ? లేక అంతర్గతంగా వారికి సపోర్టు చేస్తారా ? అనే అంశంపై చర్చ జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో నాలుగు యూనియన్ల మధ్య రసవత్తరమైన పోరు జరుగుతుండగా ప్రభుత్వ విప్ బీర్ల మద్దతు తమకంటే తమకే ఉందంటూ మూడు యూనియన్లు పోటీ పడటం ఉత్కంఠతను రేకెత్తిస్తోంది.

టి డబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ సమావేశానికి రాకుండా బీర్లను అడ్డుకున్నారా ..??

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో మంగళవారం టి డబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రచార కార్యక్రమం మంగళవారం పెద్ద ఎత్తున కొనసాగింది ఈ కార్యక్రమానికి టి డబ్ల్యూ యు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామ రెడ్డి హాజరయ్యారు. మరోవైపున ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నేతలు వివిఎస్ రావు మల్లికార్జున్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. అయితే ఈ ప్రచార కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరవుతారని ఉదయం నుంచి టి డబ్ల్యూ యు, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ చివరి క్షణం లో ప్రభుత్వ విప్ బీర్ల ఆర్టీసీ డిపో పర్యటన రద్దయింది . ఆయన రాకుండా మిగిలిన యూనియన్ నేతలు లోలోపల లాబీయింగ్ చేసి అడ్డుకున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తాయి. దీంతో గుట్ట ఆర్టీసీ డిపోలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తమ విజయాన్ని ఎవరు ఆపలేరని టీ డబ్ల్యూ యు డిపో సెక్రటరీ గున్న ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

అసలు బీర్ల మనసులో ఏముంది.. ??

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో మూడు యూనియన్లు ప్రభుత్వ విప్ బీర్ల మద్దతు తమకంటే ..తమకే ఉందంటూ ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో అసలు బీర్ల మనసులో ఏముంది ?.. అనే చర్చ కూడా కొనసాగుతుంది. ఆయన ఏ యూనియన్ కు మద్దతు ఇస్తున్నారు ? ఏ యూనియన్ కు అనుకూలంగా ఉన్నారు ? అనే చర్చ రాజకీయ వర్గాల్లో తీవ్రంగా కొనసాగుతోంది . ఈనెల 9వ తేదీన పోలింగ్ జరగనుండగా మరో రెండు రోజులు భారీ ఎత్తున యూనియన్ల మధ్య ప్రచార పోరు కొనసాగనుంది . ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఏ యూనియన్ కు మద్దతుగా నిలుస్తారు ? ఈ రెండు రోజుల్లో ఏ యూనియన్ కు అయినా బహిరంగంగా మద్దతుగా వచ్చి ప్రసంగిస్తారా ? అనే అంశం ఉత్కంఠ భరితంగా మారింది. అదే జరిగితే బీర్ల ఫోటోలు ఫ్లెక్సీలలో ముద్రించుకొని ఆయన మద్దతు తమకే ఉందని ప్రకటించిన మిగిలిన యూనియన్ల వైఖరి ఏ విధంగా ఉండబోతుంది ? అనేది ఆసక్తిగా మారింది.

పుట్ట హనుమంత్
(సీనియర్ జర్నలిస్ట్)

జహీరాబాద్ మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం...

జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 06:
మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు సబ్బులు, నూనెలు,

చెప్పులు, యూనిఫామ్‌లు అందించాలని, ఏడాదికి 15 క్యాజువల్ సెలవులు, 8 పండగ సెలవులు, వారానికి ఒక వీక్లీ ఆఫ్ అమలు చేయాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు 2026 జూన్ 12న విడుదలైన జీఓ ఆర్‌టీ నంబర్ 181ను రద్దు చేసి, గతంలో అమలైన వేతనాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. 2026 ఆగస్టు 17న సీడీఎంఏ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం సెలవులు, వీక్లీ ఆఫ్ అమలు చేయాలని, లేనిపక్షంలో సీడీఎంఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వెంకటరాజం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కే. నర్సింలు, ఎం. నర్సింలు, శేఖర్, రమేష్, అజయ్, నరేష్, చరణ్, గణేష్, కుమార్, రియాజ్, స్వరాజ్, ముజీబ్, గౌస్, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

పిఆర్సీ ప్రకటించి వెంటనే అమలు చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

తూప్రాన్ వెలుతురు అక్టోబర్ 6:
తూప్రాన్ మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలని,జూూ ను రద్దు చేసి ౧ూూ అమలు చేయాలని ,+ూ 25 ను సవరించాలని, జీఓ 190 ని పూర్తిగా అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి జాల సిద్దు, రాష్ట్ర కార్యవర్గ

సభ్యులు చల్లా లక్ష్మణ్, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రేఖా సుజాత, అర్చన ,తూప్రాన్ మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా బాధ్యులు రాజు, మార్గం రాజు, తిరుణ గారి నర్సింలు, వాసు, రాములు ,నరేందర్, శివంపేట్ మండల ప్రధాన కార్యదర్శి జెట్టి మల్లేశం, చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అలుగునూర్-2 అంగన్వాడి కేంద్రంలో ఘనంగా 'అంగన్ మిలన్ సేవ' - 'అంగన్వాడి ఉత్సవ్'

కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 06:
దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున అలుగునూర్-2 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన 'అంగన్ మిలన్ సేవ' - 'అంగన్వాడి ఉత్సవ్' కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల సమగ్ర అభివృద్ధికి, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో కేంద్రం అమలు చేస్తున్న పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. చిన్నారుల సంరక్షణలో, అంకితభావంతో సేవలు అందిస్తున్న స్థానిక అంగన్వాడి టీచర్ లతను ఈ వేదికగా ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల నిబంధనలపై కలెక్టరేట్‌లో సమీక్ష

అధికారులకు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశాలు

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 06 (వెలుతురు)
: జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్, తనిఖీలు మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఫైర్ సేఫ్టీ ఎన్‌ఓసీ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తనిఖీ నిర్వహించిన ఆధారాలు, వివరాలతో నివేదికలను పక్కాగా డాక్యుమెంట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపే ఆస్పత్రుల్లో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు అవసరమైతే రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు.

తప్పుడు ప్రకటనలు ఇస్తే కఠిన చర్యలు

వైద్య కేంద్రాల్లో ప్రిస్క్రిప్షన్ నిబంధనలు, ఓటీసీ మందుల విక్రయాలు ఔషధ నియంత్రణ చట్టాలకు అనుగుణంగా జరగాలని, రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు స్పష్టంగా

కనిపించేలా రిజిస్ట్రేషన్ వివరాలు, సేవలు, ధరల డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే తప్పుడు ప్రకటనలు, హామీలు ఇస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలీస్ శాఖ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అత్యవసర సమయాల్లో 112 ఎమర్జెన్సీ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణ చర్యలతో పాటు నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుని, తదుపరి సమావేశానికి 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ఆనంద్, ఏసీపీలు ఎస్. చక్రపాణి, శ్రీకృష్ణ ప్రసాద్, ఐఎంఏ ప్రతినిధి శ్రీవెంకటేశ్వరరావు, డిప్యూటీ డెమో వసంతకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో ఘనంగా 'అంగన్ మిలన్ సేవ' - 'అంగన్వాడి ఉత్సవ్'

తిమ్మాపూర్, వెలుతురు అక్టోబర్ 06:
భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ పార్టీ పిలుపు మేరకు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా 'అంగన్ మిలన్ సేవ' - 'అంగన్వాడి ఉత్సవ్' కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, అంగన్వాడి టీచర్లు, ఆయాలను సన్మానించి, చిన్నారులకు , మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అంగన్వాడిల అభివృద్ధి కోసం , చిన్నారుల సంక్షేమం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బిజెపి నాయకులు ఆయా ప్రాంతాలలో వివరించి మాట్లాడారు..

రామకృష్ణ కాలనీలో...

గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో టీచర్లు గంగు సునీత, ఫరీదా, ఆయాలు రొడ్డ కనకవ్వ, మునిగంటి కనకలక్ష్మిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి అంగన్వాడి టీచర్లు, ఆయాలకు చీరలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్, వేల్పుల ఓదయ్య, శాబోలు గణేష్, స్థానిక హెచ్ఎంలు మహేష్, సత్యనారాయణ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మక్త పల్లిలో...

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మక్తపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు వరలక్ష్మి , నాయకులు చింతం లక్ష్మణ్ , ప్రదీప్ రెడ్డి లుసందర్శించి, టీచర్ నిర్మల ను సన్మానించి వారి సేవలను అభినందించారు.

రామ హనుమాన్ నగర్లో

తిమ్మాపూర్ మండలం రామ హనుమాన్ నగర్ అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక బీజేపీ శ్రేణులు సందర్శించి , చిన్నారులకు అందిస్తున్న పోషకాహార వివరాలు తెలుసుకున్నారు. టీచర్ నందికొండ హైమావతిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పిస్క సౌజన్య, ఉప సర్పంచ్ అందే శేఖర్, వార్డు సభ్యులు ఉప్పులేటి ప్రవీణ్ తదితరులు పాల్గొని పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

గొల్లపల్లిలో....

గొల్లపల్లి అంగన్వాడి కేంద్రాన్ని ప్రోగ్రాంలో భాగంగా బిజెపి శ్రేణులు క్షేత్ర స్థాయిలో సందర్శించారు. అంగన్వాడి టీచర్లు పాశం సరోజన, ఆయా కర్ణ రాజేశ్వరిలను సేవలకు గాను చిరు సత్కారం చేశారు. పిల్లలకు ఆటవస్తువులు సమకూర్చాలని టీచర్ లు బిజెపి నాయకులను కోరగా వారి కోరిక మేరకు త్వరలో ఆటవస్తువులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు బండి స్వామి, మాజీ వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు మంచికట్ల శ్రుతేష్, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో....

తిమ్మాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని బిజెపి నాయకులు రామిడి మహేందర్ రెడ్డి, జక్కోజు అనిల్ లు సందర్శించారు. అంగన్వాడీ టీచర్ ను ఈ సందర్భంగా సన్మానించి , చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు.

అలుగునూర్-2 లో

అలుగునూర్-2 కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల సమగ్ర అభివృద్ధికి, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అంగన్వాడి టీచర్ లతను సన్మానించి, చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు చిందం అంజి, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షులు

జిలుకర రవికుమార్

బషీర్ బాగ్ : అక్టోబర్ 06 (వెలుతురు)
హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. ఇటీవల ఆదిలాబాద్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రుల్లో రోగులు, వారి బంధువులు, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది నిరంతరం ఉంటారని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా చర్యలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో డీఎంహెచ్‌వోలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయాలి అని జిలకర రవికుమార్ కోరారు. ఆసుపత్రుల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ అలారం వ్యవస్థ, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, విద్యుత్ భద్రత, అగ్నిమాపక శాఖ అనుమతులు తదితర అంశాలను పరిశీలించాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆసుపత్రులను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించకుండా, ముందుగానే ఆసుపత్రుల్లో భద్రతా లోపాలను గుర్తించి సరిదిద్దేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రోగుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ సేఫ్టీ అధికారులు సమన్వయంతో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలుకర రవికుమార్ కోరారు.

నేడు జహీరాబాద్‌లో జర్నలిస్టుల పోస్ట్‌కార్డ్ ర్యాలీ

జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 06:
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ-ఎ 143) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం పోస్ట్‌కార్డ్ ఉద్యమం నిర్వహించనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జహీరాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం నుంచి పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రాహుల్ గాంధీ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06

దేశంలో ఓట్ల తొలగింపు, సర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై ప్రశ్నిస్తే ఒక లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విధానాలకు గొడ్డలిపెట్టు లాంటిదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయమై ఆయన మంగళవారం నాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య యుతంగా, శాంతి యుతంగా ఈసి ముందు దీక్ష చేసేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం చాలా దారుణం అని అన్నారు. ఇండియా కూటమి నాయకులు దేశంలో ఒక అతిపెద్ద సమస్యపై పోరాటం చేస్తుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇలా అడ్డుకోవడం నియంత పాలనకు పరాకాష్ట అన్నారు. దేశంలోని ఇండియా కూటమి ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పాంటీ కాంగ్రెస్ అగ్రనేతలు పాల్గొన్న అంశంలో కేంద్రం ప్రవర్తించిన తీరు చాలా దుర్మార్గమని ఇది ప్రతి ప్రజాస్వామ్య వాది ఖండించాలని అన్నారు. దేశంలో అడ్డగోలుగా ఓట్ల చోరీ చేసి అక్రమంగా అధికారంలోకి వస్తున్న బీజేపీ ఇలా ఇండియా కూటమి నేతలను అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి: మంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్, వెలుతురు అక్టోబర్ 6:
డ్రగ్స్ రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా 'నషా ముక్త్ భారత్' ఉద్యమంలో భాగస్వాములు కావాలని శక్తి , గనుల శాఖ మంత్రి మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల ముఠాలు ప్రలోభాలకు గురిచేస్తున్న నేపథ్యంలో యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెదక్ జిల్లా కేంద్రంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ×ఃూజ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడారు. గతంలో కేంద్ర మంత్రిగా, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా విశేష సేవలందించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా.. హిమాచల్‌ప్రదేశ్‌లో మత్తు పదార్థాల నిర్మూలనకు విశేషకృషి చేశారని మంత్రి వివేక్ తెలిపారు. రాష్ట్రంలోనూ గవర్నర్ చొరవతో 'నషా ముక్త్ భారత్' ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుండటం అభినందనీయమన్నారు. "డ్రగ్స్ ఇచ్చేది కేవలం క్షణికానందం మాత్రమే. కానీ వాటి వల్ల జీవితాంతం తీవ్ర నష్టాలు, ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒక వ్యక్తి మత్తు పదార్థాల బారిన పడితే అతని వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు.. మొత్తం కుటుంబం, సమాజం ప్రభావితమవుతుంది" అని మంత్రి అన్నారు. యువతకు ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలని యువత, విద్యార్థులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి

రోహిత్ రావు, గవర్నర్ సెక్రటరీ దాన కిషోర్, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, పలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

- అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణం
- ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజుల వసూళ్లపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలి
- రీజినల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 06:
ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇష్టారాజ్యంగా వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, అందుకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తున్న కొన్ని విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలాలు, భద్రతా ప్రమాణాలు తదితర మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని విద్యా సంస్థలను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు

చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లను నియంత్రించేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై రీజినల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి గారిని కలిసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ వినతిపత్రం సమర్పించి, అక్రమ ఫీజుల వసూళ్లు, అనుమతులు లేని పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతుల లోపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోచుకునే విధానానికి అడ్డుకట్ట వేయాలని, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

తానిపర్తి చికితారావుకు ఎయిర్ పోర్ట్‌లో గ్రాండ్ వెల్ కమ్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06 : మన తెలంగాణ ముద్దు బిడ్డ, ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితా ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించడం ఎంతో గర్వ కారణమని ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో మరో సారి చాటడం అభినందనలు తెలిపారు. ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలు సాధించడం ద్వారా చికితారావు ప్రపంచ క్రీడా చరిత్రలో తెలంగాణ క్రీడా ప్రతిభకు మరోసారి చాటిందన్నారు. ఆసియా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, చికితారావు ప్రతిభ మన దేశానికే గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులోనూ మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఉస్మానియా వర్సిటీకి రూ.1,000 కోట్లు ఎక్కడ..?

- నిధుల విడుదల, వినియోగంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06
ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి ప్రకటించిన రూ. 1,000 కోట్ల నిధుల విడుదల, వినియోగం, పనుల పురోగతిపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా ఉద్యోగాలు, నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం యువతకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ. 1,000 కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, 2025 డిసెంబర్‌లో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వమే వెల్లడించిందని తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎంత నిధులు విడుదలయ్యాయి, ఏ పనులకు ఎంత ఖర్చు చేశారు, పనుల పురోగతి ఎంతవరకు ఉందో విద్యార్థులకు, విశ్వవిద్యాలయ వర్గాలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రబిందువుగా నిలిచిందని, అలాంటి చారిత్రక విశ్వవిద్యాలయానికి ఇచ్చిన రూ. 1,000 కోట్ల హామీ ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. విద్యార్థులకు నిధులపై స్పష్టత లేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలపై భరోసా లేదని, నిరుద్యోగ భృతిపై సమాధానం లేదని విమర్శించారు.

యువతకు ఉద్యోగాల ప్రణాళికపై స్పష్టత ఇవ్వాలి

ఉస్మానియా యూనివర్సిటీకి ప్రకటించిన రూ. 1,000 కోట్ల నిధుల విడుదల, వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, రూ. 4,000 నిరుద్యోగ భృతిని అమలు చేయాలని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాల ప్రణాళికపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు కొనసాగిస్తామని బీఆర్ఎస్వీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగం అవినాష్, శరత్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీడీ అనిల్, కోట్ల మహిపాల్, అవాలా హరిబాబు, నాగారం ప్రశాంత్, మిథున్ ప్రసాద్, అవినాష్, నాగేందర్‌రావు, శ్రీను నాయక్, నిఖిల్ పటేల్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలి

- బస్తీ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి
- ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి
- నాను కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే, స్క్రీనింగ్, ఫాలో అప్ ప్రతిరోజు చేయాలి
- హెచ్‌పీవీవ్యాక్సిన్ ను అర్హులైన బాలికలకు గుర్తించి, ఇప్పించండి.
- మీ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయండి.
- దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అవసరమైన అన్ని రకాల మందులు అందించాలి.
- సీజనల్గా వచ్చే వ్యాధులు వ్యాపించకుండా నియంత్రించాలి.
- ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నవి
- డా. పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హైదరాబాద్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 06:
మంగళవారం రోజున కింగ్కోటి క్లస్టర్ పరిధిలోని ఆర్ఈపీటీసీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, లాబొరేటరీ కేంద్రాన్ని, వివిధ రికార్డులు మరియు పరిశుభ్రత

పరిస్థితులను పరిశీలించారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన ఆరోగ్య సేవలు ప్రజలకు అందించాలి అనీ సూచించారు. వైద్యులు ,సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ సర్వే, స్క్రీనింగ్, ఫాలో అప్ ప్రతిరోజు చేసి తప్పకుండా సమాచారాన్ని అప్లోడ్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. అన్ని రకాల మందులను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, బస్తీ దవాఖానలో నిల్వఉంచుకోవాలని కోరారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను అర్హులైన బాలికలకు త్వరితగతిన ఇప్పించండి. ఈ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయండి అని సూచించారు అనంతరం గర్భిణీల స్త్రీల సంరక్షణ, శిశు టీకాలు, అంటువ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధులు నియంత్రణ, మలేరియా, డెంగీ, చికున్‌గునియా నివారణకు ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించి, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలను డీఎంహెచ్‌వో సందర్శించిన సమయంలో డా. సాయిబాబా ప్రోగ్రామ్ ఆఫీసర్, వైద్యాధికారులు,మరియు సిబ్బంది హాజరైనారు.

ఎన్ని కుట్రలు చేసినా మీరేం చేయలేరు!

- ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- బీఆర్ఎస్ ఫెయిడ్ సోషల్ మీడియాపై ఇందిరాశోభన్ ధ్వజం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఉద్దేశపూర్వకంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అసత్య ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రిని రాజకీయంగా ఎదుర్కోలేకనే కేటీఆర్ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. నిన్న మొన్నటి దాకా ముఖ్యమంత్రి సోదరులైన కొండల్ రెడ్డి, తిరుపతిరెడ్డిలపై అక్కసు వెళ్లగక్కిన బావాబామ్మర్దులు, ఆ ఆరోపణలన్నీ అసత్యాలే అని తేలిపోవడంతో తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయారని ఎద్దేవా చేశారు. ఆ ఆరోపణలన్నీ అబద్ధాలు అని ప్రజలకు స్పష్టంగా తెలియడంతో, ఇప్పుడు ఏకంగా రేవంత్ రెడ్డి సతీమణి గీతమ్మ, ఆయన కూతురు, అల్లుడుపై దృష్టి సారించడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని ఇందిరాశోభన్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పెయిడ్ సోషల్ మీడియా బ్యాచ్ ద్వారా పనిగట్టుకుని ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కనీస సిగ్గు లేకుండా ఇష్టానుసారంగా ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎంతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారని ఇందిరాశోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు, కుటుంబానికి ముడిపెడుతూ ఈ తరహా ఆరోపణలు చేసే సోషల్ మీడియా బ్యాచ్‌పై చట్టపరమైన చర్యలు తప్పవని, వారు కఠినమైన శిక్షలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. అంతేకాకుండా, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ప్రతిష్టను దిగజార్చేలా ఆయన వీడియోను మార్ఫింగ్ చేసి, ఫేక్ వీడియోను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని ఇందిరాశోభన్ తీవ్రంగా పరిగణించారు. ఇలాంటి ఫేక్ పోస్టులు పెట్టిన ఆయా అకౌంట్లపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, వారిపై కూడా చట్టపరమైన, కఠినమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కేటీఆర్, హరీష్‌రావులే కాదు, ఇంకెవరు ఎన్ని కుట్రలు పన్నినా రేవంత్‌రెడ్డి ఎలాంటి నిఖార్సైన, నిజాయితీ గల వ్యక్తో

ఈ తెలంగాణ సమాజానికి తెలుసునని ఇందిరాశోభన్ స్పష్టం చేశారు. ఆయనపై బురద చల్లడానికి ప్రయత్నించడం అంటే ఆకాశంపై ఉమ్మివేయడమేనని, అది తిరిగి వారి ముఖం మీదే పడుతుందని హితవు పలికారు. కల్వకుంట్ల కుటుంబం గత పదేళ్లలో చేసిన పచ్చి భూదోపిడీని, అవినీతిని రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజం ముందు సాక్ష్యాధారాలతో సహా పెట్టారనే అక్కసుతోనే బీఆర్ఎస్ నేతలు రగిలిపోతున్నారని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దిక్కు తోచని స్థితిలో ఉండి, ఏం చేయాలో తెలియక రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఇలాంటి నిరాధారమైన, వ్యక్తిగత ఆరోపణలు చేయడం నిజంగా సిగ్గుచేటని విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని ఇందిరాశోభన్ సూచించారు. రాజకీయాల్లో హుందాతనం పాటించాలని, కుటుంబ సభ్యులను లాగడం మానుకోవాలని స్పష్టం చేశారు. ఇలాగే కేటీఆర్ దిగజారుడు రాజకీయాలు కొనసాగిస్తే, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని గుర్తుంచుకోవాలని ఇందిరాశోభన్ హెచ్చరించారు.

గుండ్లకుంటకు హైడ్రా రక్షణ

7.23 ఎకరాల చెరువుకు హైడ్రా ఫెన్సింగ్

హైదరాబాద్, వెలుతురు అక్టోబరు 06:
మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం మంగాయపల్లి - దేవరయాంజల్ గ్రామాల పరిధిలోని గుండ్లకుంటను హైడ్రా కాపాడింది. నివాస ప్రాంతాలు పెరగడం, లే ఔట్లు రావడంతో చెరువు కబ్జాకు గురయ్యే ప్రమాదముందని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ చెరువు ఆక్రమణలకు ఆస్కారం లేకుండా కాపాడాలని కోరారు. హెచ్ ఎం డీఏ ఫైనల్ నోటిఫికేషన్ ప్రకారం చెరువు హద్దులను నిర్ధారించి భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు ఆస్కారం

లేకుండా హైడ్రా ఫెన్సింగ్ వేసింది. మొత్తం 7.23 ఎకరాల మేర ఉన్న చెరువును కాపాడుతూ 800ల మీటర్ల మేర హైడ్రా ఫెన్సింగ్ వేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసింది. చెరువును పూర్తి స్థాయిలో కాపాడడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

క్రిషాంక్‌పై మరోసారి కేసు

- ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆగ్రహం

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06
బీఆర్ఎస్ నేత క్రిషాంక్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఆరోపించింది. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మెడి కవర్‌తో పాటు పలు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారంటూ క్రిషాంక్ నిర్వహించిన మీడియా సమావేశానికి సంబంధించి ఇప్పటికే సీసీఎస్‌లో కేసు నమోదైందని తెలిపింది. అదే అంశానికి సంబంధించి తాజాగా గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేశారని పేర్కొంది. ఒకే అంశం లేదా ఘటనకు సంబంధించి రెండు కేసులు నమోదు చేయరాదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, క్రిషాంక్‌ను అరెస్టు చేసి పోలీసులు వేధిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అరెస్టు అనంతరం వైద్య పరీక్షల కోసం ఆయనను గాంధీ ఆసుపత్రికి తరలించారని, అనంతరం సికింద్రాబాద్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులు, ఆర్థిక వ్యవహారాలపై క్రిషాంక్ సాక్ష్యాధారాలతో ప్రశ్నిస్తున్నందుకే ఆయనను లక్ష్యంగా చేసుకున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులా? అని ప్రశ్నించింది. ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేందుకు పోలీసు కేసులను ఉపయోగించకుండా, రాజకీయ కక్ష సాధింపు చర్యలను నిలిపివేసి క్రిషాంక్ లేవనెత్తిన ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది.

క్రిశాంక్ అరెస్టు ప్రభుత్వానికి చెంపపెట్టు

- రేవంత్ కుటుంబ అవినీతిని ప్రశ్నిస్తే పోలీసు కేసులా?
- టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06
రేవంత్ కుటుంబ సభ్యుల అవినీతిని ప్రశ్నిస్తే పోలీసు కేసులు, వేధింపులకు పాల్పడతారా? అని టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దళిత నేత క్రిశాంక్‌ను పోలీసులు అకారణంగా అరెస్టు చేశారని ఆరోపించారు. క్రిశాంక్ రిమాండ్‌ను కోర్టు తిరస్కరించడం రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అని అన్నారు. రేవంత్ కుటుంబ సభ్యుల అవినీతి గురించి ఎవరూ ప్రశ్నించకూడదా? తమ ప్రశ్నలకు రేవంత్ ఎందుకు సమాధానం చెప్పరని ప్రశ్నించారు. రేవంత్ కుటుంబంలోని మహిళలను బీఆర్ఎస్ సామాజిక మాధ్యమం అవమానిస్తోందంటూ ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గతంలో రేవంత్ రెడ్డి కేటీఆర్ కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. కేటీఆర్‌పై నీచమైన ఆరోపణలు చేసింది, చేయించింది రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ఏదైనా చెప్పదలుచుకుంటే రేవంత్ రెడ్డికే వెంకట్ చెప్పాలని, కేటీఆర్‌ను హెచ్చరించే స్థాయి వెంకట్‌కు ఉందా? అని ప్రశ్నించారు. కేటీఆర్‌కు ఉన్న హుందాతనం రేవంత్‌కు ఎక్కడ ఉందని అన్నారు.

పాలనపై దృష్టి లేదు.. పంపకాలపైనే

తెలంగాణ ప్రయోజనాలే బీఆర్ఎస్‌కు ముఖ్యమని, తాము

ప్రజల పక్షాన సమస్యలపై పోరాడుతుంటే కాంగ్రెస్ నేతలు పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తున్నారని సుమిత్రానంద్ అన్నారు. తన కుమార్తె నైనీషా రెడ్డి విద్యాసంస్థలపై నిజమేమిటో, అబద్ధమేమిటో రేవంత్ రెడ్డే మీడియా ముందుకొచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు. తమపై కాంగ్రెస్ నేతల హెచ్చరికలను సహించేది లేదన్నారు. ఎప్పుడూ కాంగ్రెస్ స్థాయి నీచమైన భాషకు బీఆర్ఎస్ దిగజారలేదని అన్నారు. పాలనపై కాంగ్రెస్ నేతలకు దృష్టి లేదని, పంపకాలపైనే ఉందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలవి చిల్లర ఎత్తుగడలని అన్నారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పహారా అని, రేవంత్ ఆటలు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. క్రిశాంక్‌పై కేసైనా, బాల్క సుమన్ అరెస్టు అయినా దళితులపై వేధింపేనని ఆరోపించారు. రేవంత్ ప్రతిపక్షంలో ఉండగా ఆయనపై మరిన్ని కేసులు పెట్టే వాళ్లమని అన్నారు. బీఆర్ఎస్‌కు మసి పూయాలనుకుంటే కుదరదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమం అందరిదని, ఎవరో పెట్టిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ బాధ్యత వహించదని స్పష్టం చేశారు. రేవంత్ స్వయంగా ఎన్నోసార్లు అసభ్యంగా మాట్లాడిన విషయాలపై పోలీసులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మహిళా నేతలు మమత, అన్నపూర్ణమ్మ, షకీలా రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా రెడ్డి సంగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా అర్చన రెడ్డి నియామకం

రంగారెడ్డి జిల్లా వెలుతురు అక్టోబర్ 6:
మహిళా రెడ్డి సంగం అధ్యక్షురాలుగా అర్చన రెడ్డిని ఘనంగా ఎన్నుకోవడం జరిగినది. హయత్ నగర్ అరుణోదయ కాలనీ మహిళలందరూ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షు రాలుగా ఎన్నుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ మహిళల కోసం తనవంతు కృషి

చేస్తానని మహిళల పట్ల అనేక రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉంటానని వ్యక్తపరిచారు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శోభా రెడ్డి, మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు మహిళల గురించి పూర్తి వివరణతో రెండు పేరాగ్రాఫ్లలో ఇవ్వగలరని మనవి అర్థవంతంగా

అర్హులందరికీ ఆయుష్మాన్ కార్డులు అందేలా చూడాలి

- జాతీయ కమిషన్ సభ్యుడు హర్‌దీప్‌సింగ్ గిల్
- పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమంపై సమీక్ష

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 6
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికుల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, చర్యలను భారత ప్రభుత్వ పారిశుధ్య కార్మికుల జాతీయ కమిషన్ గౌరవ సభ్యుడు హర్‌దీప్‌సింగ్ గిల్ సమీక్షించారు. ఈ సందర్భంగా 'నమస్తే' పథకం పురోగతి, ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన పారిశుధ్య కార్మికులందరికీ ఆయుష్మాన్ కార్డులు జారీ అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా ప్రతి కార్మికుడి గుర్తింపు కార్డులో రక్త వర్గాన్ని కూడా పొందుపరచాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాల జీవనోపాధి, సంక్షేమం మెరుగుపరిచేందుకు జీహెచ్ఎంసీ అనేక చర్యలు తీసుకుంటోందని కమిషనర్ ఆర్. వి. కర్ణన్ తెలిపారు. జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న రూ. 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం విశిష్టమైన చొరవగా నిలిచిందన్నారు. దేశవ్యాప్తంగా ఇది అత్యుత్తమ విధానంగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. కార్మికులకు పని ప్రదేశాల్లోనే రూ. 5కే అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికుల పిల్లలకు విద్య, వృత్తి అవకాశాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఐటీ అవగాహన కార్యక్రమాల గురించి కూడా కమిషనర్ వివరించారు. తమ నివాస ప్రాంతాల్లో పిల్లలకు ఆటస్థలాలు, బస్తీ దవాఖానాలు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని పారిశుధ్య కార్మికుల ప్రతినిధులు కోరారు. వారి సమస్యలను పరిష్కరించి జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు జె. శంకరయ్య, రవి కిరణ్, ప్రధాన వైద్య ఆరోగ్య అధికారి అమర్‌సింగ్, పర్యవేక్షక ఇంజినీర్ నర్సింగ్‌రావు, పారిశుధ్య విభాగం ఉప కార్యనిర్వహణ ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే భారతదేశ బంగారు భవిష్యత్

సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 06
తరగతి గదుల్లో విద్యను బోధించే ఉపాధ్యాయుల చేతుల్లోనే భారతదేశ బంగారు భవిష్యత్ ఆధారపడి ఉందని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్ టి-సాట్ కార్యాలయంలో పీఎం ఈ-విద్య ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా హాజరైన వేణుగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు నాణ్యమైన కంటెంట్ అందించడం వల్లే నాణ్యమైన విద్యను నేర్చుకోగలుగుతారని తద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నాణ్యమైన డిజిటల్ కంటెంట్ అందించడమే కాకుండా ఆ కంటెంట్ చూసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులదేనని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రసారం చేస్తున్న టి-సాట్ ఛానళ్లను ఆదరించినట్టుగానే కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-విద్య ద్వార ప్రసారం చేస్తున్న ఐదు ఛానళ్లను ఆదరించాలని సీఈవో కోరారు. డిజిటల్ కంటెంట్ పైనే దేశ భవిష్యత్ అని గుర్తుచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక శ్రద్ధతో అధిక నిధులు కేటాయించడమే కాకుండా డిజిటల్ విద్యను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నారని వేణుగోపాల్ రెడ్డి గుర్తుచేశారు. పీఎం ఈ-విద్య డిజిటల్ ఛానళ్ల ఢిల్లీ ఇన్ ఛార్జ్ ప్రొఫెసర్ అభయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం ఐదు డిజిటల్ ఛానళ్లను కేటాయించిందని, వాటి ద్వార ప్రసారం చేసే డిజిటల్ కంటెంట్ ను విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరారు. సాట్ కాం డైరెక్టర్ (గుజరాత్) రాజేష్ పటేల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రసారం చేస్తున్న 200 ఛానళ్లలో ఐదు తెలంగాణా రాష్ట్రానికి కేటాయించిందని గుర్తుచేశారు. ఐదు ఛానళ్ల ప్రసారానికి సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులకు తెలియజేసారు. పీఎం ఈ-విద్య ఛానళ్ల హెచ్వోడీ పుర్వి చాజెద్, ప్రొడ్యూసర్ బినితారాయ్, అకడమిక్ కన్సల్టెంట్స్ కోమల్ అరోరా, వైశాలి, రుచి ఎల్ ఖత్రీ, టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాధిక్, జీఎం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం

డిజిటల్ కంటెంట్ తయారు చేయడంలో తెలంగాణలోని సుమారు 100 మంది ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు పీఎం ఈ-విద్య ఆధ్వర్యంలో టి-సాట్ కార్యాలయ కేంద్రంగా జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం వీడియో ప్రొడక్షన్-హార్డ్వేర్, రెండవ రోజు కాపీ రైట్ అండ్ ఎథికల్ యూజ్ ఆఫ్ ఏఐ, మూడవ రోజు రికార్డింగ్ ఆఫ్ డెవలప్డ్ స్క్రిప్ట్ చివరి రోజైన నాల్గవ రోజు వీడియో ప్రజంటేషన్ అండ్ ఎవాల్యూయేషన్ పై శిక్షణ ఉంటుంది.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- హిమాయత్ నగర్ డివిజన్‌లో అధికారులతో కలిసి మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పర్యటన

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 06:
హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య లోపాలపై మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో చెత్త, మట్టి కుప్పలు తొలగించకపోవడాన్ని గుర్తించి, రామ్కీ (RAMKEE) జీహెచ్ఎంసీ (GHMC) శానిటేషన్ అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పేరుకుపోయిన మట్టి మరియు చెత్త కుప్పలను పరిశీలించి, వాటిని వెంటనే తొలగించాలని

అధికారులను ఆదేశించారు. డివిజన్‌లో ఎమ్మెల్యే క్వార్టర్స్, మంత్రుల నివాసాలు అనేక విద్యాసంస్థలు ఉన్నందున.. పారిశుద్ధ్య నిర్వహణను మరింత గంభీరంగా తీసుకోవాలని, ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, రామ్కీ జోనల్ ఇన్‌ఛార్జ్ గోవర్ధన్, జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్మసంస్థాపనకు నడుం బిగించండి

- సురేష్ ఆత్మరాం పిలుపు
- రామడుగులో హిందూ శంఖారావం

వెలుతురు, రామడుగు : శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ధర్మసంస్థాపనకు యువత నడుం బిగించాలని కొండగట్టు గిరి ప్రదర్శన వ్యవస్థాపకులు అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ పిలుపునిచ్చారు. రామడుగు మండల కేంద్రంలో శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వైశ్య భవన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన హిందూ శంఖారావం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లారు. కట్టుబొట్టు వేషధారణ వస్త్రాదరణలో ప్రాచ్యాత్య సంస్కృతి సాంప్రదాయాలను విడనాడాలన్నారు. హిందువులంతా సంఘటితశక్తిగా ఐక్యమవ్వాలని కోరారు. చరిత్రలో ధర్మరక్షణ కోసం శివాజీ పోరాటాన్ని గుర్తు చేశారు. గోమాతను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉద్ఘటించారు. మన పిల్లలకి సనాతన విలువలు ధర్మాన్ని గురించి బోధించాలని అలాంటప్పుడే పరిపూర్ణమైనటువంటి వ్యక్తిత్వాన్ని అలవాటు చేసుకుంటారని ఆయన తెలిపారు. రాముడు పాదం మోపిన ఈ గడ్డకు రామడుగు అని పేరు పెట్టారని ఇక్కడికి తాను రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అంతకుముందు శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ర్యాలీగా ప్రాంగణానికి చేరుకున్నారు ఈ కార్యక్రమంలో శివాజీ సేన యూత్ గ్రామస్తులు వివిధ గ్రామాల యువత పాల్గొన్నారు..

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి

- నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ వెలుతురు అక్టోబర్ 06: మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్‌సుఖ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, మెహందీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక మహిళ చేతిలో నైపుణ్యం ఉంటే ఒక కుటుంబం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని, ఒక కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం కూడా అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక కుట్టు నైపుణ్యాలతో పాటు బ్యూటీషియన్, మెహందీ వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందించినట్లు వెల్లడించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంతో పాటు, తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులోనూ మరిన్ని ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, నర్సిరెడ్డి, రాపోలు సుధాకర్, విశ్వ ప్రేమ్, శివప్రకాష్, నాగలక్ష్మి, జయశ్రీ, శోభారాణి, శిక్షకులు సునీత, భానుప్రియ, శివబిందు, అర్చన, ట్రస్ట్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శిక్షణ పొందిన మహిళలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే
మురళి నాయక్ జన్మదిన వేడుకలు

కేసముద్రం, వెలుతురు అక్టోబర్ 06: మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా,పండుగ వాతావరణంలో కేసముద్రం మండలం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి నిర్వహించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్ జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కెట్ చైర్మన్ గౌరవ గంట సంజీవరెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ కు కేక్ తినిపించి,పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి ఎమ్మెల్యే మురళీ నాయక్ గారికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని 400 మంది కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో పుట్టినరోజు చేసుకున్న మానుకోట ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ గారు ఎంతో అదృష్టవంతులు అని, వారి సేవలు కేసముద్రం ఇంకా ఎన్నో చెయ్యాల్సి ఉందని, ఎమ్మెల్యే గారి గెలుపుకోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటూ పార్టీ ని ముందుకు నడిపించాలని, వారు ఆయూర్ ఆరోగ్యాలతో ఉండి మరింత రాజకీయంగా ఎదగాలని కోరుకున్నారు... కేసముద్రం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధుల తో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండలం లోని అన్ని గ్రామ కమిటీ సభ్యులు,పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంగాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, చీ్ఖ× నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే అభిమానులు సుమారు 400 మందికి పైగా పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ కట్ చేసి మానుకోట శాసనసభ్యులు మురళీనాయక్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రియతమ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిజెస్తూ వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే మురళి నాయక్ గారి నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని కోరారు. ఈ శుభసందర్బంగా పార్టీ ని,మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ గారిని నమ్ముకొని తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను,వారి శ్రమను గుర్తించి వరకు అండగా ఉండాలని,ఇక ముందు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేసారుపీసీసీ సభ్యులు దస్రు నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళీ,అల్లం నాగేశ్వర్ రావు, అంబటి మహేందర్ రెడ్డి,వీరేష్ యాదవ్,ఆయూబ్ ఖాన్,బండారు వెంకన్న,పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఎంఎంసీ కొరడా

- రోడ్లు, నాలాలు, ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు
- అనధికార నిర్మాణాల తొలగింపునకు కఠిన చర్యలు

మల్కాజిగిరి/ఉప్పల్, వెలుతురు అక్టోబర్ 06 : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనధికార నిర్మాణాలు, ప్రజా రహదారులు, నాలాలు మరియు ఇతర ప్రజా వినియోగ ప్రాంతాల్లోని ఆక్రమణలపై అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్‌బీ నగర్ జోన్ల పరిధిలో క్షేత్రస్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలు, ఆక్రమణలను తొలగిస్తున్నారు.

మల్కాజిగిరి జోన్‌లో..

అల్వాల్ పరిధిలో ఏడబ్ల్యూహెచ్ఓ నుంచి డెయిరీ ఫార్మ్ రోడ్ వరకు ఉన్న ఆక్రమణలను తొలగిం చారు. బొన్‌పల్లి ఫతేనగర్‌లో అనధికార మూడవ అంతస్తుకు చేపట్టిన సెంటరింగ్ పనులను తొలగిం చారు. మౌలాలి ఓల్డ్ సఫిల్‌గూడ ప్రాంతంలో అనధి కారంగా నిర్మించిన మొదటి, రెండవ అంతస్తుల స్లాబ్‌లు, గోడలపై చర్యలు చేపట్టారు. మల్కాజిగిరి పీవీఎన్ కాలనీ, ప్రశాంత్ నగర్ ప్రాంతాల్లో అనధికార మూడవ అంతస్తుల స్లాబ్‌లు, గోడలను తొలగించారు.

ఉప్పల్ జోన్‌లో..

ఘట్‌కేసర్ యమ్నంపేట్ ప్రాంతంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన మూడవ, నాలుగవ అంతస్తుల స్లాబ్‌లు, గోడలను తొలగించారు. యమ్నంపేట్‌లో మరో నిర్మాణానికి సంబంధించి మూడవ అంతస్తుకు ఏర్పాటు చేసిన పిల్లర్ బాక్స్‌లను తొలగించారు. కాప్రా పరిధిలోని మీనాక్షి నగర్‌లో మొదటి, రెండవ అంతస్తులపై చర్యలు చేపట్టగా, కమలా నగర్--డా. ఎస్. రావు నగర్ ప్రాంతంలో అనధికార నాలుగవ అంతస్తులోని నిర్మాణ భాగాన్ని తొలగించారు. నాచారం పరిధిలో అనుమతించిన నిర్మాణానికి విరుద్ధంగా స్టిల్ట్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన గదులను తొలగించారు. ఉప్పల్ శరోడ్ నుంచి నాలా చెరువు వరకు నిర్వహించిన ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌లో 6 ర్యాంపులు, 15 స్లాబ్‌లు, 10 గుడిసెలను తొలగించారు. బోడుప్పల్ పరిధిలో నాలా చెరువు నుంచి మేడిపల్లి, వరంగల్ హైవే వరకు నిర్వహించిన చర్యల్లో 11 గుడిసెలు, 19 ఆక్రమణలను తొలగించారు.

ఎల్‌బీనగర్ జోన్‌లో..

నాగోల్ పరిధిలో ఎన్‌హెచ్-65, లెక్చరర్స్ కాలనీ, హయత్‌నగర్ ప్రాంతంలో అనధికారంగా నిర్మిస్తున్న రెండవ, మూడవ అంతస్తుల గోడలను తొలగించడంతో పాటు మూడవ అంతస్తుకు ఏర్పాటు చేసిన సెంటరింగ్‌ను తొలగించారు. సరోర్‌నగర్‌లోని చెరుకుతోట కాలనీలో అనుమతించిన స్టిల్ట్ ప్లస్ రెండు అంతస్తులకు విరుద్ధంగా నిర్మించిన అనధికార పెంట్‌హౌస్‌ను కూల్చివేశారు. ఎల్‌బీ నగర్ గ్రీన్ పార్క్ కాలనీ, కర్మన్‌ఘాట్ ప్రాంతంలో ర్యాంపులు, ప్లాంటరీ బాక్స్‌ల రూపంలో ఉన్న ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. అలాగే హయత్‌నగర్ పరిధిలో గాయత్రి కాలేజ్ నుంచి హనుమాన్ టెంపుల్, జహంగీర్‌నగర్, చింతలకుంట వరకు నిర్వహించిన ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌లో 31 ఆక్రమణలు, 15 ర్యాంపులను తొలగించారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణల వల్ల ప్రజా రహదారుల వినియోగానికి, పాదచారుల రాకపోకలకు, వర్షపు నీటి ప్రవాహానికి, నాలాల సామర్థ్యానికి ఆటంకాలు ఏర్పడకుండా ఎంఎంసీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడం, రహదారులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలు, ప్రజా వినియోగ ప్రాంతాలను ఆక్రమించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. తొలగించిన ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ తదితర విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా రహదారులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలు, ఇతర ప్రజా వినియోగ ప్రాంతాలు ప్రజలందరి ప్రయోజనాలకు సంబంధించినవని, వాటిని ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేపడితే నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవని కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ హెచ్చరించారు. ప్రజలు కూడా అనధికార నిర్మాణాలు, ఆక్రమణలకు పాల్పడకుండా మున్సిపల్ నిబంధనలను పాటించి సహకరించాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ పాలనతో
అభివృద్ధికి బ్రేక్.. సంక్షేమానికి స్వస్తి

కొత్తగూడెం, వెలుతురు అక్టోబర్ 06 : కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుపరిపాలనను కోల్పోయిన కారణంగానే రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయన్న భావన ప్రజల్లో రోజురోజుకు మరింతగా పెరుగుతున్నదన్నారు. కేసీఆర్ మహానేత అని, గొప్ప పాలనాదక్షులని,ఆయన పట్ల అభిమానం రోజురోజుకు మరింత పెరుగుతున్నదన్నారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా కేసీఆర్ పట్ల తమలో నెలకొన్న అభిమానాన్ని భక్తులు పాటల రూపంలో ప్రపంచానికి చాటి చెప్పారని, బతుకమ్మ,దసరా పండుగలప్పుడు ఇది మరోసారి వ్యక్తమవుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. శాసనమండలిలోని నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగనున్న ఎన్నిక నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో అశ్వారావుపేట, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, తాతా మధుసూదన్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు,మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరం రావు, హరిప్రియ నాయక్ తదితరులు పాల్గొని,ఆ తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుల హామీలను నమ్మి మోసపోయినట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన మూడేళ్లు సమీపిస్తున్నా తమకు ఒరిగిందేమీ లేదని అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి తో ఉన్నారన్నారు. పట్టభద్రుల వద్దకు స్వయంగా వెళ్లి ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియను మరింత ముమ్మరం చేయాల్సిందిగా సమన్వయకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగిందని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. రెండు పట్టభద్రుల నియోజకవర్గాలే కాకుండా ఇక నుంచి ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దిండిగల రాజేందర్,ఉప్పల వెంకటరమణ,అనుగుల రాకేష్ రెడ్డి,మానే రామకృష్ణ,చాడ కిషన్ రెడ్డి,కాపు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ"," జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్"," వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అనే నినాదాలతో తెలంగాణ భవన్ పరిసరాలు దద్దరిల్లాయి.

ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

రంగారెడ్డి, వెలుతురు : రాజేంద్రనగర్ లోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. సాధారణ పరిశీలన కార్యక్రమంలో భాగంగా గోడౌన్ లో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు (ః), కంట్రోల్ యూనిట్లు (అ), వీవీప్యాట్ (ఎఖ) యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని నిబంధనల ప్రకారం భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల సామగ్రి నిల్వ, నిర్వహణలో నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సీసీటీవీ నిఘా, పోలీసు బందోబస్తు తదితర భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

మైక్రో ఎకనామిక్స్ పుస్తకాన్ని ఆవిష్కరించిన టిజిసిహెచ్ఈ చైర్మన్

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 06:

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ం-+జఇజు) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్‌లో ఆర్థికశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా. సామ రవీంద్ర రెడ్డి రచించిన "మైక్రో ఎకనామిక్స్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి రచయితను అభినందిస్తూ, విద్యార్థి సమాజానికి ఉపయోగపడే విధంగా ఇటువంటి మరిన్ని పుస్తకాలను రచించి, తన సేవలను కొనసాగించాలని ప్రోత్సహించారు. అలాగే ఉన్నత విద్య ప్రస్తుత పరిస్థితులపై తన అభిప్రాయాలను పంచుకున్న ఆయన, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేసే దిశగా, ప్రస్తుత పాఠ్యప్రణాళికలో సాంకేతికతను సమన్వయం చేసేందుకు +జఇజు చేపడుతున్న వినూత్న చర్యలను అధ్యయనం చేయాలని రచయితకు సూచించారు. తెలంగాణలోని దోస్త్ ప్రథమ సంవత్సరం, ప్రథమ సెమిస్టర్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈ పుస్తకాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. మైక్రో ఎకనామిక్స్‌లో విద్యార్థులకు బలమైన ప్రాథమిక అవగాహన కల్పించే విధంగా పుస్తకాన్ని రూపొందించారు. వినియోగదారుల ప్రవర్తన, ఉత్పత్తి విశ్లేషణ, వ్యయ మరియు ఆదాయ విశ్లేషణ, మార్కెట్ నిర్మాణాలు, వ్యాపార నిర్ణయాలు, ధరల నిర్ణయ వ్యూహాలు వంటి ముఖ్యమైన అంశాలను ఇందులో పొందుపరిచారు. ఈ భావనలను సరళమైన, స్పష్టమైన భాషలో వివరించడం ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే పుస్తకంగా రచయిత రూపొందించారు. దోస్త్ విద్యార్థులతో పాటు మైక్రో ఎకనామిక్స్ ప్రాథమిక సూత్రాలను అర్థం చేసుకోవాలనుకునే ఇతర విద్యార్థులకు కూడా ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుంది. వినియోగదారులు, ఉత్పత్తిదారులు మరియు వ్యాపార సంస్థలు ఆర్థికపరమైన నిర్ణయాలను ఏ విధంగా తీసుకుంటారనే అంశంపై విద్యార్థుల్లో సైద్ధాంతిక స్పష్టతతో పాటు ఆచరణాత్మక అవగాహనను పెంపొందించడం ఈ పుస్తకం ప్రధాన లక్ష్యం.

సుధాకర్‌ది ముమ్మాటికీ
ప్రభుత్వ హత్యే

నిజామాబాద్/భీంగల్, వెలుతురు ,అక్టోబర్ 06 : భీంగల్‌లో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పొలాస సుధాకర్ పోలీసుల వేధింపులు తాళలేక పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని, చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత విషాదకరమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సుధాకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "తనకు పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని సుధాకర్ కాలిన గాయలతో స్వయంగా చెప్పిన సంగతి తెలిసిందే. చావుబతుకుల మధ్య ఉన్న వ్యక్తి చేసిన ఆరోపణలను కూడా పట్టించుకోకుండా పోలీసుల ప్రమేయం లేదని జిల్లా పోలీస్ అధికారి సీపీ అనడం బాధ్యతరహిత్యం" అని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అవినీతి పరుడైన భీంగల్ ఎస్సై తిరుపతి ని సీపీ వెనకేసుకొస్తున్నాడు. సుధాకర్ మృతదేహాన్ని సందర్శించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బాల్కొండ నియోజకవర్గానికి వెళ్తున్న తనను హైదరాబాద్‌లోని నివాసంలోనే పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. "నేను ఏదైనా పార్టీ కార్యక్రమానికి వెళ్లడం లేదు. నా నియోజకవర్గానికి చెందిన ఒక చిరు వ్యాపారి చనిపోయాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి, చివరి చూపు చూడటానికి వెళ్తున్నాను. నన్ను హైదరాబాద్‌లోనే ఎందుకు నిర్బంధించారు? అక్కడికి వెళ్లిన తర్వాత అక్కడ ఆపవచ్చు, అవసరమైతే అక్కడే అరెస్ట్ చేయవచ్చు. హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని ప్రశ్నించారు.

చింతల్మెట్ హస్తాల వీరభద్రస్వామి
ఆలయ ప్రాంగణంలో శ్రమదానం, స్వచ్ఛత

వెలుతురు చింతల్మెట్, ఉప్పర్పల్లి, రాజేంద్రనగర్ అక్టోబర్ 06: చింతల్మెట్ లో వెలిసిన శ్రీ హస్తాల వీరభద్రస్వామి (హస్తాల వీరన్న) దేవస్థాన ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు కలిసి భారీ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలో రానున్న విజయదశమి (దసరా) ఉత్సవాలను పురస్కరించుకుని, ఆలయం వద్ద ఉన్న చారిత్రాత్మక కోనేరు పరిసర ప్రాంతాల్లో దట్టంగా పెరిగిన చెట్లు, ముళ్లపొదలు మరియు పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ (జీజదీ) యంత్రం సహాయంతో పూర్తిగా తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... గత కొద్దిరోజులుగా హస్తాల వీరన్న కోనేరు పునరుద్ధరణ మరియు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. దసరా ఉత్సవాల్లో భాగంగా భక్తులు కోనేరు వద్ద విశేష పూజలు నిర్వహించేందుకు అనువుగా ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఈ ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా హస్తాల వీరభద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు టి. అంజన్ కుమార్, వై. శ్రీధర్, బొక్కా బాల్ రెడ్డి, కొమురయ్య, నరసింహ, నాగేశ్వర్, పుల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, నరేందర్, ఉపేందర్, శ్రీపాల్ రెడ్డి, నర్సింగి యాదవ్, మనోజ్, చిన్న, సీనులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గీతా పారిశ్రామిక సంఘం
అక్రమాలపై విచారణ జరపాలి

నిర్మల్, అక్టోబర్ 06 (వెలుతురు): నిర్మల్ పట్టణంలో నిర్వహిస్తున్న గీతా పారిశ్రామిక సంఘంలో అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన నిజమైన గీత కార్మికులకు సభ్యత్వం కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుపేద కార్మికులను పక్కనపెట్టి వ్యాపారులు, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, బడా కాంట్రాక్టర్లకు సభ్యత్వాలు కట్టబెట్టి ఉపాధిని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. పట్టణంలో 11 విక్రయ కేంద్రాలకే అనుమతి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా 20 చోట్ల తెల్లగల్లు విక్రయిస్తున్నారని నాయకులు ఆరోపించారు. దీనిపై ఎక్సైజ్ అధికారులకు, జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఆధారాలతో సహా విన్నవించినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యత్వం కోసం నిరుపేద కార్మికులు దరఖాస్తు చేసుకుంటే తిరస్కరిస్తున్నారని, ఈ అక్రమాలను ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. వారం రోజుల్లో ఉద్యమ కార్యాచరణ అధికారులు ఇప్పటికైనా స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే వారం రోజుల్లో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

"సీఈసీని ప్రశ్నిస్తే మీకెందుకు నొప్పి?"

- ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ అంటున్న బీజేపీ నేతలు..
- సీఈసీపై ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎందుకు ఎదురుదాడి చేస్తున్నారు?
- ఓటు హక్కు పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదు : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్నకుమార్ శర్మ

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 6, 2026: ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థ అని పదేపదే చెబుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భారతీయ జనతా పార్టీ నాయకులు.. అదే ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు, ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నలు లేవనెత్తినప్పుడు ఎందుకు ఆందోళన చెందుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్నకుమార్ శర్మ ప్రశ్నించారు. "సీఈసీని ప్రశ్నిస్తే మీకెందుకు నొప్పి?" అని ఆయన బీజేపీ నాయకులను నిలదీశారు. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ అయితే, దాని నిర్ణయాలను ప్రశ్నించడం కూడా ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియే నని ఆయన అన్నారు. సీఈసీకి ఎలాంటి రాజకీయ అనుబంధం లేదని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని చెబుతున్న వారు.. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కును కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సందర్భంగా ఫారం-7 దుర్వినియోగం ద్వారా అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు. ఒకరి రాజకీయ అభిప్రాయం, పార్టీ అనుకూలత లేదా సామాజిక నేపథ్యం ఆధారంగా ఎవరి ఓటు హక్కునైనా దెబ్బతీయడానికి ప్రయత్నించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తెలంగాణ ఎన్నికల అధికారులు సైతం ఫారం-7ను దుర్వినియోగం చేసి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రత అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. "ఒక ఓటు అంటే కేవలం ఒక పేరు కాదు.. అది ఒక పౌరుడి రాజ్యాంగ హక్కు. యువత ఓటు కావచ్చు, మహిళ ఓటు కావచ్చు, వృద్ధుడి ఓటు కావచ్చు, పేదవాడి ఓటు కావచ్చు.. ప్రతి ఓటుకు సమాన విలువ ఉంది. ఆ ఓటును తొలగించే అధికారం ఎవరికీ లేదు. చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు.

73 లక్షలకు పైగా ఓట్లు తొలగించబడిన నేపథ్యంలో మరింత అప్రమత్తత అవసరం

తెలంగాణలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా నుంచి 73.39 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించిన నేపథ్యంలో, ప్రతి తొలగింపునూ పారదర్శకంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు. అదే సమయంలో, సుమారు 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. "ఎన్నికల సంఘం నిజంగా స్వతంత్రంగా, పారదర్శకంగా పనిచేస్తోందని ప్రజలకు నమ్మకం కల్పించాల్సిన బాధ్యత సీఈసీపైనే ఉంది. అనుమానాలు వస్తే వాటిని నివృత్తి చేయాలి. ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రతిపక్షాలను దూషించడం లేదా ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు" అని ఆయన అన్నారు.

ఫారం-6, ఫారం-7 మార్పులపై స్పష్టత ఇవ్వాలి

ఫారం-6కు సంబంధించిన మార్పులు, ఓటర్ల నమోదు--తొలగింపు ప్రక్రియలో తీసుకుంటున్న నిర్ణయాలు, వాటిపై వచ్చిన అభ్యంతరాలపై ఎన్నికల సంఘం పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. "ఓటర్ల జాబితా విషయంలో చిన్న అనుమానం కూడా ప్రజాస్వామ్యానికి పెద్ద సమస్యగా మారుతుంది. అందుకే ప్రతి మార్పుకు కారణం, ప్రతి తొలగింపుకు ఆధారం, ప్రతి అభ్యంతరానికి పరిష్కారం ప్రజలకు స్పష్టంగా తెలియాలి" అని అన్నారు. ముగ్గురు కమిషనర్ల వ్యవస్థపై వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి ప్రస్తుతం ఎన్నికల సంఘం ముగ్గురు సభ్యులతో కూడిన రాజ్యాంగబద్ధ సంస్థగా పనిచేస్తున్న నేపథ్యంలో, కీలక నిర్ణయాల విషయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలపై వస్తున్న వార్తలు, ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ప్రసన్నకుమార్ శర్మ కోరారు. కొన్ని నిర్ణయాలపై ఇతర ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న వార్తలు వెలువడుతున్నప్పుడు, వాటిని కొట్టిపారేయకుండా ఎన్నికల సంఘం పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. "ముగ్గురు సభ్యుల సంస్థలో నిర్ణయాలు ఎలా తీసుకుంటున్నారు? అభ్యంతరాలు ఉంటే అవి ఎలా పరిష్కరించబడుతున్నాయి? ఎన్నికల ప్రక్రియలో సంస్థాగత పారదర్శకత ఎలా నిర్ధారిస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి" అని ఆయన అన్నారు.

జ్ఞానేశ్ కుమార్‌పై వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణ అవసరం

కేరళలో గతంలో ఆయన పనిచేసిన కాలానికి సంబంధించిన కొన్ని ఆరోపణలపై తాజాగా విజిలెన్స్ విచారణకు ఆదేశాలు వెలువడిన నేపథ్యంలో, ఆ వ్యవహారంపై కూడా పూర్తి స్థాయి వాస్తవ నిర్ధారణ జరగాలని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు. అలాగే, మాజీ కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిజి థామ్సన్ చేసిన జ్ఞానేశ్ కుమార్ తనను ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేయాలని కోరినట్లు చేసిన ఆరోపణలు కూడా తీవ్రంగా పరిశీలించాల్సిన అంశమని అన్నారు. "ఇవి నిరూపితమైన వాస్తవాలు కానీ దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు, వాటిని ప్రశ్నించిన వారినే ఎందుకు తప్పుబడుతున్నారు? పారదర్శకంగా సమాధానం చెప్పి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే" అని ఆయన అన్నారు.

ప్రజల్లో నమ్మకం తగ్గితే ప్రజాస్వామ్యానికి ప్రమాదం

ఎన్నికల సంఘంపై రాజకీయ పార్టీలు మాత్రమే కాకుండా ప్రజల్లో కూడా విశ్వాసం ఉండాలని, ఆ విశ్వాసం దెబ్బతింటే దాని ప్రభావం మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థపై పడుతుందని ప్రసన్నకుమార్ శర్మ హెచ్చరించారు. "ఎన్నికల సంఘం ఎవరి పక్షానా ఉండకూడదు. అది అధికార పక్షానా కాదు, ప్రతిపక్ష పక్షానా కాదు. అది కేవలం రాజ్యాంగం పక్షాన ఉండాలి. ఓటరు పక్షాన ఉండాలి. ప్రజాస్వామ్యం పక్షాన ఉండాలి" అని ఆయన అన్నారు. భారతదేశంలో భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని, రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాలని, ఓటర్ల జాబితా ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ నేతలకు ప్రసన్నకుమార్ శర్మ సూటి ప్రశ్న

"సీఈసీ స్వతంత్ర సంస్థ అని మీరే చెబుతున్నారు. అయితే సీఈసీ నిర్ణయాలను ప్రశ్నించినప్పుడు మీకు ఎందుకు నొప్పి? సీఈసీ నిజంగా తప్పు చేయలేదని మీకు నమ్మకం ఉంటే, ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. కోర్టుల్లో కేసులు ఎందుకు వస్తున్నాయి? ప్రజల్లో అనుమానాలు ఎందుకు పెరుగుతున్నాయి? ఓటర్ల జాబితాపై ఎందుకు ఇన్ని అభ్యంతరాలు వస్తున్నాయి? ఫారం-7 దుర్వినియోగంపై తెలంగాణ ఎన్నికల అధికారులే ఎందుకు చర్యలకు ఆదేశించాల్సి వచ్చింది?" "ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు. ప్రశ్నించే వారిని బెదిరించడం, అవమానించడం, రాజకీయంగా దూషించడం సమాధానం కాదు. సమాధానం చెప్పలేకపోతేనే ప్రశ్నించే గొంతును అణచివేయాలని చూస్తారు." ఓటు దొంగతనానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నవారి ఓట్లు కావచ్చు, ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందినవారి ఓట్లు కావచ్చు.. ఏ ఒక్క అర్హుడి ఓటును కూడా అన్యాయంగా తొలగించకుండా కాపాడటం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు. "ఓటు హక్కు మన రాజ్యాంగ హక్కు. ఓటు దొంగతనం ప్రజాస్వామ్యంపై దాడి. ఒక ఓటును అన్యాయంగా తొలగించడం అంటే ఒక పౌరుడి గొంతును మూయడమే. అందుకే ఓటర్ల జాబితాలో ప్రతి పేరు రక్షించబడే వరకు, ప్రతి అర్హుడికి ఓటు హక్కు లభించే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చివరగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం తనపై వస్తున్న ప్రతి ఆరోపణకు వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని, రాజకీయ పార్టీలన్నింటికీ సమానంగా వ్యవహరించాలని, ఓటర్ల జాబితా విషయంలో సంపూర్ణ పారదర్శకత పాటించాలన్నారు.

సురక్షిత రహదారుల
నిర్మాణమే లక్ష్యం

- 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించేందుకు సమిష్టి కృషి అవసరం
- 602 లేన్ విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి
- కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి
- బ్లాక్ స్పాట్లకు శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలు చూపాలి : మంత్రి కోమటిరెడ్డి

గుజరాత్ (ఎక్తానగర్), వెలుతురు అక్టోబర్ 07 : రహదారి భద్రతకు సంబంధించి ప్రమాణాలు, మార్గదర్శకాలు రూపొందించడం మాత్రమే సరిపోదని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి సురక్షిత రహదారులను అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గుజరాత్‌లోని ఎక్తానగర్‌లో జరుగుతున్న చింతన్ శివిర్-2026లో 'ప్రమాణాల నుంచి అమలు వరకు సురక్షిత రహదారుల రూపకల్పన' అంశంపై జరిగిన ప్రత్యేక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. డిజైన్ దశ నుంచి నిర్మాణం, నిర్వహణ వరకు ప్రతి దశలోనూ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రహదారి భద్రత తనిఖీలను ఒకసారి నిర్వహించే ప్రక్రియగా కాకుండా నిరంతరం కొనసాగించాలని సూచించారు. . సరైన కూడళ్లు, తగిన దృశ్యమానత, సేవా రహదారులు, పాదచా రుల సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన మేరకు భూమి అందుబాటులో ఉండాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించడం మాత్రమే కాకుండా అక్కడ శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలు అమలు చేయాలని సూచించారు. నిర్మాణ నాణ్యత కూడా రహదారి భద్రతలో భాగమేనని, నాణ్యత పర్యవేక్షణ, రహ దారి గుర్తులు, సూచిక బోర్డులు, రక్షణ కంచెలు, మురుగునీటి వ్యవస్థ, రహదారి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. ప్రమాదాలను ముందుగానే గుర్తించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని సూచించారు. 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించే జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని కోమటిరెడ్డి అన్నారు. 2023లో దేశవ్యాప్తంగా 1, 72,890 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, తెలంగాణలో 7,660 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఆందోళన

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 17 ప్రమాద ప్రాంతా లను గుర్తించి వంతెనల నిర్మాణం జరుగుతున్న ప్పటికీ, ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసల రహదా రిపై రాకపోకల భారం విపరీతంగా పెరిగింద న్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆరు వరుసలతో పాటు రెండు అదనపు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో కేంద్ర మంత్రివర్గం ఆమోదంతో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. హైవే ప్రాజెక్టు విజయాన్ని ఎన్ని కిలోమీటర్ల రహదారి నిర్మించామన్నదానితో కాకుండా ఎన్ని ప్రాణాలు కాపాడామన్నదానితో కొలవాలని మంత్రి అన్నారు. ప్రతి ప్రయాణం సురక్షితంగా ఉండేలా కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

65 ఏళ్ల వయసులోనూ
బరువులు ఎత్తుతూ ప్రపంచ వేదికపై సత్తా

- మూడు విభాగాల్లో ప్రథమ స్థానాలు..
- భారత్ చేరుకున్న ప్రదీప్ కుమార్‌కు ఘన స్వాగతం

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 06: క్రీడా ప్రతిభకు వయసు అడ్డంకి కాదని నిరూపించారు పెరుమాళ్ల ప్రదీప్ కుమార్. 65 ఏళ్ల వయసులోనూ యువ క్రీడాకారులకు ఏమాత్రం తీసిపోని ఉత్సాహంతో బరువులు ఎత్తుతూ అంతర్జాతీయ వేదికపై అద్భుత ప్రదర్శన చేశారు. కజకిస్థాన్‌లోని కరగండాలో నిర్వహించిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రదీప్ కుమార్ మూడు విభాగాల్లో ప్రథమ స్థానాలను సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. 82.5 కిలోల బరువు విభాగంలో పాల్గొన్న ఆయన.. బెంచ్ ప్రెస్‌లో 372.5 కిలోలు, బైసెప్ బార్‌బెల్ లిఫ్ట్‌లో 40 కిలోలు, డెడ్‌లిఫ్ట్‌లో 172.5 కిలోలు ఎత్తి అద్భుత ప్రతిభ కనబరిచారు. వయసు పెరుగుతున్న కొద్దీ శారీరక శక్తి తగ్గిపోతుందనే భావనకు భిన్నంగా.. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ వయసులోనైనా లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రదీప్ కుమార్ తన ప్రదర్శనతో చాటిచెప్పారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని తన విజయంతో నిరూపించారు.

భారత్ చేరుకున్న ప్రదీప్‌కు ఘన స్వాగతం

అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి భారత్‌కు తిరిగి వచ్చిన పెరుమాళ్ల ప్రదీప్ కుమార్‌కు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన సాధించిన విజయాలను కొనియాడుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. దేశం తరఫున అంతర్జాతీయ వేదికపై పోటీ చేసి మూడు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ప్రదీప్ కుమార్ మరిన్ని విజయాలు సాధించి దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఓటు హక్కు తొలగించడం
దేశద్రోహంతో సమానం

- బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నోళ్ల ఓట్లే టార్గెట్ చేస్తున్నారు
- 13 కోట్ల ఓట్ల తొలగింపంటే ఆషామాషీ విషయం కాదు
- ఈసీ చెప్పేవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది
- ఓటు హక్కు కోసం పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలి
- మీడియా సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి

న్యూఢిల్లీ, వెలుతురు అక్టోబర్ 6 : దేశంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) పేరుతో అర్హులైన కోట్ల కొద్దీ పౌరుల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుట్రపూరితంగా తొలగిస్తున్నాయని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ అన్యాయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి ఆధ్వర్యంలో పార్లమెంట్ మకర ద్వారం నుంచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) కార్యాలయం వరకు భారీ ప్రొటెస్ట్ ర్యాలీ నిర్వహించినట్లు వెల్లడించారు. "పార్లమెంట్ మకర ద్వారం దగ్గర నుంచి బయలుదేరి ప్రొటెస్ట్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ, ఇండియా అలయన్స్ పార్టీలు ఎస్పీ, ఎన్సీపీ, ఆర్జేడీ, సీపీఎం, సీపీఐ ఇంకా కొన్ని రాష్ట్రాల్లో ఉన్న టీఎంసీ అందరం ఎంపీలు పార్లమెంట్ నుంచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫీస్ వంకు పాదయాత్రలు, ఎలక్ట్రోరల్ ర్యాలీగా వెళ్ళడం జరిగింది. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కలిగించాల్సిన బాధ్యత ఈసీపై ఉంది" అని ఆయన తెలిపారు.

13 కోట్ల ఓట్ల తొలగింపంటే ఆషామాషీ కాదు

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరు మీద ఇప్పటివరకు భారతదేశంలో 13 కోట్ల మంది పౌరుల ఓటు హక్కును ఓటర్ల జాబితా నుంచి తొలగించారని మల్లు రవి తెలిపారు. దేశంలో ఏకంగా 13 కోట్ల ఓట్ల తొలగింపు అంటే ఆషామాషీ విషయం కాదన్నారు. 13 కోట్ల ఓట్లు అంటే ప్రపంచంలో కొన్ని దేశాల మొత్తం జనాభా కంటే ఎక్కువని అన్నారు. పది, పదిహేను దేశాల ప్రజల సమూహానికి ఓట్లు లేకుండా చేసినంత మందికి ఓట్లు తొలగించారని మండిపడ్డారు.

బడుగు, బలహీన వర్గాల ఓట్లు తొలగించే కుట్ర

ఎస్ఐఆర్ పేరుతో దేశంలోని బడుగు, బలహీన వర్గాల ఓట్లు తొలగించే కుట్ర జరిగిందని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. ఫామ్ 6 లో ఇంతకుముందు ఉన్న ప్రణాళికలు కాకుండా ఉద్దేశ పూర్వకంగానే కొత్తమార్పులు తీసుకొచ్చారని తెలిపారు. మీ పేరుందా, మీ తల్లిదండ్రుల పేరుందా, మీ తాత ముత్తాతల పేరుందా అంటూ ఒక డజన్ సర్టిఫికెట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల బలహీన వర్గాలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడ్డ వాళ్ళ ఓట్లు అన్నీ తీసేయడం జరిగిందని పేర్కొన్నారు. "ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ వాళ్ళు పనికొరకు అనేక ప్రాంతాలు తిరుగుతుంటారు, మైగ్రేషన్ జరుగుతుంటది. వాళ్లకు సరైన టైంలో నోటీస్ అందకపోవటం, అందిన వాళ్లకు టైం ఇవ్వకపోవటం వల్ల ఓట్లు తీసేస్తున్నారు. తెలంగాణలో ఈ ఇన్ఫర్మేషన్ ఇవ్వడానికి టైం పొడిగించమంటే వీలేదని నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్ర, హర్యానా, బీహార్, అస్సాం, వెస్ట్ బెంగాల్ లో కూడా ఇదే రకంగా చేశారు" అని మల్లు రవి వివరించారు.

బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నోళ్ల ఓట్లే టార్గెట్

దేశంలో బీజేపీకి, బీజేపీ భావజాలానికి వ్యతిరేకంగా ఉన్న వాళ్లు ఓట్లన్నీ టార్గెట్ చేసేలా ఎస్ఆర్ఐ ప్రక్రియ సాగిందని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. గ్రామ స్థాయిలో బిఆర్ఓ, బిఎల్ఓ లు గ్యాదర్ చేసిన ఇన్ఫర్మేషన్ అంతా ఏఆర్ఓ దగ్గర ఏమి నిర్ణయం తీసుకోకుండానే, మొత్తం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా దగ్గరికి చేరేలా ప్రణాళిక రచించారని అన్నారు. ఆ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సోషల్ మీడియాలో వాళ్ళు ఏ పార్టీకి ఓటేశారో తెలుసుకొని, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వాళ్ళందరినీ తీసేయడం వల్ల 13 కోట్ల మంది ఓట్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు.

ఓటు హక్కు తొలగించడం దేశద్రోహంతో సమానం

ఒక వ్యక్తి ఓటు హక్కును అన్యాయంగా, అతని ప్రమేయం లేకుండా తొలగించడం అంటే దేశద్రోహంతో సమానమని మల్లు రవి మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కే పునాదని తెలిపారు. ఓటు హక్కు లేకపోతే ప్రజాస్వామ్యం లేదని, ప్రభుత్వాలు లేవని చెప్పారు. ప్రతి పౌరుడుకీ ఒకే ఓటు - ఒకే విలువ అని తెలిపారు. అంతటి విలువైన ఓటు హక్కుని అన్యాయం తీసేస్తున్నారు అంటే ఇది దేశద్రోహం లాంటిదేనని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో చర్చించి అందరికీ సమాన ఓటు హక్కును ఇచ్చారని గుర్తు చేశారు. అమెరికాలో కూడా రాజ్యాంగం వచ్చిన వెంటనే మహిళలకు ఓటు హక్కు ఇవ్వలేదని తెలిపారు. కొన్ని ఏళ్ల తర్వాత అక్కడ మహిళలకు ఓటు హక్కు కల్పించారని అన్నారు. కానీ, మనదేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత మహిళలు, ఎస్సీ, ఎస్టీలు, బడుగు, బలహీన వర్గాలు అందరికీ ఓటు హక్కు కల్పించారని స్పష్టం చేశారు. ఆ ఓటు హక్కును ఇప్పుడు అక్రమంగా తీసెయ్యడం ద్వారా మళ్లీ రాచరిక పాలనను తీసుకురావాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం పేరు చెబుతూనే లోలోపల మాత్రం రాజుల్లా పరిపాలించాల ని చూస్తోందని మండిపడ్డారు.

ఫామ్ 6లో మార్పులకు తాము అనుమతించలేదని సుప్రీం చెప్పింది

సుప్రీంకోర్టు ఆమోదంతోనే ఫామ్-6లో చేర్పులు, మార్పులు చేశామని కేంద్ర ఎన్నికల కమిషన్ చెప్పిందని, కానీ అదంతా అబద్ధమేనని తేలిపోయిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. "నిన్నటి వరకు ఫామ్ 6 మార్పులు సుప్రీంకోర్టు అప్రూవల్ తోనే జరిగాయని ఎన్నికల కమిషన్ చెప్పింది. కానీ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మాత్రం ఫామ్- 6 మార్పులకు సుప్రీంకోర్టు ఆమోదం లేదని కేటాగారికల్ గా చెప్పారు. ఎవరు ఈ మార్పులు చేయమన్నారో వివరాలు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఎన్నికల కమిషన్ అబద్ధాలు చెబుతోంది, ప్రస్తుత ప్రభుత్వం ఈసీకి మద్దతు ఇస్తోంది" అని ఆయన వెల్లడించారు.

రాహుల్ నేతృత్వంలో రెండో స్వాతంత్ర్య పోరాటం

ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండో స్వాతంత్ర్య పోరాటం సాగుతోందని ఎంపీ మల్లు రవి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, పటేల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎలా పోరాడిందో, ఇప్పుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా అలయన్స్ తో కలిసి దేశంలో రెండో స్వాతంత్ర్య పోరాటం చేస్తున్నామని అన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవడానికి పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

- బొగ్గు ఉత్పత్తిని 100 మిలియన్ టన్నులకు పెంచడమే లక్ష్యం
- ఒడిశాలో 25 మిలియన్ టన్నుల గని దక్కించుకున్నాం
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం
- సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తాం
- శక్తి, గనుల శాఖ మంత్రి మంత్రి వివేక్ వెంకటస్వామి

సింగరేణికి మరిన్ని గనులు సాధిస్తాం

మందమర్రి, వెలుతురు అక్టోబర్ 6: సింగరేణి సంస్థకు మరిన్ని కొత్త బొగ్గు గనులు సాధించి, సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ ఏటా సుమారు 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుండగా.. దాన్ని 100 మిలియన్ టన్నులకు పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సింగరేణికి కొత్త గనులు రావాలంటే గనుల వేలంలో సంస్థ చురుగ్గా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. గత 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో గనుల వేలంలో పాల్గొనకుండా రాజకీయ కారణాలతో నిర్ణయాలు తీసుకోవడం వల్ల రాష్ట్రానికి కొత్త గనులు రాలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సింగరేణి గనుల వేలంలో పాల్గొంటే రాష్ట్రానికి కొత్త గనులు, ఉద్యోగ అవకాశాలు వస్తాయని వివరించానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ గనుల వేలంలో పాల్గొనేలా చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందుతోందన్నారు. ఇటీవల ఒడిశాలో 25 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన బొగ్గు గనిని వేలం ద్వారా సింగరేణి దక్కించుకుందని వెల్లడించారు. తాడిచర్ల 2 కూడా సాధించాం . భవిష్యత్తులో మరిన్ని గనులను వేలం ద్వారా సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేసి, ఉత్పత్తి పెంచడం ద్వారా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతామని చెప్పారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి వివేక్ అన్నారు. ఈ అంశాన్ని ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి కాంట్రాక్ట్ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు కోసం తాను కచ్చితంగా కృషి చేస్తానని, వారి వేతనాలు పెరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. జీవో నంబర్ 76కు సంబంధించిన ఇళ్ల కేటాయింపు వ్యవహారంలో గతంలో బిఆర్ఎస్ కు అనుబంధంగా ఉన్న వారికి ప్రాధాన్యం ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న న్యాయపరమైన అవరోధాలను తొలగించి, అర్హులైన నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, అర్హులైన సింగరేణి కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం ఇళ్ల కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి సింగరేణి కార్మికుడి సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి చెప్పారు .దేశంలోని రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.

ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి

- లబ్ధిదారులకు తాళాలు అందించేలా చర్యలు
- వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- 5,218 మంది అర్హుల్లో లక్కీ డ్రా ద్వారా 480 కుటుంబాల ఎంపిక

హైదరాబాద్, వెలుతురు, అక్టోబర్ 06: పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను ఏడాదిలోగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఏడాది గడువుకు నెల రోజుల ముందుగానే నిర్మాణం పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంగళవారం సహచర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని నిరంతర ప్రక్రియగా చేపడుతున్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7 వేల మందికి పైగా దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించిన అనంతరం 5,218 మందిని అర్హులుగా గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించేందుకు బహిరంగ లక్కీ డ్రా చేపట్టి 480 కుటుంబాలను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో ఎంపిక ప్రక్రియను నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు.

ప్రస్తుతం 480 ఇళ్ల కేటాయింపుతో కార్యక్రమం పూర్తికాదని మంత్రి స్పష్టం చేశారు. మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనికి అదనంగా నియోజకవర్గంలోని ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖకు చెందిన భూములను గుర్తించి పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారు లకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదా రులు కూడా నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. తమ కళ్ల ముందే ఇల్లు నిర్మించబడాలని, నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం లబ్ధిదారులకు కలగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.

పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోందని పేర్కొన్నారు. పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పీ.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై పలువురు లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

నశాముక్త భారత్‌కు ప్రజా భాగస్వామ్యం కీలకం

2029 నాటికి తెలంగాణను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

మెదక్, వెలుతురు అక్టోబర్ 06: నశాముక్త భారత్, టీబీ ముక్త భారత్ లక్ష్యాల సాధనకు ప్రజల భాగస్వామ్యం కీలకమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో తాము మార్పు తీసుకురావాలని, "జీవితానికి అవును.. నషాకు నో" అనే నినాదాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ ఐడీఓసీలో నిర్వహించిన నశాముక్త భారత్ కార్యక్రమంలో పాల్గొని నశాముక్తి ర్యాలీని ప్రారంభించారు.

దేశాన్ని నశాముక్తంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన కార్యక్రమంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. యువ శక్తి మత్తు పదార్థాలకు బానిసైతే దేశ అభివృద్ధికి నష్టం కలుగుతుందని చెప్పారు. నశాముక్తి ఉద్యమం ఇంటి నుంచే ప్రారంభమై పాఠశాల, గ్రామం, మండలం, జిల్లా స్థాయికి విస్తరించాలన్నారు. నషాకు సంబంధించిన కార్యకలాపాలు కనిపిస్తే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులు వెంటనే స్పందించాలని సూచించారు.

టీబీ పూర్తిగా నయం చేయగల వ్యాధేనని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నశాముక్తి, టీబీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలన, అవగాహన కార్యక్రమాల్లో తెలంగాణ పోలీసులు దేశంలో తొలి స్థానంలో నిలిచినందుకు అభినందించారు.

2029 నాటికి తెలంగాణను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు మీడియా సహకరించాలని గవర్నర్ కోరారు. ప్రతి నెలా ఒక పాఠశాలలో యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థులతో నశాముక్తి ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. హైదరాబాద్‌లో జూన్‌లో 15 వేల మంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గుర్తుచేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు మాట్లాడుతూ నశాముక్త్ మెదక్, నశాముక్త్ తెలంగాణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం గవర్నర్ మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డీవీ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలపై కూటమి కసరత్తు

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీలో కీలక చర్చ

హైదరాబాద్, వెలుతురు అక్టోబరు 6: స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ కూటమి నేతల్లో సీట్ల పంపకాలు, పోటీ చేసే స్థానాలపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఉదయం 9.45 గంటలకు ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ కాగా, రెండు గంటలపాటు పలు అంశాలపై చర్చించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ భేటీలో పాల్గొనలేదు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైజాగ్ పర్యటన కారణంగా అటెండ్ కాలేక పోతున్నారని పార్టీ నేతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల సర్దుబాటుపై ఇప్పటికే మాధవ్, చంద్రబాబు మధ్య సమావేశం జరిగినట్లు వెల్లడించారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య స్థానాల సర్దుబాటుపై చర్చించనున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఏ పార్టీ ఎక్కడ పోటీ చేస్తుంది, ఎలాంటి వ్యూహాలు అనుసరించాలనే దానిపై చర్చిస్తున్నట్లు సమాచారం. కార్పొరేషన్లలో మేయర్ అభ్యర్థుల ఎంపికపై చర్చ జరగనుంది. ఏపీ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కానీ ఈ అంశం సుప్రీంకోర్టులో ఉన్నందున, దీనిపై ఎలా ముందుకెళ్లాలి, ప్రస్తుతానికి ఏమీ తేలకపోతే పార్టీ పరంగానైనా రిజర్వేషన్లు ఇవ్వాలా అని చర్చించే అవకాశముంది. ఈ సమావేశం అనంతరం కూటమి సమన్వయ కమిటీలోని టీడీపీ నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. ఇప్పటివరకు మూడుసార్లు జరిగిన కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, అభ్యర్థుల ఎంపికపై జరుగుతున్న కసరత్తు వంటి అంశాల్ని వారు పార్టీ అధినేత చంద్రబాబుకు వివరించనున్నారు. కూటమి పొత్తులో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలకు పార్టీ నేతలు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఇదివరకే పలుమార్లు సూచించారు. తాము సంస్థాగతంగా అంత పటిష్టంగా లేము అని, పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ, కూటమి పెద్దల నిర్ణయాలకు అనుగుణంగా ఎన్నికల్లో పోటీ చేసి విజయాలు సాధించాలని పలుమార్లు పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కూటమి పక్షాలు కలిసికట్టుగా పనిచేయాలని ఈ భేటీలో నిర్ణయించినట్లు సమాచారం. శాతం లెక్కలతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే వారికే సీట్లు కేటాయించాలనే అంశంపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. వైసీపీకి ఒక్క స్థానం కూడా దక్కకుండా చేయాలనే పట్టుదలతో కూటమి నేతలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. తొలి దశలో జరగనున్న నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలపై ఈ చర్చలు కేంద్రీకృతమయ్యాయి. శుక్రవారం సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణకు రానున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఏ క్షణంలోనైనా స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని నేతలు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటు ద్వారా సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు.

బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

ఏపీలో బీసీ రిజర్వేషన్లపై సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. తమిళనాడు తరహాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంపై పూర్తి అంశాలతో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధ రక్షణ కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించాలని హైకోర్టు పేర్కొంది. రిజర్వేషన్ చట్టాలను రాజ్యాంగంలోని 31బీ ప్రకారం 9వ షెడ్యూల్‌లో చేర్చడంపై జవాబు ఇవ్వాలని ఆదేశించింది. ఏపీ ప్రభుత్వ కౌంటర్‌కు అక్టోబర్ 28 వరకు గడువు ఇచ్చిన హైకోర్టు.. ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది.స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఇటీవల తీర్పు ఇచ్చిన క్రమంలో ఏపీ ప్రభుత్వాన్ని పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది. జీవోలతో కాకుండా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధ రక్షణ కల్పించే అవకాశాలపై హైకోర్టు ప్రశ్నించింది. ఈ అక్టోబర్ 28లోగా ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాల్సి ఉండగా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తికి తగ్గట్లుగా విద్యా, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లపై ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేలా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని అఖిల భారత బీసీ సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఆలా వెంకటేశ్వర్లు గతేడాది వేసిన పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ బీఎస్ భానుమతి ఆదేశించారు. ఈ అంశంలో తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు.

ఈ పిటిషన్‌లో తనను రెండో పిటిషనర్‌గా చేర్చుకోవాలని (ఇంప్లీడ్) అఖిల భారత బీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రిటైర్డ్ జడ్జి జస్టిస్ వి.ఈశ్వరయ్య అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సీనియర్ లాయర్ కేజీ కృష్ణమూర్తి వాదనలు వినిపిస్తూ రెండో పిటిషనర్‌గా ఈశ్వరయ్య చేరికకు అభ్యంతరం లేదన్నారు. ఏపీ ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. బీసీ జనగణన, డెడికేటెడ్ కమిషన్ అంశాలపై ఇటీవల ఇచ్చిన తీర్పును కోర్టు దృష్టికి తెచ్చారు. జస్టిస్ ఈశ్వరయ్య స్వయంగా వాదనలు వినిపిస్తూ, ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లేదన్నారు. మీరు అలా భావిస్తే ఆ జీవోను సవాలు చేయవచ్చని న్యాయమూర్తి జస్టిస్ బీఎస్ భానుమతి వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లపై ప్రత్యేక చట్టం చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరడంపై ఏజీ దమ్మాలపాటి అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట రూపకల్పన పిటిషనర్ కోరిన అంశానికే మాత్రమే తాను పరిమితమవుతానని స్పష్టం చేస్తూ హైకోర్టు ఈ విషయంలో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రాజకీయ రగడ..

(మొదటిపేజీ తరువాయి)

అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.

ధరణిపై నిర్వహించిన ఫారెన్సిక్ ఆడిట్ నివేదికను ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు బహిర్గతం చేయలేదని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు వెలుగులోకి వస్తే, ప్రస్తుత ప్రభుత్వంపైనా ప్రశ్నలు తలెత్తుతాయనే కారణంతోనే నివేదికను బయట పెట్టకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఫారెన్సిక్ ఆడిట్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి కుటుంబ ఆస్తుల వివరాలను బయటపెడితే, సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ ఆస్తులపై వివరాలు వెల్లడించారని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అయితే ఇరు వర్గాలు పరస్పరం బయటపెట్టుకుంటున్న వివరాలు మొత్తం భూవ్యవహారాల్లో జరిగిన అవకతవకల్లో చాలా స్వల్ప భాగమేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన భూ లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు జరిగితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ప్రభుత్వం కొన్ని కాలనీలకు, భూములకు మినహాయింపులు ఇస్తూ మెమోలు జారీ చేయడాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. చట్టబద్ధమైన అనుమతులు, రెరా రిజిస్ట్రేషన్లు ఉన్న ప్రైవేట్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చడమే సమస్యకు కారణమని అన్నారు. కొన్ని కాలనీలకు మెమోలు ఇచ్చినంత మాత్రాన సమస్య మొత్తం పరిష్కారమైనట్లు భావించరాదన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములపై జరిగిన ఆరోపణలన్నింటినీ సమగ్రంగా విచారించాలని కోరారు.

ఇటీవల కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లో భూముల విషయంలో వివాదం చోటుచేసుకుందని ఆయన తెలిపారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన భూములకు సంబంధించిన వ్యవహారంలో బినామీ కంపెనీల ప్రమేయం ఉందని ఆరోపించారు. 1961లో ఏర్పాటైన ఒక సొసైటీకి చెందిన భూముల్లో సుమారు 1,400 కుటుంబాలకు చెందిన ప్లాట్లు ఉన్నాయని, వాటికి సంబంధించిన కాంపౌండ్ వాల్స్‌ను జేసీబీలతో కూల్చివేశారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి తాము ఘటనా స్థలానికి వెళ్లి బాధితులతో మాట్లాడినట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూముల విషయంలోనూ వివాదాలు తలెత్తుతున్నాయని, దీనిపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములకు సంబంధించిన సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బాధితుల నుంచి తమకు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు, ఆధారాలు అందుతున్నాయని మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ నెల 10న బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమక్షంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి, తొలి విడతగా 10 నుంచి 15 కీలక కేస్ స్టడీలను ఆధారాలతో సహా వెల్లడిస్తామని మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. అనంతరం రెండో7 విడతలో మరిన్ని వివరాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. అసెంబ్లీలో తమ పార్టీ సభ్యుల గొంతును అడ్డుకునే పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రజాక్షేత్రంలో భూవ్యవహారాలకు సంబంధించిన అంశాలను ఆధారాలతో వెల్లడిస్తామని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ అంశాలపై బీజేపీ చేపట్టబోయే తదుపరి కార్యాచరణను కూడా ఈ నెల 10న జరిగే ప్రజెంటేషన్‌లో ప్రకటిస్తామని తెలిపారు.

ప్యాసింజర్లను ట్రాప్ చేస్తున్న కండక్టర్

వెలుతురు, విజయవాడ, అక్టోబరు 6: ఆర్టీసీ బస్సులో ఏర్పడిన పరిచయాన్ని ఆసరాగా చేసుకుని, ఒక మహిళను ప్రేమ పేరుతో నమ్మించి నగదు, బంగారం దోచుకున్నాడు ఓ కండక్టర్. అక్కడితో ఆగని ఆ కండక్టర్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపిస్తోంది. విషయం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వరకు వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. నిందితుడ్ని అరెస్ట్ చేసి, బాధితురాలికి న్యాయం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొంగరవారిపల్లె గ్రామానికి చెందిన ఓ బాధితురాలు తనకు జరిగిన అన్యాయంపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి నేరుగా ఫిర్యాదు చేశారు. తనకు ఎదురైన దారుణ పరిస్థితులను వివరిస్తూ, తనను వేధించిన కండక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, తాను ప్రతిరోజూ చంద్రగిరి నుంచి తిరుపతికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించే సమయంలో కండక్టర్ వి. సుబ్రహ్మణ్యంతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం మరింతగా పెంచుకున్న కండక్టర్ సుబ్రహ్మణ్యం, తనను ప్రేమిస్తున్నానని నమ్మించి మోసం చేశాడు. అతడి మాటలు నమ్మి, నమ్మకంతో వివిధ సందర్భాల్లో ఫోన్‌పే ద్వారా, యూపీఐ ద్వారా నగదు బదిలీ చేయించుకున్నాడు. బంగారం కూడా తీసుకున్నాడు.

ప్రకృతితో అనుసంధానం ద్వారా ప్రజలకు అనుభూతి, గిరిజన యువతకు ఉపాధి

- ఎకో టూరిజం ప్రాజెక్టులతో కొత్త అనుభూతి
- నగర వనాల్లో స్వచ్ఛమైన, ఆహ్లాదకర వాతావరణం
- అన్ని ప్రాంతాలను కలిపేలా పర్యాటక అభివృద్ధి
- నగర వన యోజన పథకంలో భాగంగా రాష్ట్రంలోని 6 నగరవనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

వెలుతురు, అమరావతి: రాష్ట్ర ప్రజలను ప్రకృతిలో మమేకం చేసి, వారికి మరిచిపోని మధురానుభూతులను ఇవ్వడంతోపాటు, గిరిజనులకు ఎకో టూరిజం జీవనోపాధులు మెరుగుపర్చడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. నల్లమల నుంచి మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంత అందాల నుంచి కోటప్పకొండ ఆధ్యాత్మిక ప్రయాణం వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పర్యాటక కళను తీసుకొచ్చేలా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితమైన 6 నగరవనాలను ఉప ముఖ్యమంత్రి మంగళవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగర వన యోజన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 19 నగరవనాలుంటే, ఇప్పుడు ప్రారంభించిన ఆరు నగరవనాలతో కలిపి 25 నగరవనాలు రాష్ట్రంలో ఏర్పడతాయి. 305 హెక్టార్లలో, రూ.13 కోట్లతో అభివృద్ధి చేసిన ఈ నగరవనాలు కేవలం మొక్కలు నాటే ప్రాంతాలుగా కాకుండా, ప్రజలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లే మార్గంగా ఉంటాయి. నగరవనాల్లో సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ లు, పిల్లలు ఆడుకునే ప్రాంతాలు, జిమ్ పరికరాలు వంటివి అందుబాటులో ఉంటాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో, స్వచ్ఛమైన అందాలతో నగరవనాలు ఆరోగ్యం, ఆహ్లాదం, ప్రకృతి అవగాహన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. బాపట్ల, చీరాల తీర ప్రాంత పర్యాటక వనాలుగా ఉంటే, కోటప్పకొండ ఆధ్యాత్మిక సువాసనలతో విరాజిల్లుతుంది. వినుకొండ, దేవరంపాడు, మాచర్లలో ఏర్పాటు చేసే నగరవనాలు ఆకర్షణీయంగా ఉంటాయి. ప్రకృతికి దగ్గరయితే, ఆరోగ్యం దగ్గరవుతుంది. ప్రకృతి అర్థమైతే, పరిరక్షణ బాధ్యత పెరుగుతుంది. ఇది ప్రకృతి నియమం. సత్సంకల్పంతో ముందడుగు వేస్తున్నాంరాష్ట్రంలో ఎకో టూరిజం పెరగడం వల్ల గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వెలిగోడు జంగిల్ సఫారీతో సరికొత్త అనుభూతులు లభిస్తాయి. మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ ద్వారా తూర్పు కనుమల అటవీ అందాలను, ప్రకృతి పరిమళాలను ప్రజలకు చేరువ చేస్తాం. గిరిజన సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు ప్రయత్నిస్తాం. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయని సత్సంకల్పంతో పని చేస్తున్నాం. ప్రకృతిని ప్రేమించాలి.. భావితరాలకు బహుమతిగా ఇవ్వాలనేది మా సంకల్పం. దీనికి కట్టుబడి పనిచేస్తాం. దీనికి ప్రజలు తమవంతుగా సహకరించాలి" అన్నారు.

కేసుల సత్వర పరిష్కారం కోసమే మీడియేషన్ సెంటర్లు

కృష్ణా జిల్లా జడ్జి డాక్టర్ సి.యామిని

వెలుతురు, మచిలీపట్నం, అక్టోబర్ 6: దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న సివిల్ క్రిమినల్ కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు మీడియేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అన్నారు. మంగళవారం కృష్ణ జిల్లా,ఎన్టీఆర్ జిల్లాలోని 13 బార్ అసోసియేషన్ లకి చెందిన 98 మంది సుప్రీంకోర్టు శిక్షణ పొందిన మీడియేటర్లకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి యామిని మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన న్యాయవాదులు కూడా మీడియేటర్స్‌గా పనిచేయటం సంతోషదాయకమని అన్నారు. కేసులు పరిష్కారం మీడియేషన్ ద్వారా పరిష్కారం చేసుకుంటే ఇరువర్గాలకు సమయము, డబ్బు ఆదా అవుతుందని, భవిష్యత్తులో ఏ విధమైన లిటిగేషన్ ఉండదని అన్నారు. శాంతియుత వాతావరణంలో శిక్షణ పొందిన మీడియేటర్లు రెండు జిల్లాలలో కేసులు పరిష్కారం చేస్తున్నారని ఆమె తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను మీడియేషన్ ద్వారా పరిష్కారం చేసుకో వచ్చని ఆమె తెలియజేశారు. కృష్ణా జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి టి.రాజా వెంకటాద్రి మాట్లాడు తూ 1976లో ఉన్న న్యాయ వ్యవస్థ వేరని,ప్రస్తుతం భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేర్పులు వలన కేసులు పరిష్కారానికి ఈ సమయం పడుతుందని అన్నారు. జనాభాతో పాటు లిటిగేషన్ కూడా పెరుగుతుందని అన్నారు. కాబట్టి మీడియేషన్ పై కక్షిదారులు దృష్టి సారించాలని న్యాయవాదులు సహకరించినట్లయితే అనేక కేసులు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ప్రజలకు రాజ్యాం గంపై నమ్మకం పెరుగుతుందని న్యాయ వ్యవస్థ పై దేశ ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకాన్ని పెంచవలసిన బాధ్యత న్యాయమూర్తులు న్యాయవాదులపై ఉందని అన్నారు. మీడియేషన్ ద్వారా కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరిస్తే న్యాయ వ్యవస్థ పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. తమిళనాడు చెందిన ప్రముఖ సీనియర్ మీడియేటర్ సుదర్శన్ సుందర్ ఈ ఒకరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి మీడియేషన్ లోని మెలకువలను తెలియజేశారు.

విరాజిల్లుతున్న కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం

దసరా నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన అమ్మవారి ఆలయం

ఈనెల 11 నుండి 20 వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు

భక్తులారా... భారీగా తరలిరావాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

కరీంనగర్, వెలుతురు:

కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం... సరిగ్గా 16 ఏళ్ల క్రితం అంటే 2010 జూన్ 17న శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య చేతుల మీదుగా ప్రతిష్ఠించిన మహా పుణ్యక్షేత్రం. గుప్పెడు మందితో మొదలైన అమ్మ వారి దర్శనం ... నేడు లక్షలాది మంది భక్తుల విశ్వాస క్షేత్రంగా విరాజిల్లుతోంది. 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ సంకల్ప బలంతో కొలువైన ఈ దేవాలయం దినదిన ప్రవర్ధమానమై వెలుగొందు తూ జిల్లా ఎల్లలు దాటి ఇతర రాష్ట్రాలకు, దేశ సరిహద్దులను దాటి వివిధ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైంది. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా... కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా... దీక్ష తీసుకున్న వారికి ధైర్యంగా... భక్తులకు ఆత్మీయ తల్లిగా... మహాశక్తి అమ్మవారిని భక్తులు కొలుస్తున్నారు. "అమ్మ దగ్గరకు వచ్చాను... అంతా అమ్మ చూసుకుంటుంది." అనే విశ్వాసం భక్తుల హృదయాల్లో నిలిచింది. ఈ పుణ్య క్షేత్రం ఏడాది పొడువునా ప్రత్యేక పూజలందు కుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతూనే ఉంది. ఇక దసరా నవరాత్రులు ఇక్కడ హైలైట్‌గా నిలిచాయి. విజయ వాడ దుర్గమ్మ ఆలయ ఉత్సవాల ను తలపించేలా దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత.

బండి పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ..

ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుడికి కేవలం దర్శనం మాత్రమే కాదు...భక్తి అనుభూతి... సేవా స్పర్శ... సంప్రదాయ వైభవం... కుటుంబ ఆత్మీయతను అందించే ఆధ్యాత్మిక క్షేత్రంగా మహాశక్తి దేవాలయం తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. మరో మూడు రోజుల్లో ఈ మహిమాన్విత క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు ఆరంభం కాబోతోండటంతో భక్తులందరి దృష్టి ఈ క్షేత్రంపైనే ఉంటుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

భవానీ దీక్షాపరులతో కిటకిటలాడనున్న మహాక్షేత్రం

శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్ఠించిన తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు గుప్పెడు మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలాధారణ గావించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. వేలాది మంది భవానీ దీక్ష తీసుకుని అమ్మవారి సేవలో తరిస్తున్నారు. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య రెట్టింపైంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష.. మండల దీక్ష... నవరాత్రి దీక్ష... ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే... "అమ్మవారి ఆశీస్సులు పొందాలి... అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

అమ్మ దర్శనమే కాదు... అన్న ప్రసాదం హైలైట్

అన్నదానం... ఇక్కడ ఒక సేవ కాదు, ఒక సంప్రదాయం. మహాశక్తి సన్నిధిలో అన్నదానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ శ్రీ మహాశక్తి ఆలయానికి వచ్చే భక్తులందరికీ ప్రతినెల సంకట హర చతుర్థి రోజున షడ్రుచులతో రుచికరమైన అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఆరోజు వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని భుజిస్తుంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలు జరిగినన్ని రోజులు ఇక్కడ అమ్మవారిని దర్శించుకునే వేలాది మందికి రుచికరమైన భోజనం వడ్డిస్తారు. ఎంతమంది వచ్చినా సరే.... చిట్ట చివరి వరుసలో కూర్చున్న ఆఖరి భక్తుడికి సైతం లేదనకుండా ఆప్యాయతతో భోజనం వడ్డించడం ఇక్కడి ప్రత్యేకత.

ఏడాది పొడువునా అధ్యాత్మిక కార్యక్రమాలతో..

మహాశక్తి దేవాలయంలో నవరాత్రులు మాత్రమే కాదు... ఏడాది పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయి. ఏటా వచ్చే హిందూ పండుగలు, పవిత్ర మాసాల సమయంలోనూ ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఆనవాయితీగా మారింది. ఉగాది పంచాంగ వేడుకలు, భద్రాద్రి తరహాలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రావణ మాస వేడుకలు సైతం హైలైట్ గా నిలుస్తాయి. వరలక్ష్మీ వ్రతం సహా శ్రావణ మాసంలో మహిళా భక్తులతో ఆలయం సందడిగా మారుతోంది. వసంత పంచమి సందర్భంగా బాసరను తలపించేలా సామూహిక అక్షరాభ్యాసం కొనసాగుతోంది. మహాశివరాత్రి రుద్రాభిషేకం... సంకటహర చతుర్థి గణేశ్ హోమం... ఆషాఢంలో శాకాంబరి ఉత్సవాలు... నాగుల చవితి సందర్భంగా నాగేంద్రస్వామికి అభిషేకం... గణేశ్ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు... కృష్ణాష్టమి వేడుకలు...దీపావళి వేడుకలు... కార్తీక మాసంలో అయ్యప్పస్వామి పడిపూజ...సంక్రాంతిలో గోదా కళ్యాణం...ద్వాదశి సందర్భంగా తులసీ కళ్యాణం....ఇలా ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి పూజకు ఒక ప్రత్యేక వైభవం ఉంది. ప్రతి భక్తుడికి ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతోంది.

10 రోజులు 10 పది ఆధ్యాత్మిక అనుభూతులు

ఈనెల 11 నుండి 20 వరకు అంటే పదిరోజుల పాటు మహాశక్తి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు రోజుకో ప్రత్యేకతను సంతరించుకోనుంది. బాలాత్రిపురసుందరి నుంచి గాయత్రీదేవి వరకు... అన్నపూర్ణ నుంచి మహిషాసురమర్దిని వరకు... లలితాదేవి నుంచి మహాలక్ష్మి వరకు... దుర్గాదేవి నుంచిరాజరాజేశ్వరి వరకు...అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 రకాల నైవేద్యం.. చండీ పారాయణం.. లక్ష్మీ పూజ.. సహస్రనామ పారాయణం.. చండీ హోమం.. భజనలు... సాంస్కృతిక కార్యక్రమాలు...అన్నదానం... ఇవన్నీ కలసి కరీంనగర్‌లో నవరాత్రి వైభవానికి కొత్త శోభను తీసుకురానున్నాయి.

భక్తులారా...తరలిరండి

అక్టోబర్ 11 నుంచి 20 వరకు కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు భక్తులందరూ భారీ ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాలు పంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపినిచ్చారు. "ఇది కేవలం నవరాత్రి ఉత్సవాలు కాదు. అమ్మను ఆరాధించే పది రోజుల పర్వదినం. భక్తిని అనుభవించే పది రోజుల ఆధ్యా త్మిక ప్రయాణం. మహాశక్తి తల్లిని అక్కున చేర్చుకునే పది రోజుల మహోత్సవం. "అమ్మ దగ్గరకు రండి... అమ్మ ఆశీస్సులు తీసుకెళ్లండి." అని కోరారు.

రెవెన్యూ శాఖలో సమూల సంస్కరణలు

- **ఉద్యోగుల సూచనలు, అనుభవాలతోనే సమర్థవంతమైన మార్పులు: మంత్రి పొంగులేటి**

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 6: రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువగా, పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు సమూల సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సంస్కరణలను క్షేత్రస్థాయిలో విజయ వంతంగా అమలు చేయడంలో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. మంగళ వారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడిగా ఎనిమిదేళ్లపాటు సేవలందించి పదవీ విరమణ పొందిన వంగ రవీందర్ రెడ్డి సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలో మార్పులు కేవలం అధికారులు, ప్రభుత్వ పెద్దల ఆలోచనలతోనే సాధ్యం కావని మంత్రి అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పనిచేస్తున్న ఉద్యోగుల అనుభవాలు, సూచనలు పరిగణనలోకి తీసుకున్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత, సేవా సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు.

రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి పెండింగ్‌లో ఉన్న వేలాది ఉద్యోగుల వైద్య బిల్లులను స్వయంగా ఫైళ్లను పరిశీలించి పరిష్కరించినట్లు మంత్రి గుర్తుచేశారు. ఉద్యోగుల పదోన్నతుల విషయంలోనూ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సుమారు 15 మందికి ఐఏఎస్ కన్ఫర్మేషన్‌తో పాటు వివిధ స్థాయిల్లో పెద్ద సంఖ్యలో పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు.

ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదు

ప్రభుత్వ ఉద్యోగులు అనవసర భయాలకు గురికావాల్సిన అవసరం లేదని పొంగులేటి అన్నారు. ఏ ఒక్క ఉద్యోగిపైనా కక్షపూరితంగా వ్యవహరించే విధానం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా, నిస్వార్థంగా విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఇటీవల ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.

పెండింగ్ డిపెండెంట్ ఆర్డర్లకు 15 రోజుల్లో పరిష్కారం

- **సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాలు, వైద్యం, ఉద్యోగ సమస్యలపై ప్రత్యేక దృష్టి**
- **సింగరేణి కాలనీల ఆధునీకరణ.. సోలార్, క్యాన్సర్ స్క్రీనింగ్‌కు ఆదేశాలు**

హైదరాబాద్, వెలుతురు:

సింగరేణి బొగ్గు గని కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాభవన్‌లో సింగరేణి ప్రాంత మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, డాక్టర్ మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్ వెంకటస్వామి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, సంస్థ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించిన విజ్ఞప్తులను ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఆర్డర్లను, ఇతర చట్టపరమైన ప్రక్రియలను 15 రోజుల్లో పూర్తి చేసి అభ్యర్థులకు అందజేయాలని ఆదేశించారు. డిపెండెంట్ ఉద్యోగుల పేర్ల మార్పులకు సంబంధించి సుమారు 136 మంది, గరిష్ఠంగా 170 మంది సమస్యలు పెండింగ్‌లో ఉన్నందున సింగరేణి అధికారుల కమిటీ సిఫార్సుల ఆధారంగా మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా నిర్ణీత బోర్డు సమావేశం నిర్వహించి పరీక్షలు చేయాలని, ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాల వల్ల విధులకు హాజరుకాక ఉద్యోగాల నుంచి తొలగించబడిన కార్మికులను వన్‌టైం ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. విధులు నిర్వహించకుండా సమ్మెకు పిలుపునిచ్చిన లేదా సమ్మెలో పాల్గొన్న అధికారులపై, దానికి నాయకత్వం వహించిన వారిపై 'నాన్ మెయింటెనెన్స్ ఆఫ్ డ్యూటీస్' కింద హెచ్చరిక జారీ చేయాలని స్పష్టం చేశారు.

ఇళ్ల స్థలాల పట్టాలు వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించిన భూముల్లో 5,774 ఎకరాలను సింగరేణి సంస్థ తిరిగి రెవెన్యూ శాఖకు అప్పగించగా, అందులో 4,500 ఎకరాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. మిగిలిన 1,250 ఎకరాల్లో జీవో నంబర్ 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన కమిటీ ఆక్రమణలో ఉన్న నివాసితుల ప్రాథమిక జాబితా సిద్ధం చేసి, స్థానిక శాసనసభ్యులతో సంప్రదింపులు జరిపి అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను తయారు చేసి, ఈ ప్రక్రియను నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఇప్పటివరకు మైనింగ్ చేయని ప్రదేశాలను గుర్తించి ఉద్యోగులు, కార్మికుల ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్ చేసి నెహ్రూ హౌజింగ్ కాలనీ తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. శిథిలమైన డి టైప్ క్వార్టర్లను తొలగించి వాటి స్థానంలో అన్ని వసతులతో నూతన క్వార్టర్లు నిర్మించి నెహ్రూ పేరిట సింగరేణి కాలనీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

కార్పొరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలి

సింగరేణి పరిధిలోని ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలని, సామాన్య ఉద్యోగి కూడా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా సింగరేణి ఆసుపత్రులకే వచ్చేలా వసతులు మెరుగుపరచాలని ఆదేశించారు. అవసరమైతే వైద్యుల వేతనాలు, పరిహారం పెంచి నిపుణులైన డాక్టర్లను నియమించాలని, అత్యవసర వైద్యం కోసం కార్డియాక్, క్యాథ్ లాబ్ సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు. బొగ్గు గనులు, ఓవర్ బర్డెన్ డంప్‌ల దుమ్ము వల్ల ప్రాంతీయ ప్రజల్లో క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని పలు అధ్యయనాలు తెలుపుతున్నందున సింగరేణి పరిధిలోని పాత జిల్లాల్లో ప్రతి గ్రామానికి వెళ్లి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. సింగరేణి పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఎల్-నినో ప్రభావంపై సమగ్ర నివేదిక

- **అక్టోబర్ మాసాంతంలోగా కరువు నివేదిక సిద్ధం చేయాలి: సీఎస్ సంజయ్ జాజు**

హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 6: ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులపై పూర్తి స్థాయి నివేదికను అక్టోబర్ మాసాంతంలోగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. కరువు ప్రభావిత ప్రాంతాలను ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాల ఆధారంగా గుర్తించాలని సూచించారు. మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాల యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, కార్యదర్శులు దాసరి హరిచందన, గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో అధికారులు రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సీఎస్‌కు వివరించారు. కరువు పరిస్థితులపై సమగ్ర అంచనా కోసం ప్రణాళిక, రెవెన్యూ, గ్రౌండ్ వాటర్, వ్యవసాయం, పంచాయతీ రాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర శాఖల నుంచి పూర్తి వివరాలను సేకరించాలని సీఎస్ ఆదేశించారు. 12 ప్రామాణిక అంశాల ఆధారంగా అంచనా జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాల సీజన్‌లో నమోదైన వర్షపాతంతో పాటు 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకుని కరువు పరిస్థితులపై సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు. అఖిలపక్ష సమావేశానికి పూర్తి వివరాలు ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, సమావేశానికి అవసరమైన అన్ని గణాంకాలు, శాఖల వారీ వివరాలతో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. కరువు ప్రభావిత మండలాల గుర్తింపు, వర్షపాతం లోటు, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం, తాగునీటి పరిస్థితులు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని నివేదికలో పొందుపరచాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ధనవంతులవుతారు

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కుత్బుల్లాపూర్, వెలుతురు:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటి, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మంగళవారం నాడు రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి గాజుల రామారంలో 480 ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన అనంతరం ఆయన ప్రసంగించారు. ఔటర్ రింగ్ రోడ్డులోపల కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నా తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఎంత వ్యయమైనా భరించాలని నిర్ణయించారని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం తర్వాత వాటి ధరలు రూ.50 లక్షల పైనే పలుకుతాయని, ఇది పేద, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. కొత్తగా నిర్మించే టవర్స్ సముదాయంలో ఆలయాలు, మసీదులు, చర్చి లాంటి ప్రార్థనా మందిరాలను నిర్మించుకునేందుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించే పరిశీలించాల్సింది కలెక్టర్ ను ఆదేశించినట్టు ఆయన తెలిపారు. సొంత ఇల్లు కలిగి ఉండటం అనేది జీవితంలో అతి ముఖ్యమైన విషయమని ఆయన చెప్పారు. క్యూర్ పరిధిలోని కాలుష్య పరిశ్రలను వెలుపలికి తరలించి స్వచ్ఛమైన గాలి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను ఒకటొకటిగా అమలు చేస్తున్నామని, అందులో ఇందిరమ్మ ఇళ్లు అత్యంత ప్రాధాన్యత కలిగిన పథకమని వెల్లడించారు.

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకుని బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా మల్కాజ్‌గిరిలో 'అంగన్ మిలాన్ సేవా అభియాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి పరిధిలోని బిహార్ బస్తీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన రాంచందర్ రావు, అక్కడి చిన్నారులు, అంగన్‌వాడీ టీచర్లతో ముచ్చటించారు. చిన్నారుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి పౌష్టికాహారాన్ని అందజేయడంతో పాటు, చదువులో వారు మరింత ముందంజలో ఉండాలనే లక్ష్యంతో స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, ఇతర అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. - వెలుతురు, హైదరాబాద్

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITOR G BAKKA YADAIAH, R.N.I. TEL TEL/2019/78609. Cell: 91773 87328, Email: velthurunewspaper@gmail.com